ఆంధ్రసచిత్రవారపత్రిక

1-4-77
75 పైసలు






క్రొత్త

బోర్న్‌విటా అధిక కోకో గలది !

బోర్న్‌విటాలో ఎప్పుడూ ఎ ఇతర మాల్టెడ్ ఆరోగ్య పానీయములో కన్నా అధికంగా కోకో ఉన్నది మరి ఇప్పుడు బోర్న్‌విటాలో అంతకన్నా ఎక్కువ కోకో ఉన్నది దాని ఇతోధిక పోషకత్వం కోసం—మరియు ఇదివరకు కన్నా మరింత రుచికరంగా ఉండేందుకు

బోర్న్‌విటాలోని కోకో రక్తవృద్ధినిచ్చు ఐరన్‌తో సమృద్ధమైనది మరియు దానిలో విటమిన్ బి & డి మరియు కేల్షియం, ఫాస్ఫరస్, సోడియం మరియు పొటాషియం వంటి అమూల్యమైన ఖనిజ లవణాలు కూడా ఉన్నాయి వీటికి తోడు బోర్న్‌విటా మాల్ట్, పాలు మరియు పంచదారల పోషకత్వపు గుణాలతో నిండియున్నది వేడి కప్పు పాలలో రెండు చెంచాలతో రుచికరమైన పోషకత్వం గల పానీయం తయారవుతుంది

మీ పిల్లలకు ప్రతిరోజూ బోర్న్‌విటా ఇవ్వండి, రోజుకు రెండుసార్లు వారి ఎదిగే శరీరాలకు అమూల్యమైన పోషకత్వం చేకూర్చేందుకు సహాయపడుతుంది మీకూ బోర్న్‌విటా అవసరం. .వారికి తగ్గట్టుగా ఉండేందుకు।



75 పైసలు ఆదా చేయండి.

బోర్న్‌విటా మీకు 75 పైసలు ఆదాచేసే 450 గ్రాముల రీఫిల్ ప్యాక్‌లో గూడా దొరుకుతుంది ఈ ప్యాక్ తెరవగానే దానిలోని పదార్థాలను వెంటనే మామూలు బోర్న్‌విటా డబ్బాలోనికి పోయండి దాని తాజాదనాన్ని నిలిపేందుకు.



క్యాడ్‌బరిస్


బోర్న్‌విటా

అధిక కోకో,
అధిక శక్తి, అధిక రుచి

OBM 6714 TL


నురుగు అమితం
సువాసన అమోఘం
ధర మాత్రం సరసం
రు.1.00
మాత్రమే
(పన్నులు అదనం)
Godrej
Turkish Bath
Luxury Soap
టర్కిష్ బాత్
తక్కువ ఖరీదు చేసే,
-ఎక్కువ కాలం మన్నే సబ్బు
గోద్రెజ్
ఉత్పాదన

లోకం పోకడ - ఉమెన్



ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938-1972]
శుక్రవారం : 1-4-'77
పింగళనామ సం. చైత్ర బహుళ ద్వాదశి
సంపుటము 70 : సంచిక : 31
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 41-60
" ఆరుమాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520003.


విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :
[illegible]
(ఫోటో : [illegible])

కథలు :

సీరియల్ కథలు :

వ్యాసాలు, శీర్షికలు :



అట్టమీద బొమ్మ

అక్కినేని నాగేశ్వరరావు ముఖచిత్రంతో వెలువడిన 4.3.77 నాటి పత్రిక చాల ఆకర్షణీయంగా ఉన్నది. ముఖచిత్రాలు ముద్రించడములో మీకు మీరే సాటి. సామాన్యుని సణుగుడు, శీర్షికలో మీనాక్షి గారి 'విస్కీకల కోలాహలం' అన్న శీర్షిక (మా) పత్రికకే హైలైట్. శ్రీనివాస్‌గారి కలం బలం మరుకుగా పని చేస్తూ క్రొత్త క్రొత్త పేర్లు ... మాకు అందిస్తున్నది.

ఎస్. అనంతకుమార్ (అనంతపురం)

*

నిండు పున్నమి శశాంకుడిలా, ఉహూ కాదు. శశాంకుడిలో మచ్చ వుంది. అంతకంటే అందంగా మాతో పత్రిక పేరు బంధంగా మా అభిమాన అక్కినేని ముఖచిత్రంతో వెల్వడిన 4.3.77 పత్రిక చదివాను.

ఉమెన్ గారి లోకం పోకడ, వెంకటరమణయ్య గారి ధర్మపథం పత్రికలు రెండు చక్రాలంటివి. కథల్లో చాణక్య చంద్రగుప్త గారి విలువలు ఈ సంచికకే హైలైట్. . మీనాక్షి గారి విస్కీకల కోలాహలం ఉత్సాహంగా వుంది. తర్వాతను క్రిందటి సంచికలో వచ్చిన సాగదీసిన కథారచనల్ని మరుసటి సంచికలో ఆ వ్యక్తిని పెంచుకూ పనికిరాని వాడుగా కించపరచడంలో శ్రీనివాస్‌గారి ఉద్దేశ్య మేమి.? పెళ్ళూరివర్లి పద్మాకర్ (అనంతపురం)

*

జానపద చిత్రాల వీరుడు
సాంఘిక చిత్రాల సుందరుడు.
చరిత్రాత్మక చిత్రాల నాయకుడు
పౌరాణిక చిత్రాల దేవుడు—

శ్రీ నందమూరి తారకరామారావుగారి ముఖచిత్రముతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఎంతో ఆకర్షణీయంగా ఉంది. ముఖచిత్రం ఆంధ్ర సచిత్రవారపత్రికకే హైలైట్.

అరెపు వెంకటేశం, (బెల్లంపల్లి)

సి ని మా

అక్కినేని నాగేశ్వరరావుగారి ముఖచిత్రంతో వెలువడిన 4—3—77 నాటి మా అభిమాన వార పత్రిక అత్యంత రమణీయముగా నున్నది. రామిరెడ్డి గారి ప్రత్యేక శీర్షిక మరియు నారాయణరెడ్డిగారి 'నాతో పాటు పాడు' గేయం ఎంతగానో ఆకర్షించాయి.

జి. ఉమాశంకర్‌రెడ్డి, (బరంపురం)

సి ని మా

"బంగారుబొమ్మలు" చిత్రం రజతోత్సవం చేసు కొనిన తర్వాత [7.1.77] సినిమాగాళ్ళ తర బుకొన్న చిత్రం కాదని [14.1.77], జీవన రాగం చిత్రంలో శోభన్‌కు 'హిట్' అయ్యేది తర్వాత [4.2.77]...... ఇలా రాసుకుపోతున్నారు శ్రీనివాస్ గారు....వారికే స్వేచ్ఛతో ప్రవేశం లేదనుకు మురళీమోహన్ కూడా కృష్ణ పేరునికి బాగానే ఉంటాడని రాస్తూ, చిత్రసీమకు నలుగురు కృష్ణులయ్యారని [4.2.77] రాశారు. ఇంతవరకూ కృష్ణలుగా రామారావు, కాంతారావు, రామకృష్ణ, శోభన్‌బాబు, హరనాథ్, వర్ధమాన నటుడు రవి— నటించారు. మరి శ్రీనివాస్‌గారు వీరెవరిని వదిలి పెట్టారో తెలియదు!

నటరత్న రామారావు, నటశేఖర కృష్ణ, నట సామ్రాట్ శోభన్‌బాబు... అంటూ రాసుకుపోయారు [4.2.77] శోభన్‌బాబుగారికి ఆ బిరుదు [! ఎవరిచ్చారో!? అక్కినేని ప్రతి సంవత్సరం 'మోర' రెస్టు తీసుకుంటారని అందరికీ తెలుసు అని రాశారు [14.1.77] మాకయితే శ్రీనివాస్‌గారు రాసేవరకూ తెలియదు. బాలసుబ్రహ్మణ్యంగారి అపురూప్యానికి మా జోహార్లు. ఎందుకంటే శ్రీనివాస్ గారు వారినెప్పుడూ బాలుగానే సంబోధిస్తున్నారు. మొత్తంమీద శ్రీనివాస్‌గారి కవిత్వ ధోరణిని, వార్తల్లో హాస్యం కనిపించే వారి రచనా శైలిని అభినందించాల్సిందే.

ఎ. ఉమాదేవి, ఎ. జ్ఞానేశ్వర్‌రావ్ [సిద్దిపేట]

సామాన్యుని సణుగుడు

చిరునవ్వు చిందించే అగ్ర నటుడు అక్కినేని ముఖచిత్రంతో 4.3.77 ఆంధ్రపత్రిక ప్రత్యేక ఆకర్షణగా ఉన్నది. విస్కీకల కోలాహలం! గురించి కళ్ళకు కట్టినట్లు బహుచక్కగా సామాన్యుని సణుగుడుతో ప్రస్తావించారు. ఈ సచిత్ర సంచికలో మూడు కథలు బాగున్నాయి. నాటికలు కూడా చాలా బాగుంది. సీరియల్ నవల పురాణం ఆనందదాయకంగా ఉన్నది.

పాలపర్తి శ్రీరంగ, పాలపర్తి లలిత, పాలపర్తి నాగలక్ష్మి, (మద్రాసు)

* * *

25.2.77 ముఖచిత్రం చాలా బాగుంది. ఈ వారం కథలు ఒక తోటలో విరిసిన రకరకాల పుష్పాల దేని ప్రత్యేకత దానిదే! అన్ని మనసుకు హత్తుకునేలా ఉన్నాయి. 'సినిమా విశేషాలు'లో శ్రీ శ్రీనివాస్ గారు కృష్ణ పాత్రధారి (శోభన్) కొరకే ఇక్కడాది ప్రచురం కుతూహలం సినిమా చూడటానికి వచ్చినప్పుడు మాత్రం మరువదగినంగా లేదు.

టి. వెంకటరమణ, ([illegible]

(47 వ పేజీ చూడండి)

ఎక్కడున్నా బావగానీ..

చిన్నమలైకి చెందిన ఎల్లంపల్లి గ్రామవాసి సుబ్రహ్మణ్యానికి, అదే ఊరుకు చెందినసాయుల్లా యత్తార్ లనే ఆమెకూ మధ్య మదిరి ఇద్దరూ ఎక్కడకు వెళ్ళినా కలిసే అంతచేటయ్యిందట ఒకరి నోరు ఎట్టి ఒదిలేవారు కాదట. సాయుల్లాయత్తార్ వట్టి వ్యాపారంచేస్తూ ఉండట. ఒక నాడిద్దరూ సినిమాకు వెళ్లి తిరిగొస్తుండగా దారిలో సుబ్రహ్మణ్యం ఆమెను డబ్బు కావాలనడిగాడట. వట్టికిచ్చే డబ్బు వృత్తిసే ఇవ్వ పిల్లేదని, ఆ వట్టిలప్పుడే తన జీవితం ఆధార పడిందని, నయాపైసా అయినా ఇవ్వనుడియాడు తను నిక్కచ్చిగా చెప్పేసరికి కోపంతో తను విస్సకత్తి (స్ప్రింగుకత్తి) తో ఆమెను ఏడుపోట్లు పొడిచి, చంపేశాడట.

ని జా యి తీ !

తమిళనాడుకు చెందిన కోయంబత్తూరుజిల్లా పీడయి గౌండంపాళెం అనే ఊరుకు చెందిన23 సంవత్సరాల ఆరమ్మగం అనే అతనికి ఢిల్లీలాటరీలో 21 లక్షల రూపాయలు వచ్చాయట. అతను ఆ ఊరులో చిన్నసైకిలు షాపుపెట్టుకుని సంపాదించుకుంటూ గడిపేవాడట. డబ్బులు లేక తను రూపాయిన్నర, రెండు మేసమూడు లక్ష రూపాయలు వెచ్చి ఆరెండు రూపాయలలో ఆ టిక్కట్లు కొన్నాట్ట అందువలన వచ్చిన ఖర్చు ఒక్కొక్కరూ తీసుకుంటాము, అదే నిష్పత్తిలో పంచుకుంటాం అన్నాడట

80 రెట్లు పెరిగిన బడ్జెట్

కేరళ కల్లడం ఆనకట్ట 1961 లో ప్రారంభమయి అనుకున్న 13, కోట్ల రూపాయల ఖర్చు ఆనకట్ట 80 కోట్లుగా మారిందట. ఆంది పోను సంవత్సరాలలో ఆ బ్రిడ్జి కమ్ ఆనకట్ట నాలుగోవంతు మాత్రమే పూర్తయ్యిందట ఖర్చు పదికోట్లుదాటి పోయిందట మిగతాది ఎప్పటికి పూర్తవుతుందో, ఆ బ్రిడ్జికి దహాపంలో ఎంతగా వుంటుంది.


ఎల్.ఐ.సి ఉద్యోగులకే అధిక లాభం


లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషను ఆదాయంలో నాటికి లాభం అంటూ ... 1974—75 లో ... 3048 ... అయిందట. ... 1975—76 లో నాలుగు లక్షల 93వేల ... పాలసీలను ...

తమిళనాడులో టెలిఫోన్ గిరాకీ తగ్గిందట

తమిళనాడులో గత ఏడాది నెలలో సుమారు 2,900 టెలిఫోను ... టెలిఫోనుల ... టెలిఫోను ...

(50వ పేజీ చూడండి)





వానలు వెలిసి. చల్లని పిల్లగాలుల్లో తేలి పోతున్న మబ్బు తునకలు జలజలమని నీటి బిందువులను చల్లిపోతున్నాయి. ఇంద్ర ధనుస్సు వంగి మబ్బుల్లో నుంచి ఆకాశానికి వారధి వేసింది.

నులి వెచ్చని ఎండలో వర్షపు చినుకులు. అపురూపంగా వున్న ప్రకృతి దృశ్యం. 'సుజన' మనస్సును తాకలేదు

సుజన చేతిలో వున్న ఉత్తరం చిరుగాలికి రెపరెప లాడుతూంది. బోనులోవున్న సింహం మాదిరిగా ఆమె మనస్సు ఆరాటంగా, అసహనంగా వుంది.

సుజన ఇద్దరుబిడ్డలకి తల్లి. పెద్దవాడు రంజన్. చిన్నది మనోరంజని. కోరిన కోక ఇష్టమైన నగ తెచ్చియివ్వగలిగే భర్త, పరిమిత కుటుంబం సుఖంగ, ఆనందంగ వుందని చూడగానే తెలిసిపోతుంది

ప్రతి స్త్రీ కోరుకునే జీవితం తనకుందని చల్లని సంసారంలో తన బ్రతుకూ హాయిగ గడచి పోతుందని తలచింది. కాని, కానితన లోటేమిటో ఎవ్వరికి చెప్పకోలేనిది. చెప్పకున్నా తేలిగ్గా నవ్వేస్తారు.

హృదయాన్ని కళ్లల్లో పెట్టుకొని ఆ ఉత్తరాన్ని చూసింది కన్నీళ్ళు వుప్పొంగివచ్చాయి. ఉత్తరాన్ని గుండెలమీదకి చేర్చుకుంది.

గదిలో దీపం వెలిగింది సుజన వులిక్కి పడింది

'చీకట్లో వున్నావేం' అంటూ వచ్చిన భర్త నిరంజన్ సుజన గుండెలపై వున్న ఉత్తరం వైపు ప్రశ్నార్థకంగా చూశాడు ఆ ఉత్తరాన్ని చూసి, చదవకుండానే తిరిగి ఇస్తూ.

''ఏమంటున్నాడు నీ కొడుకు!'' అంటూ వెనుతిరిగాడు.

''ఆ చిన్నవాడిమీద మీ కెందుకు పగ ఎందుకు కక్ష సాధిస్తున్నారు. ఏమైన ఉంటే నామీద తీర్చుకోండి'' అని అందామనుకుంది అతి దుఃఖంతో మాట బయటికి రాలేదు ఆ తల్లి హృదయం విలవిల లాడింది

'ఏంటమ్మా ఎక్కడికి వెళ్ళావు?'

ఆ కంఠంలో తండ్రి ప్రేమ తొణికింది

''పార్కుకి వెళ్ళాను డాడీ!'' పాప డాడీ మీద ఎక్కి ముద్దు ఇచ్చింది. చీకటి పడే వరకు పార్కులో వున్నందుకు పనిపిల్లని చివాట్లు పెట్టుతూ పాపని బాత్‌రూము వైపుకి తీసుకువెళ్లాడు నిరంజన్. తండ్రి సబ్బుతో కాళ్ళు చేతులు కడుగుతుంటే పాప గుక్క తిప్పకోకుండా కబుర్లు చెప్తూంది.

ఆ తండ్రి మనస్సు అర్థం చేసుకోలేక పోతుంది. అతని పోలికలో వున్న పాప అంటే ప్రాణాలు. తల్లి పోలిక కొడుక్కి అదృష్టమంటారు. కాని ఆ కొడుకంటే తండ్రికి పడదు ఎదురుగా వుంటే చిటపటమంటూనే వుంటాడు వాడ్ని ఎత్తుకున్నట్లు, ముద్దు చేసినట్లు గురే లేదు. ప్రథమ సంతానం అపురూపం. తొలి [illegible] చిహ్నం. ఇద్దరూ కలసి [illegible]చుతారు

కొడుకును [illegible] తాకనట్లుండే మనస్సు కలుక్కుమనేది. ఆ మాట చెప్పలేక, మనస్సుండ బట్టక సుజన అమ్మతో చెప్పింది

''కొందరు [illegible] తల్లీ! పసి గుడ్డును ఎత్తుకోను [illegible]. కొందరికి ఇష్టం వుండదు. ఎత్తుకోను చేతకాక భయం వుంటుంది. ఇంతెందుకు మీ నాన్నగారు నడిచేంతవరకు ఎత్తుకోరు'' అని చెప్పింది.

రంజన్‌కి మాటలు వచ్చాయి, స్కూలుకి వెళ్లాడు. అతనిలో మార్పులేదు.

''కూతురంటే ప్రాణం, కొడుకుని ఆమడ దూరంలో వుంచుతారు!'' అని తన స్నేహితురాలితో చెప్పకుంది

ఆ స్నేహితురాలు పక పక నవ్వింది.

గుడ్ బై

"మగ పిల్లాడు! అందునా పెళ్ళయిన వెంటనే పుట్టుకువచ్చాడు నీ ప్రేమను పంచలేక పోయాడు. జెలసీ మరేం కాదు. క్షణం వదిలి తండ్రి కొడుకులను చూశాను" అని చెప్పింది.

కొడుకు సమీపమే సహించలేనట్లు ఐదో ఏడు నిండకముందే హాస్టలున్న స్కూల్లో చేర్పించాడు.

"నీ ప్రేమతో వాడ్ని పాడు చేస్తావు. మంచి క్రమశిక్షణలో పెరగాలంటే హాస్టల్లో వుండక తప్పదు పిల్లవాడి భవిష్యత్తు చూడు. పిచ్చి వేషాలు కట్టేయి!" అని ఏడుస్తున్న సుజనను ఓదార్చాడు

ప్రతిరోజూ కొడుకుని చూసుకు వచ్చేది. అక్కడి టీచర్లకి, ఆయాలకి చెప్పి, చెప్పి వచ్చేది. తల్లిని చుట్టుకుపోయి వదిలేవాడు కాదు.

రంజన్‌కి హాస్టలు జీవితం అలవాటైనా, వచ్చి వెళ్తున్న అమ్మవైపు బిక్కు బిక్కు మని చూస్తుంటే చెప్పలేని బాధ కలిగేది. ఆ రాత్రి అంతా నిద్ర పట్టేది కాదు. నిద్ర పోతున్న భర్తను లేపి "ఏమండీ! మీరు వీధిబడిలోనే కదూ చదివింది. మీరు చెడిపోలేదుగా ఇప్పటికీ మీ అమ్మను చూడకుండ వుండలేరు" అని అడిగేది.

క్రమశిక్షణ అంటూ కఠినంగ పెంచినా రంజన్‌కి ఆ తండ్రి అంటే అణువణువునా ప్రేమ 'డాడీ! డాడీ' అంటూ కలవరించి పోతాడు విసుగు, చిరాకు, కోపాలే తండ్రి నుంచి చవి చూసింది

పాప పుట్టింది. పొత్తిళ్ళల్లోని పాపని అతి సున్నితంగ జాగ్రత్తగా ఎత్తుకుంటే సుజన ఆశ్చర్యంగ చూసింది. తండ్రి ప్రేమ నంతా పాప పొందుతుంటే ధ్రువుడిలా దూరంగ వుండి చూసే కొడుకుని ఎత్తుకొని ముద్దాడి తల్లి ప్రేమలోని మాధుర్యం చూపేది సుజన.

వున్నవూర్లో స్కూలు, కాలేజీ వున్నా పబ్లిక్ స్కూలు అంటూ దూర ప్రదేశానికి పంపేశాడు. పెద్దక్లాసుల్లో సీటు దొరకదు. పోటీ ఎక్కువ. అందుకే జాగ్రత్తపడి చిన్న క్లాసులోనే మంచి స్కూల్లో చేర్పించి భవిష్యత్తుకు పునాది వేశాడు అని అందరూ భర్తను అభినందిస్తుంటే సుజన తికమక పడింది. మనస్సును కూడదీసుకొంది.

జ్వరం వచ్చిందని అమ్మని, డాడీని చూడాలని వుందని రంజన్ వ్రాస్తే మనస్సును గట్టిపరచుకో లేకపోయింది.

దిండులో తల దూర్చి పడుకున్న సుజనను చూశాడు. నిద్రపోతున్నట్టున్నా ఆమె మూగగా ఏడుస్తున్నదని గ్రహించాడు. అలా పడుకున్న సుజను చూస్తుంటే మనస్సు ఆర్ద్రమైంది లేచి ఓదార్చి ఆమె ఇష్టప్రకారం తీర్చాలనిపించింది. కాని కాని తనకాశక్తి భగవంతుడు ఇవ్వలేదు సుజనా అని అనుకున్నాడు.

బాబుకి జ్వరం వచ్చింది వెళ్ళి తీసుకు రమ్మంది "చిన చిన్న జ్వరాలు పిల్లలకి రావడం మామూలేను అక్కడ సంరక్షణకి లోపం వుండదు. చీటికిమాటికి వస్తే అదే అలవాటవుతుంది స్కూలు పోతుంది' అన్నాడు.

"నేను వెళ్ళివస్తాను.' అంది.

"పాపకి బడిపోతుంది"

"మీరైన చూసిరండి"

"నాకు బోలెడు పనులు"

మరి అడగలేదు సుజన. బ్రతిమాలలేదు, ఏడ్వలేదు, మౌనం వహించింది అభిమానం వున్న ఆమె మరేం చేస్తుంది. పదేళ్ళకాపురంలో ఒక్క తప్పు పట్టలేకపోయాడు భార్యగా తల్లిగా గృహిణిగా తన ధర్మాన్ని నెరవేర్చింది. నెరవేర్చు తుంది.

సుజనను మొదటిసారి చూడగానే తనను ఆకర్షించింది ఆమె అందంకాదు. అకళ్ళలో కనుపించిన భావాలు. ఎదుట మగవాడికంటే తను ఏందులోను తక్కువకాదు అన్నభావం చూడగలిగాడు.

ఇద్దరికి యేకాంతం కలిగించి పెద్దలు తప్పుకున్నప్పుడు, 'ఎవరినైన ప్రేమించారా' అని అడిగాడు. కళ్ళెత్తి సూటిగా నిర్భయంగా చూసింది. అవుననలేదు. కాదనలేదు.

భార్యను ఎంతగనో ప్రేమించాడు. సరిగ్గా తొమ్మిది నెలలకి కొడుకునిచ్చింది.

ప్రథమ ఫలం కొడుకైనా, ప్రేమించలేక పోయాడు. ఎందుకు? ఎందుకూ? అసహనంగ అటు ఇటు పొర్లి నిద్రలోకి జారి పోయాడు.


* * *

బడికి పోతున్న పాప బుగ్గను ముద్దు పెట్టుకున్నాడు. వెచ్చగావుంది వళ్లంతా తడిమి చూసి "పాపా! జ్వరంగ వుందా" ఆతరంగ అడిగాడు. వాతావరణంలో శరీరం ఉష్ణోగ్రత ఎలావుందో వన్నట్టుగా తనపొట్ట నుదురు పట్టుకుని చూసుకున్నాడు.

"పరీక్ష వుందట బడికి పోనివ్వండి" వెనుకనేవున్న సుజనఅంది,

నీవు తల్లివేనా? అన్నట్టుగా చూసి "మన కోసం చదువులుకాని, చదువులకోసం మనం కాదు" అంటూ హడావుడిగా పాపను ఎత్తుకొని డాక్టరు దగ్గరకి పోతున్న భర్తను సుజన చూస్తూండిపోయింది.

* * *



ఆరోజు నిరంజన్ ఇంటికి వస్తూ పాపకోసం చేతునిండుగ ఏవేవో తెచ్చాడు:

'పాపా!' అంటూ వచ్చిన అతనికి ఎదురుగా 'డాడీ!' అంటూ చిత్రరంజన్ వచ్చాడు. ద్వారంలో నిల్చున్న సుజన నవ్వుతూ చూస్తుంది. కన్నుల్లో కొంటెతనం నవ్వులో చిలిపితనం ముఖానికి మరింత అందాన్ని తెచ్చాయి.

హృద్యంగ వున్న ఆమెని హృదయానికి చేర్చుకునేవాడు ఆనందానికి అంతరాయంలా చిత్రరంజన్ కనుపించాడు. భృకుటి ముడిచి 'ఎప్పుడు వచ్చావ్? ఎలా వచ్చావ్?' అన్నాడు

ఆ కంఠంలోని కోపానికి రంజన్ అడుగు వెనక్కు పడింది. అమ్మవైపు చూశాడు - సుజన పదేళ్ళ కొడుకుని ఎత్తుకొని చెంపలు నిమురుతుంటే సిగ్గుగా తల్లి భుజంపై వాలిపోయాడు

"చూసి రమ్మని రంగన్నని పంపాను, జ్వరంలో ఫిట్సు కూడా వచ్చాయట. కొన్ని రోజులు ఇంట్లో వుంటె మంచిదని ప్రిన్సిపాల్ పంపించాడు...."

చిత్రరంజన్ బాగా చిక్కిపోయాడు ముఖంలో కళ్ళే కనుపిస్తున్నాయి. తల్లిపోషణ అవసరమనిపించింది. మరేం అనలేకపోయాడు.

అలావచ్చిన చిత్రరంజన్ని మరి పంపలేదు సుజన. అక్కడే వున్న ఇంగ్లీషు మీడియం స్కూల్లో చేర్పించింది.

కంటికెదురుగ రంజన్ వుంటే తప్పిపోయిన కొడుకు మరల దొరికినంత సంతోషంగ వుంది సుజనకు.

ఆ సంతోషంలో ఆ చిన్న హృదయానికి కలిగిన గాయాన్ని గుర్తించలేకపోయింది.

ఎప్పుడో సెలవులకి వచ్చి, వచ్చినంత తొందరగ గడిచిపోయే రోజల్లో ఏ విషయమైనా పట్టింపుగ ఆలోచించే తీరిక, గ్రహింపు చేసుకునే పెద్ద మనస్సు వుండేవికావు. ఒకే తల్లి తండ్రి పిల్లల్లో తండ్రిచూపే ప్రేమలో పక్షపాతం అడుగడుగునా చవిచూస్తుంటే ఆ చిన్నారి మనస్సు చివుక్కుమంటూ ముడుచుకుపోయేది. చెల్లి చిన్నది కనుక ఒకపాలు ఎక్కువ మురిపెం చేయడం బాగానేవుంది. చెల్లి అంటే తనకీ ప్రేమే! కాని...కాని డాడీ తనను ఎందుకు ఇల్ ట్రీట్ చేస్తారో అర్థం అయ్యేది కాదు.

చెల్లిని ఎత్తుకున్నట్లు ఎత్తుకోకపోయినా ముద్దు చేయకపోయినా (పెద్దవాడ్నిగా) మంచిగ మాట్లాడ వచ్చుగ! అసహ్యంగ, అంటరాని వాడికిచ్చినట్లు మిఠాయి పొట్లం విసిరేస్తుంటే — మరి దగ్గరకు చేరలేక పోయేవాడు. ఏదో జబ్బు చేసినట్లనిపించేది. అలాంటి ఆలోచనలో వున్న చిత్రరంజన్‌లో చురుకుదనం వుత్సాహం లోపించాయి. చదువులో వెనుక పడ్డాడు. ఆ మానసిక బాధ గ్రహించలేని సుజన చిత్రరంజన్ని ఇక్కడకి తెప్పించి పొరపాటు చేశానా! అని అనుకోకపోలేదు.

"ఏమండీ! బాబుకి కాస్త పాఠాలు చెప్పండి!" అని హెచ్చరించింది.

నిరంజన్ "ఏవీ! నీ పుస్తకాలు—ఎందుకు చదవటంలేదట! ఎలా? మీ ఫాదర్ (ప్రిన్సిపాల్) రిపోర్టు చేశాడు, అని అంటే చిత్రరంజన్ సంబరంగా పుస్తకాలు పట్టుకువచ్చి కూర్చున్నాడు. ఏ కాస్త లెక్క తప్పు చేసినా, స్పెల్లింగ్ తప్పు వ్రాసినా "ఏమిటీ! ఈ చిన్న లెక్క రాదూ...ఇంగ్లీషులో ఇన్ని బూతులు వ్రాస్తున్నావా! ఇంతకాలం నీవు చదివిన చదువు ఇదా?..." అంటూ చేతిలో ఏం వుంటే దాంతో తల మీద కొట్టేవాడు. ఆ రిదాపుల్లో సుజన వుంటే మరీ విజృంభించేవాడు.

అమ్మ ఎక్కడ వింటుందోనని సిగ్గుపడి వచ్చే ఏడ్పును దిగమింగేసేవాడు. ఎంత కొట్టినా ఏడవనివాడ్ని చూస్తుంటే చిరెత్తినట్లు చెంపలు వాయించేవాడు.

సుజన అడపదడప భర్త కొడుకుని కొట్టుతుంటే చూసినా చూడనట్లుండేది చదువు దగ్గర ఆ మాత్రం భయం పెట్టాల్సిందే ననుకునేది. దెబ్బలు తిన్నరోజు అందరూ నిద్రపోయే సమయాన చిత్రరంజన్ ఏడ్చి ఏడ్చి బరువు దించుకొని నిద్రపోయేవాడు.

బాగా దెబ్బలు తిన్నరోజు మొండికి పడినట్లు హోమ్‌వర్క్ చేయకుండా బడికి వెళ్ళేవాడు. అక్కడా ఫాదర్‌తో దెబ్బలు తిని క్లాసు బయట నిలబడేవాడు. తనను తాను అలా శిక్షించుకుంటే ఏవరినో సాధించి కక్ష తీర్చుకున్నట్లు భావించేవాడు.

ఆ సాయంకాలము స్కూలు నుంచి వస్తుంటే ఫాదర్ తన రూముకి చిత్రరంజన్ని పిలుచుకు పోయాడు. మరికొన్ని 'తిట్లు' పెడతాడు అనుకుంటూ మొండి మనిషిలా నిల్చున్నాడు.

తెల్లని ముఖం వాడిపోయింది. చెదరిన వుంగరాల జుట్టులోంచి ఒక పాయ కంటి మీద పడింది. గుండ్రని పెద్ద కళ్ళు, ఎర్రయంగ చూస్తుంటే ఫాదర్ మెల్లగ నవ్వుతూ దగ్గరకు తీసుకొని నుదుటిమీద వెంట్రుకలు సరిచేసి 'నీకు హెయిర్‌కట్ అవసరము మై బాయ్!' ఇంగ్లీషులో అన్నాడు.

"రంజన్! నీవు స్వతహాగా తెలివైనవాడివని నీ కళ్ళే చెప్పుతున్నాయి. పబ్లిక్ స్కూలు స్టూడెంటుని! ఎందుకు హోమ్ వర్క్ చేయలేదు! ఆరోగ్యం సరిలేదా? నీకు కష్టమైన లెసన్స్ నా దగ్గరకు వచ్చి చెప్పించుకో... నీకు కష్టమేంటి?" అని లాలనగా ఫాదర్ అడుగుతుంటే మొండితనం ఆవిరైపోగా ఫాదర్‌ని కరుచుకుపోయి వెక్కి వెక్కి ఏడ్చాడు.

గుడ్ బై

ఫాదర్ మరింకేమీ మాటాడలేదు వీపు నిమురుతూ మౌనంగా ఓదార్చాడు.

ఏదో ఆ పిల్లవాడ్ని మానసికంగ బాధిస్తుంది. రేపు పేరంట్సును పిలిచి సంప్రదించాలని అనుకున్నాడు.

"చిత్రరంజన్ నీవు మంచివాడివి, బాగా చదువుతావు కదూ! నేను నీ ఫాదర్‌ని, నీకేం భయంలేదు. నీలాంటి పిల్లలకే దేవుడు తోడుగా వుంటాడు..." అలా ఓదార్చి గేటు వరకువచ్చి వదలి "రేపు హోంవర్కు చేసుకు వస్తావు కదూ!" నవ్వుతూ అడిగాడు.

తను పెద్దయినాక ఫాదర్ అవుతాను అని అనుకుంటూ తేలికపడిన హృదయంతో ఇంటికి వెళ్ళాడు.

'అమ్మ ఇంట్లో లేరు. చెల్లిని తీసుకొని పేరంటానికి వెళ్ళారు బల్లమీద టిఫిన్‌వుంది తినండి బాబు!' అని రంగన్న చెప్పాడు అమ్మ వచ్చాకే తింటా! రంజన్ తల ఎగురవేశాడు. ఇంగ్లీషు వ్యాసం రేపు చూపించాలి. నోట్సు లేదు. కొనాలి తాళాలు సుజన ఎక్కడ దాస్తుందో తెలుసు. బీరువాలో నుంచి పర్సు తీశాడు.

నోట్లల్లో రూపాయకోసం చూస్తున్నాడు. ఆ సమయంలో భుజంమీద చెయ్యి పడగానే వులిక్కిపడ్డాడు. నిప్పులు కురిపిస్తున్న తండ్రి కళ్ళను చూసి భయంతో ముడుచుకు పోయాడు. చెళ్ళుమన్న చెంప దెబ్బతో యాలి అవతల వెళ్ళి పడ్డాడు. కోపంతో నడుంకున్న బెల్టు విప్పుతుంటే చెంతకు చెయ్యి ఆనించుకొని తనను ఎందుకు కొట్టినట్లు ?! అర్థం చేసుకోటానికి ప్రయత్నిస్తూ లేస్తుంటే వీపుపై బెల్టు దెబ్బ పడింది.

అమ్మా! అంటూ అప్రయత్నంగా గావుకేక పెట్టాడు. దెబ్బమీదదెబ్బ పడుతుండగా సుజన లోనికి వచ్చింది. "అమ్మో! అమ్మో! బాబుని చంపేస్తున్నారు" బాబు దెబ్బలకి అడ్డు నిల్చుంది. ఆ దెబ్బ సుజన వీపుపై చుర్రుమంది.

బెల్టు దూరంగ విసిరేస్తూ "వెధవ దొంగతనం మొదలుపెట్టాడు. సుజనా — వాడు పర్సులో డబ్బు కొట్టేస్తున్నాడు" సంజాయిషీగా చెప్పతుంటే తనను పొదివి పట్టుకొన్న అమ్మ చేతుల్లో వెక్కి వెక్కి

ఏడుస్తున్న చిత్తరంజన్ ఏడ్పు మాని కళ్ళు పెద్దవి చేసి చూశాడు.

ఆ కళ్ళలో కనుపించిన ఆశ్చర్యం, కోపం - బాధ గురించేదో వ్యక్తం చెయలేని భావాలు చూసి నిరంజన్ నుంచి మాట్లాడలేక పోయాడు. తొందర పడ్డానా! అనుకుంటూ ఆ గది నుంచి బయటకి వచ్చేశాడు.

తన కన్నకొడుకు తన చిత్త దొంగతనంగ డబ్బులు తీస్తాడని నమ్మలేని సుజన "డబ్బులతో ఏం పని వచ్చింది! అంది చొక్కా విప్పుతూ.

'నోట్లు కొనుక్కుందామనుకున్నాను' జేబులో నుంచి బయట పడిన రూపాయి నోటువంక చూశాడు. ఇప్పుడతని కంఠంలో దుఃఖం లేదు

వీపుమీద వాతలు ఎర్రగా తేలాయి నాటిని చూసి సుజన పెద్దగా ఏడుస్తుంటే చిత్తరంజన్ చొక్కా వేసుకుని పుస్తకాల బళ్ళ దగ్గరకు వెళ్ళాడు.

తన ఇంట్లో అవసరానికి డబ్బులు తీసు కోవటము దొంగతనమా? చెల్లాయి ఇష్టం వచ్చినప్పుడు చిల్లర డబ్బులు తీస్తుంది. అది దొంగతనము కానప్పుడు ఇదెలా అవుతుంది? రంజన్ మనసు విపరీతంగా ఆలోచనలో పడింది.

"బాబును అనవసరంగా అన్ని దెబ్బలు కొట్టాడు. ఎందుకు తీసుకున్నావ్? ఏం అవసరమొచ్చింది! అని అడగలేదు. దొంగను చేసి నిర్దయగా బాదాడు నిరంజన్. అతన్ని అర్థం చేసుకోలేక పోయింది. భూపర్తి అప్పు దూరంగా చూసుకుంటాడు. కొడుకుని శత్రువుగా చూస్తున్నాడు. ఈర్ష్య ఇలా వుంటుందా? తన వూహాకందని దేదో వుంది. ఏమిటి! ఏమిటి! ఎవర్ని అడగాలి! దేవుడా! దీనికి పరిష్కారం లేదా! బాబుని అమ్మదగ్గర వుంచాలి. వాడి చిన్న మనస్సుకు దెబ్బ తగలక ముందే ఏదో ఒకటి చేయాలి' అని సుజన అనుకొంది.

ఆ రోజు కాంపోజిషన్ వ్రాయలేదు. మాస్టారు మళ్ళీ పాటల దగ్గరికి పంపుతాడు. కారణం ఏమని చెప్తాడు. జ్వరం వచ్చినట్టున్నా చిత్తరంజన్ సంచిని భుజాన తగిలించుకొని స్కూలుకి దారి పట్టాడు.

దారిలో చెట్టు క్రింద పిల్లలు గోళీలు ఆడుతున్నారు, అతను ఎప్పుడు వచ్చాడో ఏమో! ఆటలాడే ఒక పిల్లాడిని జబ్బ పట్టు కొని చాచి దెబ్బలు కొట్టుతూ తీసుకుపోతుంటే ఆ పిల్లాడి ఏడ్పులకి ఎందరో అక్కడ పిల్లలంతా పోయారు. ఒకరిద్దరు వారించబోయారు. అంతలో ఆ పిల్లాడు వదిలించుకుని పరుగుతీశాడు. అతను బండ బూతులు తిడుతూ వెంటబడ్డాడు.

"నచ్చేది ప్రతికేది తెలియకుండా కొట్టే చెప్పులు మూసేలా వున్నాడు-వాడి అయ్యనా?" గింజలు పట్టుకొని చోద్యం చూస్తున్న ఒకామె అంది.

"ఆ పిల్లాడు వాడికి పుట్టలేదని అనుమానం. తాగినప్పుడల్లా బయట పడతాడు. వాడు దొరికితే చాలు వాణ్ణి చావ తంతాడు." ఆ ఇంట్లో సంగతి బాగా తెలిసినామె అందు కొంది.

చిత్తరంజన్ వారి మాటలు స్పష్టంగా విన్నాడు. ఆ చెట్టు కిందనే కూర్చున్నాడు.

చీకటి పడుతుండగా ఇంటిదారి పట్టాడు. అమ్మ ఆత్రంగ బాటవైపు చూస్తుంది. (తనకోసమే) మనస్సు పెద్దగా రోదిస్తుంది. అమ్మ అలా వేదనకొంటే వచ్చేసేయాలని పిస్తుంది. ప్రేమనంతా కళ్ళల్లో నింపుకుని ఎదురుచూస్తున్న అమ్మను చూశాడు. అమ్మ ప్రేమను స్ఫూర్తిగ చవిచూసిన చిత్తరంజన్ మా అమ్మ అలాంటిది కాదు. ఎప్పటికీ కాదు. అమ్మ దేవత. అనుకుంటూ ఇంట్లోకి వచ్చాడు.

అమ్మ స్నానం చేయిస్తుంటే వద్దనలేదు. అమ్మ అన్నం కొసరి కొసరి తినిపించింది. కడుపు నిండినా వద్దనలేదు. బల్లమీద పుస్తకాలన్నిటికీ అట్టలు వేసి, [illegible] అంటించి వున్నాయి. కొత్త నోట్సు దొంతర ఒక పక్కన వుంది. బాబును మురిపించి నాదరించి చదువు మీద ఆశక్తి కలిగించాలని సుజన ప్రయత్నము. పని చేసుకుంటూ ఆశ్చర్యంగా తిరిగి చూసింది సుజన.

దీర్ఘంగ చిత్తరంజన్ తనవే చూస్తు న్నాడు. ఏదో అడగాలని, ఏదో చెప్పాలన్న ట్లుంది వాడి దృష్టి.

ఆపాయ్యమైన ప్రేమ పొంగుకు వచ్చింది. దగ్గరకు వెళ్ళింది. హృదయానికి హత్తుకొని 'బాబూ! ఏం ఆలోచిస్తున్నావు? ఏం కావాలన్నా నీకు ఈ మాట్లు నచ్చలేదా! అమ్మమ్మ దగ్గరకు వెళ్తావా? ఆ మాటల్లో వీరు ...ఏం- నాన్నయ్య నీకు అన్ని దెబ్బలు కొట్టడు అని చెప్తానునుంది.' చెప్ప లేకపోయింది.

'నాన్నకి దూరంగా వుంచాలనుకుంటుంది

ఉద్యోగులంతా అత్యున్నత పదవికి ప్రాకడం ఎట్లా ?

/ వి. పి.: ఛాల్స్‌రో: అవీ తెచ్చుకోకుండా; ప్రయత్నం చేయకుండా / ఈ సూత్రాలు పాటించండి !

(1) పొద్దున్నే ఆఫీసుకు వచ్చేయండి – (పేపర్లు మ్యాగజీన్‌లు వుంటాయిగా అని చదువుకోవచ్చును.)

(2) లంచ్ టైము దాటి తీసుకోకండి. (ఆనక తీసుకుందురు గాని) హృదయం మరిచిపోయిన పొంత నములు చూసుకోండి.

(3) టైము కాంగానే లేచి వెళ్ళి పోకండి; మీ సీట్లోనే కాలక్షేపం చేయండి – (మీ పై అధికారి బోలా వడి కనీసం వారానికి నాలుగు సార్లైనా మిమ్మల్ని పిలిచి నో అరకప్పు టీ పోస్తాడు)

(4) ఏ తప్పయినా రెండోసారి చేయకండి. (మొదటిసారి చేయవచ్చునన్న మాట)

(5) మీ 'ఖాతా' దారులను సొంత సోదరుల వలె ఆదరించండి. (కంపెనీ లిటిగేషన్ లో యిరుక్కొంటె పోనివ్వండి)

(6) మీ ఆఫీసు గడియారం మీదే వుంచి ఎప్పుడు చేస్తుందా ? అని ఎదురు చూడకండి ... క్యాలండర్ మీద దృష్టి పెట్టుకోండి (సంవత్సరం పెన్షన్ కొట్టేస్తారు)

(7) మీ భార్యామణి రహస్యాలను మీ కింది వారితో చర్చించండి. దీనివల్ల మీ విశ్వాసం పెరుగుతుంది !

[యు. ఎ. ఎస్. టి. నుంచి]

అమ్మ; తనను చూడకుండ వుండలేని అమ్మ ఇంటి నుంచే పంపేయాలను కుంటుంది. చిత్రరంజన్‌కి అర్థం అయింది.

* * *

పూర్తిగ తెల్లవారలేదు. సుజన బాత్ రూములోకి పోతూ అలా చిత్రరంజన్ వున్న గదిలోకి చూసింది.

చిత్రరంజన్ పడక మీద లేదు. కడుపు పట్టుకొని నేలమీద మెలికలు తిరిగి పోతున్నాడు. పరుగున వచ్చి బాబును పట్టుకొంది. వళ్లంతా చెమటలు పట్టి చల్లగా చల్లగా వుంది. నోట నురుగు, ముక్కుల్లో రక్తం చూసి పిచ్చిగా కేకలు పెట్టింది.

నిరంజన్ పరుగున వచ్చాడు. "బాబూ! బాబూ!" ఏడుస్తుంది సుజన. మంచం అవతల పడిన పాకెట్టు చూశారు. ఎలుకల మందు. నిరంజన్ వణకిపోతూ నిశ్శబ్దంగ యమయాతన పడుతున్న బాబును భుజాల మీదుగా ఎత్తుకొని ఆసుపత్రికి పరుగుతీశాడు.

నిముషాలమీద ఇవ్వవలసిన ట్రీట్‌మెంటు ఇచ్చారు.

చావు బ్రతుకుల మధ్య మత్తుగ చిత్ర రంజన్ ప్రాణాలు కొట్టుమిట్టాడుతున్నాయి. సుజన పిచ్చిదానిలా మంచం ప్రక్కన కూర్చుంది. ఎప్పటికో వుబ్బివున్న కను రెప్పలను మెల్లిగా విప్పాడు. పెద్దవైన కంటి పాపల్లో ఎన్నోభావాలు. అమ్మను ఇప్పటికే బాధపెట్టాను. ఇక ఏ మాత్రము బాధ పెట్ట కూడదు. కాని తను విధించుకున్న శిక్ష న్యాయమైనదేనా? నిజం తెలుసుకోకుండ చనిపోయినా ఆత్మకు శాంతి వుండదు. అని ఆ పిల్లవాడి భాషకందని భావాలు.

"అ...మ్మా...మా...నా...న్న.. ఎ...వ రు?" అడిగేశాడు.

"బాబూ!!!"

ఆ మాటలు విన్న నిరంజన్ ఉలిక్కి పడ్డాడు. తాను ఎన్నోసార్లు ఆ మాట అడ గాలనుకున్నాడు. తనకా ధైర్యం లేకపోయింది.

సుజన తన కన్నకొడుకుని దీర్ఘంగ చూసింది. కంటిరెప్పలు వాలిపోయి అంతా స్పష్టంగ చూడగలిగింది.

ఎప్పుడో మరచిపోయాననుకున్న సంఘటన కళ్లముందు నిల్చింది.

* * *


సంధ్యా సమయము. సూర్యుడు కొండ చాటు నున్నాడు. పార్కులో సుజన కమలాకర్

గుడ్ బై

కొరకు ఎదురు చూస్తుంది. సుజన ప్రేమకు వయస్సు మూడేళ్ళు. బి.ఎ. పూర్తిచేసింది. పెళ్లి ప్రయత్నాల్లో వుండమని అమ్మ - నాన్నని హెచ్చరిస్తూ వుండటే వినింది.

ఆ ప్రయత్నాలేవో గట్టిపడక ముందే కమలాకర్‌తో ఓ నిశ్చయానికి వస్తే మంచి దనిపించి పెళ్లి విషయం ఎలా ఎత్తాలి? అనుకుంటూ నేలపై గీతలు గీస్తుండగా కమలాకర్ వచ్చి కూర్చుంటూ "సారీ! లేటైంది!" అన్నాడు.

అతని గొంతులో ఉత్సాహం, ముఖంలో సంతోషం లోపించినట్టుంది సూటిగ సుజన



"మీరు 'బ్లాక్ అండ్ వైట్'లో తీయబోయే చిత్రంలో తప్పక నటిస్తాను. అలాగే డబ్బు కూడా ఓ లక్ష 'బ్లాక్' లోనూ మిగతాది 'వైట్' లోనూ ఇవ్వండి!"

కళ్లల్లోకి చూడలేక ముఖం తిప్పేశాడు.

అతనిలోని మార్పును గుర్తించి "అలా వున్నారేం" అంది.

'మా నాన్నగారు వచ్చారు!"

"...?..."

"యాభై వేల కట్నంతో పెళ్లి సంబంధం నిశ్చయం చేసుకుని నన్ను తీసుకు పోటానికి వచ్చాడు."

"?..."

"నాన్నతో వెళ్లక తప్పదు. సుజన నీవు నన్ను పిరికివాడ్నని, వ్యక్తిత్వం లేదని దూషించవచ్చు కాని నా కెప్పుడూ డబ్బుమీద వ్యామోహం లేదు. మా ఇంటి పరిస్థితులు నా పెళ్లి మీదనే ఆధారపడి వున్నాయని నాన్న యిప్పుడు చెప్పేవరకు తెలియదు...నా స్వార్థం చూసుకొని నా ప్రేమ కోసం వారిని కష్ట పెట్టలేను..."

"... ... ...!"

"నన్ను క్షమించమని అడగటం లేదు. మనుష్యుల బలహీనతలు వాటిని కల్పించే పరిస్థితులు అర్థం చేసుకోమంటాను..."

"... ... ...!"

"సుజనా! ఇలా నీతో మాట్లాడుతుంటేనే మనస్సు సిగ్గుతో చచ్చిపోతుంది. మా వాళ్ళకి కావలసింది కట్నం... నాకు... నాకు... నీవు కావాలి సుజనా! మీ వాళ్ళు ... కట్నం... ఇచ్చుకో గలరా!"

సిగ్గుతో చచ్చిపోతున్నానంటూ ప్రేమించానన్న అభిమానం లేకుండా. అలా అడుగుతున్న కమలాకర్ వైపు చూట్టానికే సిగ్గు పడినట్లు తలవంచుకుంది.

అంత కట్నం ఇచ్చుకోగల తాహతువున్నా కమలాకర్‌ని స్వంతం చేసుకోదు అదే నిజం అనుకుంది సుజన.

సూర్యుడు లేని వెలుతురు ఎంతోసేపు వుండదు. ఒకరికొకరు గుడ్‌బై చెప్పుకుని స్నేహితుల్లా విడిపోయారు.

వారిమధ్య ఉండినది స్నేహమైన ప్రేమ. తనేమి పోగొట్టుకోలేదు: అందుకే అతనిని అంత సులువుగా మర్చిపోగలిగింది.

సుజన నిలువెల్లా వణికిపోతూ "బాబూ" అంది.

"బాబూ...! మీ నాన్న నిరంజన్. మీ నాన్న అనుకున్న తప్పు మీ అమ్మ చెయ లేదురా...నీ పుట్టుక పవిత్రమైంది. నమ్ము రా నాన్నా..."

ఎండిపోయిన పెదవుల మధ్య సూర్యు డుదయించినట్లుంది...చిత్రరంజన్ నవ్వు.

"అమ్మ మంచిది" మాట గొంతులో గురగుర మంది. కాళ్లవైపుకి వచ్చి నిల్చున్న నిరంజన్ని నిర్భయంగా చూశాడు.

"డా...డీ...గుడ్...బె...బ్బైయ్" అతి కష్టంగ మాటలు కూడపలుక్కుని పలికాడు.

"బాబూ చిత్రా" కాళ్లను కౌగలించు కున్నాడు నిరంజన్.

తండ్రి కన్నీటిలో కారిపోతున్న ప్రేమలో చిత్రరంజన్ అంతిమయాత్ర చేశాడు.

హైదరాబాద్ నోట్ బుక్

నేను గెలిచానంటే నేనే గెలిచాను

జంటనగరాలలో లోక్‌సభ ఎన్నికల వేడి బాగా అందుకుంది. ప్రత్యర్థుల మధ్యన వాదోపవాదాలు, విసుర్లు మహాజోరుగా సాగుతున్నవి. సికిందరాబాద్ నియోజకవర్గంలో ప్రధాన ప్రత్యర్థులైన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎం. ఎం. హాషిమ్, జనతాపార్టీ అభ్యర్థిని శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ ఒకరిపైన మరొక విసుర్లు బాగానే కురిపిస్తున్నారు. 'నా గెలుపు నల్లేరుపై బండి' అంటున్నారు శ్రీ హాషిమ్ 'నేను ఎప్పుడో లోక్‌సభలో అడుగుపెట్టేశాను' అంటున్నారు లక్ష్మీకాంతమ్మ. హాషిమ్ 1971 ఎన్నికల్లో తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థిగా పోటీచేసి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ లక్ష్మీనారాయన్ యాదవ్‌ను ఓడించారు. లక్ష్మీకాంతమ్మ ఖమ్మం నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థి చేకూరి కాశయ్యను ఓడించారు. హాషిమ్ పూర్వం ప్రత్యేక తెలంగాణా వాది గనుక ఇప్పుడు జనానికి తన వైఖరిని వివరించడంలో కొంచెం వెనుకా ముందాడు తున్నారనే అనాలి. లక్ష్మీకాంతమ్మ మొదటినుంచి సమైక్య వాదినే గనుక జనాన్ని విశేషంగా ఆకర్షిస్తున్నారు. కాని, ఈసారి నినాదాలు మారాయి గదా ! కాంగ్రెసు నినాదం 'స్థిరత్వం అభివృద్ధి' జనతాపార్టీ నినాదం 'ప్రజాస్వామ్యమా ? లేక నియంతృత్వమా !' అనేవి జనానికి ఈ రెండు నినాదాల మేలు కలయిక కావాలి. కాని అలాటి కలయికకు అవకాశం తక్కువ గనుక, జనం జనతా పార్టీ నినాద ఝంఝా మారుతంలో కొట్టుకపోతున్నారు. కాని, జనతాపార్టీకన్నా కాంగ్రెస్‌కు కొన్ని సౌకర్యాలెక్కువ. కాంగ్రెస్‌కు పైనుంచి కిందివరకు మంచి యంత్రాంగం వుంది. పరంపరగా వస్తున్న ఓటర్లున్నారు. జనతా పార్టీ నినాదాలు జనాన్ని ఆకర్షిస్తున్నా, పార్టీ ఎంతవరకు నిలుస్తుందనే అనుమానం ఒకపక్కన వుండనే వుంది. కాని స్వాతంత్ర్యానంతరం దేశీయ సిద్ధాంతాలతో ఏర్పడిన తొలి ప్రతిపక్షం ఇదే గనుక, ఇదే కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయమనే భావం కూడా జనానికి లేకపోలేదు. కాంగ్రెసుకు మహిళా విభాగాలున్నాయి. వెన్నుముకవంటి యువజన కాంగ్రెస్ వుంది. జనతా పార్టీకి ఈ రెండు విభాగాలులేవు. అయినా, కాంగ్రెసు యువభాగాలలో పెద్దలు తమను ఉపేక్షిస్తున్నారనే భావం ప్రబలింది. ఇది జనతాకు బలం. జనతా పార్టీకి యువకులు విద్యావంతులైన యువకులు అండనా నిలబడ్డారు. యువకులు బూట్ పాలిష్ చేసి చందాలు పోగుచేయడానికి పూనుకున్నారంటే, వారిని జనతాపార్టీ బాగా కదిలించిందనే చెప్పాలి. కాని, కార్యకర్తల విషయంలో సంఖ్య జనతాకు తక్కువే. పోలింగునాడు జనాన్ని పోలింగు కేంద్రాలకు తీసుకురావడానికి తగినంత అంగబలం జనతాకు లేదని అయినా, ఓటర్లు తమంతట తామువచ్చి ఓట్లు వేస్తారని జనతా నమ్మకం జనంలో రకరకాల అసంతృప్తులు ఉన్నాయి. గనుక అవన్నీ తనకు అనుకూలమని జనతాకి నమ్మకం మురార్జీ, జయప్రకాశ్‌ల సభలకు వచ్చిన జనాన్ని బట్టి కూడా జనతా పార్టీ ఆశతో వుంది. సికిందరాబాద్ నియోజకవర్గంలో హాషిమ్ బొంగురగొంతిక కొన్నిచోట్ల వినిపిస్తుండగా, మరికొన్నిచోట్ల లక్ష్మీకాంతమ్మ మృదుకంఠంతో మధ్య తరగతివారిని ఆకర్షించే తీరు బాగుంది. మాజీ సైనికుడు హాషిమ్ "ఇప్పుడు లోక్ తంత్రం గింత్రం అనేవారు అది కాలంలో వున్నప్పుడు ఏమిచేశారు ? వీరంతా విరాళతో ఘుమలిపోతున్నారు. అన్యాయాన్ని అణచడానికి అత్యవసర పరిస్థితిని ప్రకటించడం నిరంకుశత్వమా?" అని ప్రశ్నిస్తే. "అమాయక ప్రజలను జైళ్లలోకి తోయడం ప్రజాస్వామ్యమా ? ప్రజలను నిరంతరం భయాందోళనలలో పెట్టడం ప్రజాస్వామ్యమా ? ఎదుగూ బొదుగూ లేక వుండడం ప్రజాస్వామ్యమా ?" అని ప్రశ్నల వర్షం కురిపిస్తారు లక్ష్మీకాంతమ్మ. జనానికి వెడెక్కించడంలో ఆమె నిపుణ రాజనీతిజ్ఞురాలు కాంగ్రెస్‌లో వున్నప్పుడు కాంగ్రెస్‌కు ప్రతికూలంగా ఎందుకు వీరి గొంతుపెగల లేదు ఇప్పుడు విమర్శిస్తున్నారా వీరు అనే హాషిం విమర్శకు లక్ష్మీకాంతమ్మ 'తెలంగాణా ప్రజాసమితిలో వున్నప్పుడు ఈయన కాంగ్రెసును దుమ్మెత్తి పోశాడు. ఇప్పుడు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇలాటి వారిని ఎవరైనా నమ్ముతారా ?' అని ఎదురు ప్రశ్నవేస్తారు హాషిమ్ హైదరాబాద్‌లో జన్మించారు. కాశ్మీర్ ఫ్రంట్ కార్యదర్శిగాను, నగర కాంగ్రెస్ సంఘ ఉపాధ్యక్షులుగాను, రాష్ట్ర విధాన సభ సభ్యులుగాను ఉన్నారు. లక్ష్మీకాంతమ్మ మహబూబ్‌నగర్ జిల్లా ఆలం పూర్‌లో జన్మించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బి. ఎ. చదివి మద్రాసు విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రంలో ఎం. ఎ. పట్టభద్రురాలు. రాష్ట్ర విధాన సభ సభ్యురాలుగా, లోక్‌సభ సభ్యురాలుగా వున్నారు.

ఇక హైదరాబాద్ నియోజక వర్గంలో ప్రధాన ప్రత్యర్థులు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. ఎస్. నారాయణ, జనతాపార్టీ అభ్యర్థి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్, మజ్లిస్ అభ్యర్థి సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ ఈ నియోజక వర్గంలో కాంగ్రెస్ నాయకులు ఎక్కువ ప్రచారం చేయకపోవడంవల్ల, కాంగ్రెస్ పార్టీలోని యువకులు జనతాపార్టీలో చేరడంవల్ల, కాంగ్రెస్ జనతా పార్టీల అభ్యర్థులకు సమానావకాశాలున్నాయనవచ్చు. హైదరాబాద్‌లోని ఏడు విధాన సభ నియోజక వర్గాలలో నాలుగింట ముస్లిం వోటర్ల 40 శాతం, తక్కిన మూడింట దాదాపు 25 శాతం వుంటారు. పూర్వం ఈ నియోజక వర్గంనుండి ప్రజాసమితి ప్రతినిధిగా డాక్టర్ మెల్‌కోటే గెలిచారు. మీర్ అహమద్ అలీఖాన్ శ్రీ సంజీవరెడ్డి అనుయాయి. 62—67 లో రాష్ట్ర మంత్రిగా వున్నారు. 1927నుంచి కాంగ్రెస్ సభ్యుడు. 1967 లో ఓడిపోయిన తర్వాత ఊరికే వున్నారు. ఇప్పుడు జనతాపార్టీ క్రియాశీల సభ్యులయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. ఎస్. నారాయణ 1957నుంచి వరుసగా మూడుసార్లు విధాన సభ సభ్యులుగా వున్నారు. పెక్కు ఉపసంఘాలకు సభ్యుడుగాను, అధ్యక్షులుగాను వున్నారు. ఒవైసీ ప్రముఖ మజ్లిస్ నాయకులు నగర కార్పొరేషన్ ఎన్నికలలోను, విధాన సభఎన్నికలలోను ప్రముఖ కాంగ్రెస్ ప్రత్యర్థులను ఓడించినవారు. మాజీమంత్రులు కె. ప్రభాకరరెడ్డి, మానిక్‌రావు, ఎం. ఆర్. శ్యామ్‌రావు ఇప్పటివరకు టి. అంజయ్య మొదలయినవారు కాంగ్రెస్ ప్రచారం సాగిస్తున్నారు. శ్రీ నీలం సంజీవరెడ్డి ఇటీవల నగరంలో పర్యటించి వెళ్లడంవల్ల జనతా పార్టీవారు ఉత్సాహంతో ఉన్నారు.

రెండు ముఖ్య ప్రసంగాలు :—

ప్రధాని శ్రీమతి గాంధి ఆంధ్రప్రదేశ్ పర్యటనానంతరం మార్చి 4 వ తేది సాయంకాలం ఫతే మైదాన్ పోలీసు స్టేడియంలో జరిగిన బ్రహ్మాండమైన సభలో ప్రసంగిస్తూ జనతా పార్టీనినాదా

(50వ పేజీ చూడండి)

వంటలు

చాందేష్

కావలసిన వస్తువులు : పంచదార — అర కిలో, పాలు 6 పావులు, యాలకులు-12, కుంకంపువ్వు-చిటికెడు, పచ్చ కర్పూరం—కొద్దిగా.

తయారు చేయు విధానము : మొదట పాలను చింతపండు లేక నిమ్మరసం సాయంతో విరగొట్టాలి. తర్వాత విరిగిన పాలనూ, నీళ్ళనూ వేరు చేయాలి. వేరు చేసాక విరుగుడు ముద్దలో పంచదారవేసి బాగా మెత్తగా చక్కగా పిసకాలి. ఆ తర్వాత ఈ పంచదార కలిపిన పాలముద్దను ఒక వెడల్పాటి గిన్నెలో వేసి, స్టౌమీద పెట్టి బాగా కలుపుతూ కూర్చోవాలి. సుమారు ఒక అరగంట కలుపుతేకాని అది గట్టిపడదు. ఆ తర్వాత అది గట్టిపడ్డాక అందులో యాలకులపొడి వేసి బాగా కలిపి అప్పుడు కుంకంపువ్వు మరియు పచ్చ కర్పూరం కూడా వేసేసి ఒకసారి కలిపి వెంటనే గిన్నెను కిందకు దింపేయాలి.

ఆ తర్వాత ఒక వెడల్పాటి పళ్ళానికి బాగా నెయ్యిరాసి, ఈ ఉడికించిన ముద్దనుఅందులో వేసి చదునుచేసి చల్లారకుండానే కావలసిన రీతిలో ముక్కలు కోసుకోవాలి

— జి. రామలక్ష్మి

సీరియల్

ఇన్‌క్రెడిబుల్ గాడెస్

డాక్టర్ కేశవరెడ్డి

(గత సంచిక తరువాయి)

జరిగినకథ 10: రామచంద్రుడు చేసిన చాకిరీకి ఫలితంగా ఇల్లు కట్టుకోవటానికి పోరంబోకు నేల ఇస్తాడు పెదరెడ్డి. రామచంద్రుడి భార్య నాగ. పెదరెడ్డి కోరినట్లు కోర్టుకెళ్ళి దొంగ సాక్ష్యం చెప్పడు రామచంద్రుడు. పెదరెడ్డి రిపోర్టు చేయటంతో పోరంబోకు ఖాళీచేయమని రామచంద్రుడికి ఉత్తర్వు జారీ చేస్తాడు కలెక్టరు. పెదరెడ్డిని వేడుకోటానికి వచ్చిన రామచంద్రుడిని తోటి హరిజనులే హింసిస్తారు. రామచంద్రుడి ఇల్లు పడగొట్టిస్తారు ప్రభుత్వాధికారులు. ఊరు వదిలిపెట్టి బయల్దేరతాడు రామచంద్రుడు కుటుంబంతో తను మజిలీచేసిన వూరి మునసబు పెదరెడ్డిలాంటి వాడేనని వింటాడు రామచంద్రుడు. మునసబుగారి తోటలో కొబ్బరిచెట్లు కొట్టడానికి వెళ్తాడు రామచంద్రుడు. నక్రతంలో మనిషి వచ్చి కుంట దగ్గర పందులన్నీ చచ్చి పడున్నాయని చెప్పటంతో అక్కడికి ఆదర బాదరగా పరుగెడ్తాడు రామచంద్రుడు.

కొంతసేపటికి మనుషులు అలజడిఅగింది.

ఒకడు, "మాంవా.నువ్వేసిన ఏటుకు దీని అర్రుమెడ యిరిగింది. కయిక్కుయిక్కున కుండా నీలిగి సచ్చింది. స్వాద్దువురా." అన్నాడు. దానికి సమాధానంగా మరొకడు "మల్లనే నొచ్చి సూసేదేంది? దాన్ని ఈడ్చక పోయి కుంటలో పందులదగ్గిర పారేసిరా." అన్నాడు.

మనుషుల పరుగులూ అరుపులు మళ్ళీ ప్రారంభమయ్యాయి. ఒకడు గొంతు చించుకుంటూ, "ఎయ్యండ్రా అవిట్ని. ఎయ్యండి. చెరుకుక్కరలకు ఏసినగానిగి పిండి ఒక పెళ్ళు ఇడిసి పెట్టకుండా తినేస్తా ఉండాయి. ఈ కుక్కలకు, పందులకూ ఉండే తెలివి మనుషులకు యాడిది? బాగ దొంగమరిగిపోయినాయి విలుకలమందు పెట్టి సంగతేల్చుకుని పెంకుల్దగ్గిరికే పోవడంలేదు. ఎయ్యండి. ముగించెయ్యండి. పానాల్తో ఇడిసి పెట్టద్దండి" అని అరుస్తున్నాడు.

సూర్యుడు నడినెత్తిన నిలిచి ప్రకాశిస్తున్నాడు. అతడు నిర్దయుడై తన వాడి కిరణాలతో భూదేవిని మూర్ఛ చేయడానికి ప్రయత్నిస్తున్నాడు.

రామచంద్రుని శరీరం చెమటతో తడిసి పోయింది ధారగా కారుతున్న ఉప్పని చెమట అతని జబ్బలమీదనూ, తొడలమీదనూ ఉన్న గాయాలు మీదుగా ప్రవహించసాగింది.

అతని గుండె కరకర మండుతున్నది. విపరీతమైన దుఃఖమూ భయమూ అతన్ని ఆవరించాయి ఆపాదమస్తం అతనిదేహం తీవ్రంగా కంపించింది. అతని మోకాళ్ళు, నడుము నిస్సత్తువలో వంగసాగాయి దీనత్వం ముంచుకురాగా అతడు అలాగే చూస్తున్నాడు.

ఎండి ఉన్న పాటిమీద [illegible] పరుగుని శబ్దం విని అతడు తలెత్తి చూశాడు. [illegible] పాటిమీద నడచి వస్తున్నది. రామచంద్రుడు నిప్పులు రాలే కన్నులలో భార్య ముఖంలోకి చూస్తూ "పందుల్ని చెరుకు తోటలమీదతోలేసినువ్విడ సచ్చుంటివి" అంటూ లేచాడు.

ఆమెకు చేతులు వణికాయి. పెదిమలు దవడలు వణకుతుండగా ఆమె ఒక అడుగు వెనకకు వేసింది

రామచంద్రుడు కండ్లు చింత నిప్పులవలె మండుతున్నవి. పందుల కాడికొచ్చిందానవు పందుల్ని వూరోళ్ళ చెరకు తోటల్లోకి తోలేసి ఎవర్ని ఎగజొసుకోనుంటివి?" అంటూ అతడు ఒక అంగ ముందుకువేసి, ఎడమచేతిని విసిరి భార్య కొప్పును పుచ్చుకుని ముందుకు గుంజి కుడిచేతి పిడికిలిలో వీపున గుద్దాడు. ఆమె పాచుమీద బోర్లపడింది. అతడామెను తుంటి మీద బలంగాతన్ని వంగి రెండుచేతులతో ఆమె జబ్బ పట్టుకుని లేవనెత్తి, "నా కొంప గూలిస్తివి గదనే బెస్సు ముండా నిల్చి నిలువున నన్ను నా బిడ్డను బిచ్చుగాళ్లను చేస్తివి గదనే." అంటూ కుడి చేతి పిడికిలి బిగించి, ఆమె దవడమీద బలంగా గుద్దాడు.

ఆమె విసురుగా వెళ్ళి నీటి అంచున కట్టెల మోపువలె పడింది. అతడు పండ్లు పటపట కొరుకుతూ. "శని ముండా. ఈ నిళ్ళలోనె నా నాలుగు రూపాయలు సెలవు జేసి ఈ కుంటలోనే పూడ్చి పెట్టేస్తా. నాపీడతొలిగి పోతు ది." అంటూ అవుడు గరచుకుని ఆమెను నీటిలో ఈడ్వపోగాడు.

పడుతూ లేస్తూ వచ్చిన ముసలివాడు రామచంద్రుని రెక్కలు పట్టుకుని వెనకకు లాగుతూ, "నువ్వు మనిషి వంటయ్యా పెద్దాన్ని పానం తీసేస్తే సచ్చిన పందులు బతి కొస్తాయా కడగారా. ఆడదాన్ని కొట్టే దానికి నువ్వు బలే మొగోడులే." అన్నాడు. రామచంద్రుడు బురదలో కూలబడి చేయి తన పొడాలనులాగుకుంటూ గట్టుకెక్కాడు. ముసలివాడు అతికష్టంలో ఆమెను నీటినుండి వెలి పలకులాగి, 'గొడ్డునుకొట్టినట్టు మనిషిని కొట్టే బలికేదెనా అందునా ఆడది' అంటూ తల ఎత్తి చూశాడు

రామచంద్రుడు గోసువాయ్యిల మోపుమీద కూర్చొనిఉన్నాడు చేతులను మోకాళ్ళచుట్టూ పెనవేసుకుని నుదుటిని మోకాళ్ళమీద పెట్టుకుని కూర్చుని ఉన్నాడు. అతని డొక్కలు ఎగిరెగిరి పడుతున్నాయి. గూళ్ళు కంపిస్తున్నాయి. అతను విడుస్తున్న ఎగశ్వాస మూర్ఛిల్లి ఉన్న ప్రకృతి యొక్క నిశ్శబ్దాన్ని చీల్చుకుని వినిపిస్తున్నాయి.

చెరుకు నేలమీద ముడుచుకుని నాగలే కూర్చున్నది వాలంలో గుచ్చినట్టు నడుము నొప్పి పెడుతుండగా ఆమె పైకిలేచి నిలచున్నది. అతి ప్రయత్నంమీద నాలుగడుగులు నడిచి రెల్లు పొదల కవతల కూర్చున్నది బురద మయమైన శరీరంలో ఆమె రెక్కలు తడిసిన గువ్వవలె ముడుచుకుని కూర్చున్నది.

మోకాళ్ళమీద నుదుటిని ఆన్చుకుని రామచంద్రుడు కూర్చుని ఉండగా, కంపిస్తున్న అతని గూళ్ళను, ఎగిరెగిరి పడుతున్న అతని డొక్కలను చూస్తూ ముసలివాడు అసహాయంగా నిలుచున్నాడు.

కొందరు రైతులు మట్టిరోడ్డుమీద నడుస్తున్నారు వాళ్ళు తమ భుజాలమీద నాగళ్ళు పారలు,పలుగులు వంటి కొరముట్లను మోసుకుని పోతున్నారు. కుంట వొడ్డున పడివున్న పందుల గుంపును చూసి వాళ్ళు, తమ భుజాలమీదున్న కొరముట్లను రోడ్డు వారన దించి పెట్టి, కుంట వైపు నడచి వచ్చారు. ఒక రైతు పందుల గుంపును ఒకసారి ఆతురతతో పరీక్షణం చేసి, ముసలి వాని వైపు తిరిగి. "ఏందీ గోరం ముసిలాయనా. ఎవుర్తే చేసిన పనిది ?" అనడిగాడు.

ముసలివాడు దీర్ఘంగా నిట్టూర్చి ఆ గహోరంలో కనిపిస్తున్న మూడంతస్తుల మేడను చూపించి; "మునసబుగారి మనసులు చేసిన పని నాయన్నా. చెరుకు తోటలో గానిగ పిండి తినేస్తా ఉందాయని అనిటిని సావగొట్టి, ఆడ పారేసి పోయినారు" అన్నాడు

రైతు మళ్ళీ పందుల వైపు తిరిగి అట కనిపిస్తున్న అమానుషత్వాన్ని అంచనా వేస్తున్నవానివలె కొంత సేపు నిశితంగా చూసి తల ఆడించి, "ఒకటా రెండా ? ఇరవై పందుల్ని సంపేదానికి చేతులెట్టొచ్చి నాయయ్యా వాళ్ళకు మునసబుగారు సెప్తే మాత్రం ఆమాలోల్లు యడ కంటే ఆడిగి తెగబడేసేదేనా?" అన్నాడు.

ఇంకొక రైతు సానుభూతి పొంగులువారుతున్న కంఠంలో, "నోరులేని జీవాలు. కస మూలం తినే జనములు. అవిబుద్ధిలేక చెరుకు తోటలోకి దూరినంత మాత్రాన వాటి పానాలు



తీసేసేదా సొంతగోడిని పిలిపించి చీకొట్టేదో, నాలుగు దెబ్బలేసేదో చెయ్యగూడదా, లేకపోతే పదో పరకో అపరాదం వేసి వసూలు చెయ్యరాదా?'' అన్నాడు.

ముఖంలో ప్రస్ఫుటంగా బాధకని పిస్తుండగా మరొకరైతు, "నిల్చినిలువున్న ఇన్నిపందులు సస్తే సొంతగాని కడుపు ఎట్ల కాలును? తిండీదిగునా నిద్దర పట్టునా పిచ్చిపట్టిపోదా ఈపన్జేసే దానికన్న ఆ మునసబు ఒక గుండెత్తి వానినెత్తి నేసి సంపరాదా'' అన్నాడు

గోగుకొయ్యల మోపుమీద కూర్చుని ఉన్న రామచంద్రుడు తలఎత్తాడు అతని చెంపల మీద కన్నీరు ఎరిపోయి ఉన్నాయి. కన్నులు విప్రవారిఉన్నాయి.

ఒకరైతు రామచంద్రుని ముందుకు వచ్చి తలపాగాను తీసినేల మీద వేసి దానిమీద కూర్చుని, ''ఇంత రాజ్జం ఉండగా ఈ పాపిష్టి కొంపకు ఎందుకు వస్తివయ్యా ఈ ఊర్లో పుట్టిన పాపానికి మేమంతా లోడుబాత పెట్టినట్లు దినదినానికి దిగ్గరిగి పోతాఉండాం. బతికి బాగుపడాలన కున్నోడెవుడన్నా ఈ ఊరి కొస్తాడా ?'' అన్నాడు.

రామచంద్రుడు, ''సొంతుర్లో బతక లేక దేశం మీదొచ్చినా సామి. నోరు మంచిదైతే వూరు మంచిది కాక పోతుందా- యీ వూర్లోనన్నా పోయి పొట్టపోసుకుందారను కున్నా.'' అని, పందులు వైపు చేతులు చూపించి, బలహీనమై పోతున్న కంఠంతో, "నా కోసరం ఇట్టాగాచ్చారాలు కాసుకోనుంటాయనుకోలేదు సామి.'' అంటూ వుండగా అతని కన్నులలో, నీళ్ళు సుడులు తిరుగుతూ బయలుదేరాయి.

రైతు అతని భుజం మీద చేయి వేసి, "ఇప్పుడు నీకొచ్చిన గాచ్చారం మాత్రం ఏముందిలే తూరుపాయనా నీ సొత్తు నువ్వు పోగొట్టుకున్నావు. అంతేగదా. రేపు నువ్వే సంపాదిస్తావు. కాలు చెయ్యా సుద్దంగా వుండాల, దేవుని దయ వుండాలి గాని, సొత్తు సంపాదించేదంతా ఎంతపని. '' అన్నాడు.

రామచంద్రుడు అరచేతి వెనక బాగంతో కళ్ళు తుడుచుకుని. "ఉండేదంతా వూడ్చుక పోయెనే. ఇంగ ఏం పెట్టి సంపాదించే సామి, రేప్రొద్దున మేమ్ముగ్గురం మూడు పెంకులు తీసు కుని తలా ఒక దిక్కు-'' అతని కంఠం రుద్ధమై పోయింది.

అతడు కన్నీరు కారుస్తుండగా రైతులంతరు నోటమాటరాక చూస్తూ నిలుచున్నారు.

నాగ రెల్లుపొదల వెనుక కూర్చుని ఉన్నది. ముట్టురాలై యున్నప్పుడు కూర్చున్నట్లు దూరంగా, ఏకాంతంగా నీరసంగా ఆమె కూర్చుని వున్నది. ఆమె రెల్లుపొదలు సందుల గుండా భర్తను ఆతని చుట్టూ నిలుచుని వున్న మనుషులను చూస్తున్నది.

రామచంద్రుని ముందు కూర్చుని ఉన్న రైతు అతనిని ఓదారుస్తూ, "అట్టయాడస్తూ ఉంటే పోయినసొత్తు తిరిగి వసుందటయ్యా లేచి చెయ్యాల్సిన పని చూడు.'' అన్నాడు.

అప్పటికి రామచంద్రుని దుఃఖం అదుపులోకి వచ్చింది అతడు, ''ఇంగచేసేపని యారేమీ ఉండాది సామి. ఈడనే ఒక గుంత తీసి వాటిని పూడ్చిపెట్టేసి నాదోవన్నబోతా. పాపం పుణ్యం ఆ మండేవోడే కనుక్కోని.'' అన్నాడు.

రైతు అతని వైపు పశ్చార్ధకంగా చూపులు చిట్టించి, ''పూడ్చిపెట్టేసావా పందులు పోవాటంతో నీతెలివి గూడా మట్టమై పోయింది గదయ్యా తూరుపాయనా ఈ గెడ్డన పందిమాంసం తినేటోలు లేరను కున్నావా యట్ట ?'' అన్నాడు.

రామచంద్రుడు కొంతసేపు పశ్చార్ధకంగానూ రైతు వైపు చూశాడు


రైతు మళ్ళీ, "నువ్వు ఊం అంటేచాలు. ఒక్కొక్క పందిని కండ్లకద్దుకుని కర్పూరాన్నెత్తుకుని పోయినట్లు ఎత్తుకుపోయేటోలున్నారు ఊరికే బాపనోడు వచ్చి బియ్యం ఎత్తుకు పోయినట్లుకాదు వెలకే' అన్నాడు

ఎండిపోయి ఉన్న సరస్సులోకి నిర్మలమైన జలం ప్రవహించి నట్లుగ రామచంద్రుని కన్నులలోకి ఆశ దిగపాగింది.

నిలుచుని ఉన్నరైతు ఒకడు తన భుజం మీది తువ్వాలను తీసి పందుల మీద గాలిలో విదిలించాడు. పందుల మీద వాలిఉన్న ఈగలు ఝుమ్మని లేచి ఎగిరిపోయాయి ఆ రైతు తువ్వాలును మళ్ళీ భుజంమీద వేసుకుని, ''పందులు సచ్చినాయంటే దెబ్బల గిలి సచ్చినాయేగాని మందూ మాకూ తిని, రోగం రొచ్చూ వచ్చి సావలేదు గదా అవి వెలపోయే దానికి అడుక్కోవాల్నా ?'' అన్నాడు.

మరొకరైతు అందుకని ''కాదంటే అసలు ధరకు వెలపోవేమో. ఇన్ని పందుల్ని ఒకేసారి అమ్మకానికి పెట్టే ఒక్కొక్క పందిని సగం ధరకే అడగితారు. దక్కిన కాడికి లాభమే గదా. మిగిలింది ఆ మునసబును కాష్టం మీద పెట్టి కాల్చేదానికి ఖర్చయి పోయిందనుకుంటే సరి '' అన్నాడు.

నిలుచుని ఉన్న మరొకరైతు పందులను నిదానంగా చూసి; "పలుగులూ; సూటివీ అమ్ముడు కావడం కష్టం. మిగిలిన వాటిని చుట్టుపక్కన ఊర్లలో ఒక్కొక్కూర్లో నాలుగేసి లెక్కన అమ్మెయ్యొచ్చు. బెమ్మాండమేమీ కాదు. ఐతే ముందుపడినోడు మద్యానం



పని మన్ది కాదనుకుని నాలుగూర్లు తిరిగి బేరం చెప్పాలి" అన్నాడు.

రామచంద్రుడు వాళ్ళ మాటలను వింటూ వాళ్ళ ముఖాలను మార్చి మార్చి చూడ సాగాడు.

కూర్చునిఉన్న రైతు "నువ్వు ఇట్లా మాటా పలుకు లేకుండా కూచోనుంటే పొద్దు కరిగి పోతుందయ్యా. పందులు వాసన కొట్టేదానికి మొదలు పెట్టినాయంటే మల్ల నువ్వు కోరుకున్నట్లు గుంతతవ్వి పూడ్చి పెట్టేయాల్సిందే. నీకు కష్టం గాకుండా ఉంటే ఒక పని చెయ్. పందుల్ని నాకొప్పించేసి నువ్వు సత్రానికి పో. నేను ఈ పందుల్ని ఏట్లనో ఒకట్ల అమ్మి పొద్దుపోయేలోగా డబ్బు నీకు చేరస్తా" అన్నాడు.

రోజుల తరబడి చీకటిలో ఉండి, ఒక్క సారిగ మధ్యాహ్నపు సూర్యుని చూసినట్లు రామచంద్రుడు కన్నులు చిట్లించుకుని చూడ సాగాడు.

కూర్చునిఉన్న రైతు లేచి "దీంట్లో నేనేదో లాభాలు నొంచుకోబోతా ఉండానని నువ్వనుకుంటే ఇక నీ యిష్టమే" అంటూ నెత్తిమీదున్న తువాలును తీసి భుజాన వేసుకున్నాడు.

రామచంద్రుడు బాధతో గూడిన ముఖంతో లేచి "అంతమాట నేనన్నింటివా సామి. అంటే నా నోట్లో పుండు పుట్టదా. పందుల్ని నీ కొప్పించి నీ కాళ్ళమీద పడ్తా. నువ్వు చెప్పిన ప్రకారమే చెయ్యిసామి నా తరం నా బిడ్డల్లా తరం నీ పేర్చెప్పుకుంటాం" అన్నాడు.

రామచంద్రుడు చచ్చిపోయిన పందులను రైతుకు అప్పగించి కాళ్ళీడ్చుకుంటూ సత్రానికి వచ్చాడు. సత్రం ముందున్న చింతచెట్టు వేరు మీద అతడు కూర్చున్నాడు.

సత్రం ప్రక్కన వున్న దిబ్బను కోళ్ళు తమ కాలిగోళ్ళతోను, వాడియైన ముక్కులతో కెలుకుతున్నవి.

పొద్దు పడమరకు వాలసాగింది. చెట్ల నీడలు పొడవుకావడం ప్రారంభించాయి. ఎండ వేడిమి ఇసుమంతయినా తగ్గలేదు.

రామచంద్రుడు తనదృష్టిని మరల్చుకుని దిక్కుతోచని వానివలె రెండు చేతులను తల వెంట్రుకలలోకి జొనిపి గీరుకుంటూ నలువైపుల చూశాడు.

చెదతిని పోతున్న దూలం వలె నాగ సత్రంలో పడుకుని వున్నది. ముసలివాడు తాను భిక్షమెత్తి సంపాదించి తెచ్చిన ఆహారాన్ని ఆమె ముందు పెట్టి, అనునయపు మాటలు చెప్పుతున్నారు. సత్రం ప్రక్కన వున్న దిబ్బలో ఎంగిలి విస్తర్లు, కాగితాలు గాలికి ఎగిరి దూరంగా పడుతున్నాయి. ఒక బాటసారి నగరుకుంటూ వచ్చి, రోడ్డు దిగి చేబాతిలో నీళ్ళు చేద బొక్కెనతో పైకెత్తి, నీళ్ళు గట గట త్రాగాడు. చేద బావి ప్రక్కన వున్న గన్నేరు చెట్టు కొమ్మ మీద కిష్టుని నిక్కరు ఆరవేసి వున్నది. చెమటారిన ఆనిక్కరును పడదోయడానికి చిరు గాలి ప్రయత్నిస్తున్నది. రామచంద్రుని దృష్టి ఆగన్నేరు కొమ్మ మీద కాసేపు ఆగింది.

అతడు సత్రంలో వున్న ఇద్దరినీ ఉద్దేశించి "కిష్టుడు ఇంకా సత్రానికి రాలా?" అనడిగాడు.

ముసలివాడు తలత్రిప్పి, తన జన్మలో మొదటి సారిగా రామచంద్రుని చూస్తున్నట్లుగ చూడసాగాడు. నాగ పీడకలకంటూ మేలుకున్నట్లు లేచి కూర్చున్నది. పైటనేల మీద పడి ఉండగా. మంగళ సూత్రం ఊగులాడుతుండగా ఆమె భర్త వైపు చూడసాగింది.

ఆ విధంగా వాళ్ళు ముగ్గురూ మాటలు దక్కి ఒకరి నొకరు చూసుకుంటూ వుండగా మునసబుగారి ట్రాక్టరు వస్తున్న శబ్దం వినిపించింది. వాళ్ళు తలలు త్రిప్పి చూశారు. ట్రాక్టరు పొగలు చిమ్ముకుంటూ తారు రోడ్డుమీద వస్తూవుంది. అది ఎప్పుడూ లేనంత దట్టంగా పొగలు వదలుతూ, శబ్దం చేసుకుంటూ వస్తున్నది. అంత కంతకూ చేరువవుతున్న ట్రాక్టరును వాళ్ళు అలాగే చూడసాగారు


డ్రైవింగు సీటులో మునసబుగారున్నారు. 'బాడీ'లో కొబ్బరి దూలాలు లేవు. దాన్నిండా హరిజనులున్నారు. వాళ్ళందరి ముఖంలో చెప్పలేనంతటి ఆందోళన కనిపిస్తున్నది. కొందరు హరిజనులు ట్రాక్టరు వెన్నంటి పరుగెత్తి వస్తున్నారు. ట్రాక్టరు తారురోడ్డునువదలి మట్టిరోడ్డు మీదకు దిగి సత్రందాపున ఆగింది. దిబ్బను కెలుకుతూ ఉండిన కోళ్ళు తమ అన్వేషణ చాలించి మెడలు నిక్కరించి చూస్తూ నిలబడ్డాయి.


'బాడీ'లో నుండి హరిజనులు ఒకొక్కరే క్రిందకుదుమికారు. చివరగా 'బాడీ'లో మిగిలి వున్న ఇద్దరు హరిజనులు ఒక మానవ శరీరాన్ని చేతులతో ఎత్తి క్రిందకు దించారు. క్రిందనున్న వారు ఆశరీరాన్ని జాగ్రత్తగ దించి నేల మీద పరుండ బెట్టారు.

చింతమాను వేరు మీద కూర్చుని వున్న రామచంద్రుడు పైకి లేచాడు. లేచి, ఆపదను శంకించిన చిరుతపులి వలె ముందుకు వురికాడు.

కిష్టుని కళేబరాన్ని నేల మీద పరుండ బెట్టి వున్నారు. వాని తల వెంట్రుకలు చెరి

(35 వ పేజీ చూడండి)





కులాలకు, మతాలకు, పగ్గం పట్టి
సమైక్యతకు, సమతకు, పట్టంగట్టిన
చిత్రాతి చిత్ర విచిత్ర వర్ణచిత్రం!
పద్మశ్రీ
శివాజీగణేశన్‌కు
గాత్రధారణ
కళావాచస్పతి
శ్రీ జగ్గయ్య!
కె.ఆర్.విజయ
నటించిన
తప్పక
చూడండి!
నవీన్ ఎంటర్‌టైనర్స్
సమర్పించు
భారతవిలాస్
నిర్మాత: కె. విద్యాసాగర్ B.COM., రచన: రాజశ్రీ కలర్
సంగీతం: M.S. విశ్వనాథం
దర్శకత్వం: ఎ.సి. త్రిలోకచందర్ M.A
శ్రీ సత్యాఫిలింస్..... రిలీజ్: ద్వారకాఫిలింస్
మరియు
జయచిత్ర, జయసుధ, దేవిక, రాజసులోచన
మనోరమ, శివకుమార్, M.R. వాసు, శకుంతల
మేజర్ సౌందర్‌రాజన్

సీరియల్

మగదిక్కు

పైడిపాటి. సుబ్బరామశాస్త్రి

"పెళ్లి చేసుకొని పంది కన్నట్లు పదిమందిని కన్నావు." అంది వృద్ధ కన్య.

"నేను రాజాలాగ పెళ్లి చేసుకున్నానే! మహారాణీలాగ పదిమందిని కన్నానే, దర్జాగా! సంతానవతి అని, అందరూ నాకు దణ్ణాలు పెడతారు. నేను పందిని కాదుకాని నువ్వుమాత్రం కుక్కవు. ఎందుచేతనంటే, నువ్వు పేరుకు మాత్రమే కన్యవు. అసలు నువ్వు ఆడవాళ్ళతో ఎప్పుడూ సంతోషంగా మాట్లాడవు. మగవాళ్ళతోనే నవ్వుతూ తుళ్ళుతూ, ముఖం విప్పారి మాట్లాడతావు. వాళ్ళతోనే సినీమాలకు వెడతావు. మగవాడి వల్ల వచ్చే సర్వసుఖం నీకు కావాలి. ఆ మగవాడిని మొగుడు అని చెప్పుకోవడంమాత్రం నీకు నామోషి!"

'యూ! పిగ్' అని వృద్ధ కన్య సంతానవతి జుట్టు పట్టుకుని గుంజింది. 'యూ—డాగ్' అని సంతానవతి వృద్ధ కన్య జుట్టు పట్టుకుని గుంజింది. గబగబా మిగతా టీచర్లు పోగయి ఇద్దరినీ విడతీశారు. ఇద్దరూ రోజడం ప్రారంభించారు.

"చూడు! సరోజినీ! ఆడవాళ్ళ అభ్యుదయానికి, నిజంగా ఆడవాళ్ళే శత్రువులు. ఎంత దురహంకారులయినా, నిజానికి మగవాళ్ళే ఆడవాళ్ళ హక్కులకోసం పాటుపడ్డారు. నేను చెప్పేంది, సింపిల్ సమానత్వం. బ్రహ్మచారులుగా వుండే హక్కు మగవారికి వుంటే, కన్యలుగా వుండే హక్కు మనకూ వున్నదని.

అల్లా వున్నదని తెలిసినప్పుడు, పురుషుడి అహం తగ్గుతుంది. మన స్వాతంత్ర్యం పెరుగుతుంది. కన్యలుగా కొంతమంది వుండిపోతే, రెండు ప్రయోజనాలు నెరవేరుతై. ఒకటి పురుషుడికి లోబడి ఉండనవసరంలేదు. రెండు — కుటుంబ నియంత్రణం అనబడేదానికిది ఉపకరిస్తుంది.

ప్రతివాళ్ళూ పెళ్లి చేసుకునితీరాలని శాసనం ఏమీలేదు. కనుక నువ్వు కన్యగానే వుండిపో! ఇది మగవాడి ఆధిపత్యానికి గొడ్డలిపెట్టు. అయితే, ఇప్పుడు జరిగిన విధంగా కాకుండా, స్త్రీ జాతి అంతా ఒకకట్టుగా మాత్రం వుండాలి." అన్నది వృద్ధ కన్య.

"చూడు, సరోజినీ! బరితెగించిన వాళ్ళ మాటలుమాత్రం వినకు. అవి పైకి తీయగా కన్పిస్తవి. దానిలో ఎంతో హేతువాదం వుందని అనిపిస్తుంది. కాని మేడిపండు మోస్తరుగా అవి మెఱుపుమాటలు. లోపల చూస్తే—చెప్పక్కరలేదు!

స్త్రీ పురుషుల విషయం, మన రాజ్యాంగ శాసనంలో వివక్ష చూపకూడదని ఎల్లాగూ వుంది మన స్వరాజ్యం సురాజ్యం కావాలంటే ఆడకాని, మగకాని, ఎక్కడ యోగ్యత వుంటే, అక్కడ ప్రాధాన్యం యివ్వాలి. నేను ఆడదాన్ని కాబట్టి, ప్రతిదీ చెరిసగంగా బ్రద్దలుకొట్టమంటే అది కుదిరేదికాదు. ఒక యింట్లోనే కుదరదు. రాజ్యం మొత్తంమీద యెల్లా కుదురుతుంది? స్వార్థం అనే గుణం వచ్చేటప్పటికి, స్త్రీలలో స్త్రీలు, పురుషులలో పురుషులు పోట్లాడుకుంటూనే వుంటారు. ఆ స్వార్థం అనే మాట చెప్పకుండా వేరే మాటలు చెబుతూవుంటారు. నువ్వు పెళ్లి చేసుకో. జీవితాన్ని పరిపూర్ణత చేసుకో."

(గత సంచిక తరువాయి)

31

సరోజిని "సురేఖ నిన్న, ఇవాళ, ఉంటే యెల్లా వుండేదో తెలియదు. ఆమె అసలు వృద్ధ కన్యను ఉపన్యాసమే చెప్పనిచ్చేదేకాదేమో! నా పెళ్లి ప్రసంగం ఇద్దరు పంతులమ్మలు జుట్టు పీక్కొనే దాకా వెళ్లింది. నేను దానికి బాధ్యురాలను కాకపోయినా, ఎవరయినా ఎందుకు వచ్చింది అల్లాంటి పరిణామం అని అంటే, సరోజిని పెళ్లి విషయం మూలం అవుతోంది! నాకు నలుగురు నోళ్ళలో నానవలసిన కర్మ పట్టింది. అసలు నా విషయం వీళ్ళకు యెందుకు పట్టినట్లు? నా విషయం యెత్తవద్దని కఠినంగా అని వుండివుంటే, యెల్లా వుండివుండేది?" అని అనుకుంటూ హైస్కూలు ఆవరణ దాటింది

ఆమె వెనుక ఒక ఉపాధ్యాయిని నడుస్తోంది.

"సరోజినిగారూ!"

ఆగింది, సరోజిని. ఆమె దగ్గరకు వచ్చింది.

"మొత్తంమీద శిఖపట్ల గోత్రందాకా వెళ్లిందే మీ పెళ్లి ప్రసంగం?"

"అనవసర విషయాలలో జోక్యం కలిగించుకో కూడదండీ! వ్యర్థ ప్రసంగాలు చేస్తే, అవి వ్యక్తి దూషణలతో పర్యవసించి, మీరు అన్నారే! అందాకా వెడతాయి!"

"బాగా చెప్పారు! మీరేమీ అనుకోకుండా వుంటే, నేనొక్క మాట చెప్పదలచుకొన్నాను."

"నా పెళ్లి సంగతేనా?" అని అంది చురుక్కున చూస్తూ.

"ఇప్పుడు మీకు పెళ్లి తొందర ఏమీలేదు. మీ వయస్సుకంటె, ఎక్కువ వయస్సు వున్నవాళ్ళే, ఇంకా పెళ్లి కాకుండా తపస్సు చేస్తున్నారు. మీరు భయపడకండి!

మీ నూటి మీరు చూసుకోండి. పదిహేను వేలకు తక్కువలేకుండా కూడబెట్టుకోండి ఆ సొమ్ము ఏ ఇంజనీరు ముఖానో, ఏ డాక్టరు ముఖానో పోసి నువ్వు నా మొగుడుగా వుండరా అంటే, ఆ డబ్బు కాశపడి, వాడే వుంటాడు. ఈలోపల మీ ఉద్యోగం సరదా తీరిపోతుంది యౌవనం చివరి భాగంలో ఆ పెళ్లి కాస్తా అయిందనిపించుకొని, ఇంచక్కా, ఒకరినో, ఇద్దరినో కనేస్తే, ఆ ముచ్చటకూడా తీరిపోతుంది. పరిమిత కుటుంబమవుతుంది" అని చెప్పి, సరోజిని దానిపై ఏమి చెబుతుందో ఆశించకుండా, వెంటనే రిక్షావాణ్ణి పిలిచి, రిక్షా ఎక్కి 'బైబై' అంటూ వెళ్లిపోయింది—ఒక దుస్స్వప్నం మోస్తరుగా

స్కూలులో ఇంత గందరగోళం జరిగిన తర్వాత యీమె తన వెంట వచ్చి, తన పెళ్లి విషయం ఆసక్తి తీసుకొని, చెప్పదలచుకున్న మాటలన్నీ గబగబా చెప్పేసి, వెంటనే వెళ్లిపోవడం, సరోజినికి ఆశ్చర్యాన్ని కలిగించింది. అల్లా చెప్పనిది ఆమె వుండలేకపోయినదన్నమాట! తనకు మనస్సులో ఏమి తోచిందో, అది చెప్పేదాకా ఆమెకు నిద్రపట్టలేదన్నమాట!

సరోజినికి తన పెళ్లి సంగతి ఎత్తినందుకు విచారం కలిగింది. దీనికింత అల్లరీ ఆగమూ ఏమిటి? ఆమె చెప్పినదానిలో సారాంశమేమిటా? అని విచారించింది.

(1) ఎక్కువ కట్నం ఇవ్వగలిగేటట్లుగా

జరిగిన కథ-12: కొడుకు సూర్యానికి సరోజినిని యిచ్చి పెళ్లి చేయమని అన్న శేషయ్యని అడుగుతుంది చింపమ్మ. ఆస్తి, చదువు లేని సూర్యానికి సరోజినిని యివ్వటానికి ఒప్పుకోడు శేషయ్య. ఉన్న ఆస్తి సరోజిని చదువుకి కరిగిపోగా గత్యంతరం లేక హైస్కూల్లో టీచరుగా చేర్పిస్తాడు శేషయ్య. సూర్యం మంచి పురోహితుడుగా పేరు సంపాదించుకుంటాడు. ప్రయివేటుగా ఎం. ఎ. పూర్తిచేస్తుంది సరోజిని. తను తన భర్తకు ఎలా దూరమయ్యిందీ సరోజినికి చెప్తుంది తోటి టీచరు సురేఖ. సురేఖ తండ్రి మరణిస్తాడు. సురేఖపట్ల పెడసరంగా వుంటుంది వదిన గంగమ్మ. అన్న ఇంటినుండి వెళ్లిపోయి వేరే వుంటుంది సురేఖ. తండ్రి పోయినతర్వాత ఒంటరితనంతో బాధపడుతుంటుంది సరోజ. సరోజ ప్రోద్బలంమీద వెళ్లిన సూర్యం సురేఖ భర్త రెండో భార్య పోవటంతో ఆమెని స్వీకరించటానికి విముఖతగా లేడని తెలుసుకువస్తాడు. చింపమ్మ మరణిస్తుంది సూర్యం ఉత్తరానికి సమాధానంగా సురేఖ భర్త రామబ్రహ్మం వస్తానన్న వేళకి సురేఖను ఇంట్లో వంటరిగా వుంచి బయటకు వెళ్తుంది సరోజిని సూర్యం సలహాపై. సూర్యం వూహించినట్లే, సురేఖ రామబ్రహ్మంల మధ్య పొత్తు కుదురుతుంది. ఈ రోజుల్లో వేలకు వేలు కట్నాలు పోయందే పెళ్లిళ్లు కావని, సరోజిని సూర్యాన్ని వివాహం చేసుకోవటం ఉత్తమమన్న రామబ్రహ్మం అభిప్రాయాన్ని సరోజినికి విన్పిస్తుంది సురేఖ. సరోజిని వివాహం గురించి స్టాఫ్ రూమ్‌లో వివాదం చెలరేగుతుంది

సొమ్ము పోగుచేసుకోవడం. (2) పొజిషన్‌లో వున్న వరుడికి ఆ సొమ్ము కట్నంగా ఇవ్వడం. (3) యౌవనం చివరి భాగంలో పెళ్లి చేసుకోవడం. (4) ఉద్యోగం సరదా తీర్చుకోవడం. (5) చివరి భాగంలో పిల్లలనుకూడా కనడం. చెప్పే తీరులో తేడా వుందికాని, యీ సంగతులు ఆమె చిత్తశుద్ధితో తన క్షేమమని ఆమె అనుకున్నట్లుగా చెప్పినవేనని సరోజిని భావించింది.

అసలు వివాహమే వద్దని వృద్ధకన్య అంటే, యౌవనాంతంలో వివాహం చేసుకోమని ఈమె చెబుతోంది. ఇద్దరికీ కొంత తేడా వుంది. ఇదివరలో వివాహాలు స్త్రీలకు యౌవన ప్రాదుర్భావానికి పూర్వం చేసేవారు. పెద్దలే పూనుకునేవారు. యౌవనాంతంలో చేసుకునే వివాహాలకు పెద్దలు పూనుకోనక్కరలేదు. కన్యయే పెద్దదయిపోతుంది కదా! కనుక వ్యవహారంలో అన్నిటికీ ఆమే చొరబడవచ్చు.

అప్పుడు అనురాగం అనేదానికి అట్టే ప్రసక్తి వుండదు. చివరి భాగంలో అవసరం మాత్రమే మిగులుతుంది. ఆ అవసరం స్వరూపం కూడా వేరు.

పరమేశ్వరుడు ఒక అనుభవం కోసం శరీర నిర్మాణం చేసి, కొన్ని నియమాలు విధిస్తే, ఆ అనుభవాన్ని స్వయంగా నిషేధించుకొని ఈశ్వరాజ్ఞను ఉల్లంఘించడంలో విజ్ఞానం కన్పించడంలేదు. ఒకప్రక్క అన్నా చెల్లెళ్లు ఎవరి సంసారాలు వారు చేస్తూవుంటే, గ్రంథాలు చదువుతూ, పత్రికలు చదువుతూ, సినీమాలు చూస్తూ, యివన్నీ స్త్రీ పురుష విషయకాలుగా వుంటే, ఆ భావమే పరిహరించి, నిగ్రహంగా వుండడం, ఆడదానికి సాధ్యమా? స్వభావసిద్ధమైన వయస్సూ, తినే ఉప్పూ కారమూ ఆడదానిని ఉద్రేకానికి దూరంగా వుంచగలదా? స్వభావసిద్ధమైన ధర్మానికి విరుద్ధంగా ఊహ చేయడం అపమార్గాన్ని ప్రోత్సహించడంకాదా? అయినా ఆ వయస్సు ఆడదానికి తగిన మగవాడు, అందులో మొదటి పెళ్లివాడు, కావడం సాధ్యం కాదుకదా!

లేత వయస్సులో ఆడదీ, మగవాడూ, తమది అనుకున్న గృహంలో వుంటే ఒకరి అభిరుచులు, మరొకరికి తెలుసుకొని వాని కనుగుణంగా ప్రవర్తించడానికి వీలవుతుంది. అందుచేతనే పెళ్లి కాలం మించిపోకూడదని పెద్దలు తాపత్రయపడడం, ఒకళ్లను ఒకళ్లు స్త్రీ పురుషులు అర్థం చేసుకోవాలని, సంభాషణలు, నాటికల్లో వ్రాయడమేకాని, అర్థం చేసుకోవడానికి ఏది దోహదం చేస్తుందో, ఎవ్వరూ ఆలోచించరు. సుమారు ముప్ఫయ్ అయిదు సంవత్సరాల ఆడదీ, సుమారు నలభై సంవత్సరాల మగవాడూ పెళ్లి చేసుకున్నారంటే, యిద్దరికీ అప్పటికి వ్యక్తిత్వాలు బాగా పెరిగివుంటాయి కనుక ఎక్కడోకాని, ఒకే రకమయిన ఆలోచన చేయడం కష్టం. దానిని పెళ్లి అనడంకంటె, ఒక స్నేహితుడు, స్నేహితురాలు ఒక గృహంలో వుండడానికి చేసుకున్న ఏర్పాటు అనడం మంచిది. రాబోయే వార్ధక్య కాలానికి చేసుకున్న ఆ ఏర్పాటులో యౌవనచరమ భాగంలో చేసే సంసారం కూడా ఒక భాగమయితే కావచ్చు.

చివరి భాగంలో పుట్టిన సంతానం, తల్లిదండ్రుల కెంతవరకు ఉపకరిస్తుందో చెప్పడం కష్టం. వాళ్లు పెద్దవాళ్లయేసరికి తల్లిదండ్రులు జీవించి వుండకపోవచ్చు. వీళ్లకి వార్ధక్యం సమీపిస్తున్నకొద్దీ పిల్లలు వీళ్లని లక్ష్యపెట్టకపోవచ్చు. వయసు ప్రొద్దువాలుతుంటే పుట్టిన పిల్లలు కాబట్టి వుదుబోతుపిందలల్లే పుట్టినా పుట్టవచ్చు. ఏ విధంగా చూసినా ఈమె సలహా సరిగా లేదు. ఈ సలహాలో ముఖ్యమైన దోషం ఏమంటే, జీవితంలో ప్రధానమయినదీ, జీవితమంతా తీర్చిదిద్దేదీ అయిన వివాహం, ఒక పవిత్రమయిన బంధంగా కాక, అవసరార్థం చేసుకున్న చివరి దశ ఏర్పాటుగా కన్పించడమే.

ఇంటికి చేరి, ఆ రాత్రంతా ఆ విషయమే ఆలోచిస్తూ పడుకుంది. తనకు పెళ్లే అయివుంటే, ఈ విధమైన ప్రస్తావనలు తననుగూర్చి చేసేవారు కారని అనుకుంది. ఇలాంటి 'ఉచిత సలహా కేంద్రా'లకు సాధ్యమయినంతవరకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది.

తెల్లవారిన పిదప, భోజనం చేసి, యథాప్రకారం స్కూలుకు వెళ్లింది. తన పీరియడ్‌లో తాను పని చేసుకుని, స్టాఫ్ రూము వంకకు వెళ్లింది. అది ఇంటర్వెల్ కాదు తనకు లీజరు పీరియడ్.

మగది కుక్క

ఆ రూములో తెరతో వున్న స్టాండు ఒకటి వుంది. కొంతమంది దానిలో కూర్చుని టిఫిన్ తీసుకుంటారు. అద్దం చూసుకొని, సరిచేసుకోవలసినవి ముఖంమీద సరిచేసుకొని క్లాసులకు వెడతారు. దాని వెనుక యిద్దరు కూర్చొని గుసగుసలాడుతున్నారు. గదిలో ఎవ్వరూ లేరు.

32

వాళ్ళు యీమె లోపల అడుగు పెట్టిందనే దృష్టిలో లేరు. వారి మాటలు సరోజిని కిల్లా వినిపించినై.

"వాడెవడో గుణదల నుంచి, రెంటా మూటా సైకిలు వేసుకువస్తాట్ట! వాడెవడని యెవరయినా అడిగితే చుట్టమంటుందిట! మనిషి మాత్రం మాంచి జబర్దస్తీగా వుంటాడుట! యెల్లాంటి చుట్టమో ఆ సరోజనమ్మకే తెలియాలి!"

"ఇంకేం! అల్లా చెప్పు! అర్థమయిపోయింది సరోజిని నోట్లో వేలు పెడితే కొఱకలేనంత అమాయకురాలేమీ కాదు, నంగనాచి అయినా యెంతకాలమని మొగుడు లేకుండా ఆగగలదు చెప్పు!



సంపాదం చేస్తూవున్న మనకే మొగుడు మూన్నాళ్ళు ఊళ్ళో లేకపోతే తోచిచావదే!"

"ఆడకు, మగకూ, గర్భనిరోధక సాధనాలు, వారొక ఉద్దేశంతో అమ్ముతుంటే, వాడుకునేవాళ్ళు, వాళ్ళకు వీలయినవిధంగా వాడుకుంటున్నారు. కడుపూ గడ్డలూ వస్తుందనే భయంకూడా లేకుండాపోయింది. రంకు సాగితే పెళ్ళెందుకు? అయినా దాన్ని అడిగేదెవరు?"

"సంఘ భయం, పాప భయం, యీ రెండూ లేకపోయిన తర్వాత, ఆడదానినేమిటి, మగవాడినేమిటి, పట్టడం కష్టం!"

"నిజం చెప్పావు! నూతేళ్ళు బ్రదుకు!"

"ఒక్క పొట్ట! బోలెడు జీతం! సంపాదించిన డబ్బు ఏం చేస్తుంది? క్రొత్తనమూనా చీర వస్తే కొనెయ్యాలిసిందే! క్రొత్త పత్రికలు సైజువారీగా వాళ్ళ యింట్లో వుంటాయిట! వచ్చిన సినీమాలల్లా చూడవలసిందే!"

"ఏం చేస్తుంది పాపం! ఏదో ఒకటి చెయ్యాలిగా! పడుచుతనం పరవళ్ళు త్రొక్కుతోందాయె! ఉప్పూ, కారం తినే మనిషికాని చప్పిడి పిండి తినే మనిషి కాదుకదా! శరీరం అనేది జీవంగల పదార్థంకాని, రోలూ రోకలీ మోస్తరుగా ఒకచోట పడవేస్తే అల్లా పడివుండేది కాదుకదా!"

"దీని ప్రక్క ఆ సురేఖ యెందుకు చేరిందంటావ్."

"అదే అంతుపట్టడంలేదు."

"ఎప్పుడూ వాళ్ళింట్లో రేడియోలో సినీ పాటలు మ్రోగవలసిందే! అందులో కొన్ని పాటలు ఎంత బట్టబయలుగా వుంటాయి! రేడియో కట్టేయున్నా కట్టేయదుట! ప్రక్క ఇంటివాళ్ళు చెప్పారు."

"ఇంకేం! రేడియోలో శబ్దం! సినీమాలో దృశ్యం! యీ రెండూ దానిని దానిగా వుంచడం లేదన్నమాట! అందుకే ఆ గుణదలవాడు!"

సరోజినికి చేతిలో పుస్తకాలు వాళ్ళ ముఖాన కొడదామా అన్నంత కోపం వచ్చి, తమాయించుకుంది. ఎందుకల్లా చేశావని యెవరయినా అడిగితే, వాళ్ళ ప్రసంగం బయటపెడితే తనకే అప్రతిష్ఠ కదా! పల్లెటూళ్ళలో అమ్మలక్కలు, 'ఆశమ్మా అంటే ఓశమ్మా' అని వాళ్ళనుగూర్చి వీళ్ళనూ గూర్చీ, బుగ్గలు నొక్కుకుంటూ కబుర్లు చెప్పుకుంటారని విన్నది. అల్లాంటి సరుకు బస్తీలో కూడా వుంటుందని గ్రహించింది. ఏ పాపమెరుగని, తన బావమీద వీళ్ళు అభాండాలు వేస్తుంటే చాలా బాధపడింది. కొద్దిగా దగ్గింది. తర్వాత మిగతా టీచర్లుకూడా రావడం ప్రారంభించారు. పెళ్ళి చేసుకుంటేనేకాని వీళ్ళ నోళ్లకు తాళం పడదనుకుంది.

ఆరోజు తీరిక సమయంలో చదువుకోవడానికి ఒక ఆంగ్ల నవల తెచ్చుకుంది. క్రిందటిరోజున వృద్ధ కన్య ఉపన్యాసంవల్ల వికలమయిన మనస్సునకిది ఊరట చేకూరుస్తుందనుకుంది. లీజరు పీరియడ్‌లో మరీ ఘోరమైన సంభాషణ వినవలసి వచ్చింది. లీజరయిన తర్వాత మరొక క్లాసుకు పాఠకోసం వెడుతూవుంటే, చేతిలో ఆ నవల తళతళలాడుతూవుంటే, ఒక ఉపాధ్యాయుడు చూశాడు. 'నవలా చేతిలో నవల' అని అనుకొని, తనకు వచ్చిన 'ఐడియా'కు తానే సంతోషించాడు. ఆమె దగ్గరకు వెళ్ళాడు.

"ఎన్నాళ్ళనుంచో, యీ నవల చదవాలనుకుంటున్నాను. సరోజినీదేవిగారూ! చదవడం మాత్రం పడలేదు. అసలు నాకు దొరకనేలేదు. ఒక్కమాటిస్తారా? రేపు, రేపంటే రేపే, చదివి మీకిచ్చేస్తాను చదవడానికి నాకు ఒక్క రాత్రి చాలు!"

"నేను చదవడం ప్రారంభించానండి."

"చూడండి! మీరల్లా అనకూడదు. అల్లా మీరంటే నా మనస్సు యెల్లాగో వుంటుంది. బాధపడతాను! ఆ పుస్తకం మీది. అంటే దానికి మీరు హక్కుదారులు. మీ పుస్తకం మీరెప్పుడయినా చదువుకోగలరు. అప్పుడు కాస్త, అప్పుడు కాస్త, చదువుకున్నా మిమ్మల్ని అడిగేవారుండరు. సొంతదారుకు యెప్పుడూ ఆ సౌకర్యం వుంటుంది.

ఇప్పుడు నా సంగతి చూడండి! మీరు ఆ గ్రంధరాజాన్ని హృదయంమీద హత్తుకొని, అల్లా పట్టుకువెడుతూవుంటే, దానిమీద నా కళ్ళు పడ్డయి. చదవాలనే కాంక్ష కలిగింది. బలవత్తరమైన కాంక్ష! మీరు ఏమని అనుకుంటారో అనికూడా అనుకోకుండా, మీతో పెద్ద పరిచయం లేకపోయినా, 'ఇవ్వండి' అని అడిగేశాను. ఎందు కడిగానంటారు? మీరు యిస్తారని ఆశతో, నమ్మకంతో అడిగాను. ఇవాళ మీరివ్వలేదనుకోండి. ఆశాభంగం కలుగుతుంది. ఇవాళ యివ్వకుండా, రేపు మీరే నన్ను పిలచి చదవండి అని చెప్పి యిచ్చారనుకోండి. అప్పుడు నేను చదివే స్థితిలో వుండకపోవచ్చు. అందుచేత 'ప్లీజ్'—" అని దారికడ్డంగా నిలబడి, దీనంగా ముఖంపెట్టాడు.

ఈ అసహ్యకరమైన ప్రవర్తనను చూసింది. సరోజినికి ఒళ్ళు మండింది. అతడు దారికడ్డంగా నిలబడడం, మిగతా క్లాసులకు పోయే ఆడా, మగా, టీచర్లు చూస్తూవుండడం గమనించింది. ఎక్కువ పరిచయంలేదని అంగీకరిస్తూనే, ఎంతో పరిచయం వున్న వ్యక్తిలా అడగడం ఆమె కాశ్చర్యం కలిగించింది. కొందరు మగవాళ్ళు, మంచీ మర్యాదా, పాటించకుండా, గొడ్లమోస్తరుగా వ్యవహరిస్తారనుకుంది. ఈ గొడ్డును ఎల్లా వదలించుకోవాలో ఆమెకు తోచలేదు. రెండడుగులు ముందుకు వేసింది. వాడు మళ్ళీ అడ్డం తగిలాడు. పట్టి గొడ్డువలె కాక పోట్లగొడ్డువలె ఆమె కళ్లకు కన్పించాడు. వాడు వదలడనే నిర్ణయానికి వచ్చింది.

పంతులమ్మల రహస్య సంభాషణం వినడంవల్ల మనస్సు క్షోభించివుంది. ఇప్పుడు పీడొకడు దాపురించి మనస్సుకు క్షోభ కల్గిస్తున్నాడు. హెడ్‌మాస్టరుకు రిపోర్టు చేస్తే, అందరికీ 'సిల్లీ'గా కన్పిస్తుంది. వాడు బ్రహ్మచారి అని వినివుంది. మొరటుగా వ్యవహరించడం కన్పిస్తూనే వుంది. అక్కడ ఎక్కువసేపు నిలబడడం ఆమెకు యిష్టంలేక, పుస్తకం యిచ్చేసి, క్లాసుకు వెళ్ళిపోయింది. ఘనవిజయం సాధించినట్లుగా వాడు చరచరా నడచి వెళ్ళిపోయాడు.

మరు రోజు వాడు ఆడవాళ్ల స్టాఫ్ రూముకు వచ్చి, అందరూ చూస్తూవుండగా, తామిద్దరికీ ఎంతో పరిచయం వున్నట్లుగా పిల్చి, ఆ పుస్తకాన్ని యిచ్చేశాడు. సరోజిని తీసుకుని మాట్లాడకుండా ఊరుకుంది. ఆమె అదృష్టంకొద్దీ, ఆ పుస్తకాన్ని చూస్తామని సహోపాధ్యాయిను లడుగలేదు. గంట అయిన తరువాత బయటికి వస్తూ, పుస్తకం సరిగా వుందో లేదో అని తిరుగవేసింది. అందులో ఒక చీటీ వుంది. "ప్రేయసీ! నువ్వు నన్ను ఎప్పుడు కృతార్థుణ్ణి చేస్తావ్" అని వ్రాసిన చీటీ అది. క్రిందటి రోజున జరిగినదే, మనస్సు చీకాకు పరుస్తూవుంటే, గోరుచుట్టుపై రోకటిపోటుగా, ఇది క్రొత్త సమస్య అయింది. అతని వెకిలితనానికీ, దుష్టత్వానికీ అసహ్యించుకొని కాండ్రించి క్రింద ఉమ్మి వేసింది

ఇంటికి వచ్చిన అరగంట తర్వాత ఆ బ్రహ్మచారి సరోజిని యింటికి వచ్చాడు. వాడు క్రొత్తగా వుద్యోగంలో చేరిన బ్రహ్మచారి. జవాబుదారీ తెలిసిన వాడుగా కనబడలేదు. అతనిని చూస్తేనే, సరోజినికి శరీరంమీద గొంగళీ పురుగులు పాకినట్లుగా వుంది.

"ఏమండీ! ఇంటికి వచ్చారేం?"

"ఏమీ లేదు. ఆ నవల బాగున్నది. ఇంకొక నవల ఎవరిదైనా యిస్తారేమో అని వచ్చాను. తెలుగు నవల అయినాసరే! స్త్రీ వ్రాసినదయినాసరే!" అని ఆమె ముఖంలో కవళికలు పరీక్షిస్తున్నాడు. సరోజిని దానిని గమనించి గంభీరంగా, పుస్తకంలో చీటీ తీసి బల్లమీద పడవేసింది. అతడు నిలబడేవున్నాడు. ఆమె అతనిని కూర్చోమనికూడా అనలేదు. చీటీమీద అక్షరాలు అతనికి స్పష్టంగా కన్పిస్తున్నయ్. దానిని చూసి అతడు ఎంత నిబ్బరంగా వుండాలని అనుకున్నా కళ్లలో బెదురు కన్పిస్తూనేవుంది. సరోజిని కొంతసేపు మాట్లాడలేదు.

"అరే! ఇదేమిటి?" అన్నాడు బ్రహ్మచారి టీచరు.

"మీరు పెద్దమనుష్యులేమో అనుకున్నాను. నవల కోసం దారికడ్డం తగిలినప్పుడు కొంత కాదేమో అనిపించింది. ఈ కోతి పనితో పూర్తిగా కాదని తేలింది.

దయయుంచి మా యింటి కెప్పుడూ రాకండి. స్కూలులో నన్నెప్పుడూ పలుకరించకండి. వెకిలిగా దారికడ్డం నిలబడకండి. నా నీడకయినాసరే, మీరు దూరంగా లేకపోయారో, విషయం చాలా దూరం వెడుతుంది. తర్వాత విచారించి ప్రయోజనంలేదు."

ఆ టీచరు వణకిపోయాడు.

"నాకేమీ తెలియదండీ ఈ చీటీ విషయం" అన్నాడు.

"అసలీ దస్తూరీ నాదికాదండీ' అన్నాడుమళ్ళీ!

"అల్లాగా!"

"కావలిస్తే వ్రాసి చూపిస్తాను. నిస్సందేహంగా నాది కాదు."

సరోజిని అతనివంక తీక్షణంగా చూసింది. ఆలోచనలో కూడా పడింది. వెంటనే ఆ బల్లమీదనే వున్న తెల్లకాగితం తీసుకుని, అవే అక్షరాలు తన దస్తూరీతో వ్రాసి చూపించాడు.

"చూడండి యిప్పుడు. దీనికీ దానికీ పోలిక వుందా? అది నా దస్తూరీ కాదు."

సరోజిని రెంటినీ పోల్చి చూసింది. మొదటి

చీటీలో దస్తూరీ అతనిదిగా కన్పించలేదు. కావాలని అక్షరాలు మార్చి వ్రాసి వుండవచ్చును. కాని ఒక్క అక్షరం కూడా పోలిక కన్పడడంలేదు. అతని దస్తూరీ కాని కాగితం చింపివేసింది.

తాను యిప్పుడు వ్రాసి యిచ్చినది సరోజిని దగ్గర వుంచుకున్నందు కతడు వణకిపోతున్నాడు. తాను యింటికి వచ్చి క్రొత్త చిక్కులో పడ్డందుకు విచారిస్తున్నాడు.

"అయితే ఎవరిచేత వ్రాయించారు" అని గద్దించి అడిగింది సరోజిని.

ప్రక్క వాటావాళ్లు వింటారని అంతగా గొంతు పెంచలేదు. కాని పదోచ్చారణలో తీవ్రత మాత్రం వుంది.

"బాబోయ్! ఎవరిచేతనూ వ్రాయించలేదండీ! దానివలన నాకు కలిగే ప్రయోజనం ఏముంటుం దండీ! పుస్తకం మీరిచ్చారని చెప్పి స్టాఫ్ రూములో బల్లమీద పెట్టాను. నేను బయటకు కొద్ది నిమిషాలు వెళ్లినప్పుడు ఎవరో కొంటెతనానికి పెట్టి వుంటారు, ఈ చీటీ. ఇన్నాళ్లనుండి నే నెల్లాంటి వాడనో మీకు తెలియదా అండీ!"

"అసలు మీ రెవరో కూడా నాకు తెలియదు."

"అసలు నేను ఈ స్కూలులో టీచరునని కూడా తెలియదా అండీ! రోజూ మిమ్మల్ని నేనూ, నన్ను మీరు చూస్తూనేవున్నారు కదండీ!"

"షటప్! మీరు ద్వంద్వార్థాలు వచ్చే మాటలు మానివేయడం మీకే ఆరోగ్యకరం. దారికడ్డంగా నిలబడి పుస్తకం అడిగిన రోజునకూడా యిల్లాగే మాట్లాడరు. ఆ విధంగా ఆడవాళ్లతో మాట్లాడడం మీకు సరదా అల్లేవుంది."

"అంతేనండి."

"అంతే అయితే మీ వుద్యోగమే వుండదు. నాకు మీరు ఈ స్కూల్లో టీచరని మాత్రమే తెలుసు. అంతకంటె తెలియదు. ఇప్పుడు నా చేతిలో వున్న చీటీ చూపించదగినవాళ్లకి చూపిస్తే, మీరు ఏ స్కూలులోనూ టీచరని ఎవరికీ తెలియవలసిన అవసరం వుండదు." అతడు అమాంతంగా సరోజిని పాదాలమీద పడ్డాడు సరోజిని ఖంగారుపడి పాదాలు వెనుకకు లాగేసుకుంది. కొంత జాలికూడా కలిగింది.

"లేవండి"

"మీరు ఆ చీటీ హెడ్‌మాస్టరుకు ఇయ్యనని అభయహస్తం యిస్తేకాని లేవను."

"లేవండి". లేచాడు.

"వెళ్లండి" కదలలేదు. కంటివెంట నీరు కారుతోంది.

"నిజం యిప్పుడయినా చెప్పండి. మీరు ఈ చీటీని యింకొకరిచేత వ్రాయించి నా పుస్తకంలో పెట్టారు."

"నిజమేనండి" అన్నాడు గద్గద స్వరంతో.

తిరిగి కాళ్లమీద పడాలని ప్రయత్నించాడు. సరోజిని యింట్లోకి వెళ్లిపోయింది. అతడు అక్కడే నిలబడ్డాడు. చీటీ లోపల పెట్టి తిరిగి బయటకు వచ్చింది.

"నన్ను క్షమించరా."

"క్షమించాను. ఇకముందు ఏ ఆడదానికీ యిల్లా వ్రాయక బుద్ధిగా బ్రదుకండి. వాళ్ల

మ గ ది క్కు

జీవితాలతో జూదమాడకండి. పెళ్లి అయినవాళ్లని యిల్లాంటి చీట్లు మగడు వదలివేస్తాడు. భార్య మీద విశ్వాసం వుంటే మిమ్మల్ని వచ్చి మర్దిస్తాడు."

"ఎవ్వరి జోలికీ పోనండి. ఏదో బ్రహ్మచారిని కదండి. చాపల్యంచేత ఏడిచానండి."

"ఏడిచినట్లే వుంది."

"అసలు ఈ డిపార్టుమెంటే నాకు క్రొత్తండి. చీటీ చింపేయరా అండీ, ప్లీజ్!"

"చింపివేయకపోతే మళ్లీ కాళ్లమీద పడతారా? కాళ్లమీద పడితే మాత్రం అసలు నేను వూరుకోను. తప్పక రిపోర్టు చేస్తాను. మగ పుటక పుట్టి, వెధవ పనులు చేసి. ఆడదాని కాళ్లమీద పడడానికి సిగ్గు లేదూ?"

"కాని సమయంలో అంతకంటే ఏమి చేస్తామండి."

"నీతో ప్రసంగం నాకు అనవసరం. నీవు యికముందు నా వంకకే చూడకూడదు. మాట్లాడ కూడదని ప్రత్యేకించి చెప్పవలసిన అవసరం లేదు."

"చిత్తం".

"అల్లా తృప్తికరంగా నీ కాండక్టు వున్నదన్న విశ్వాసం నాకు కలిగితే, తిరిగి ఈ తారీఖున సంవత్సరానికి, నిన్ను మా యింటికి పిలిచి, కాఫీ యిచ్చి, ఈ చీటీ నీ ఎదుట చింపివేస్తాను."

బాలాఖానితో పక్కదారింపని
పాడుచేయకండి! అదే క్రమశిక్షణ

"సరేనండి! మీరే చూస్తారుగా! మిమ్మల్ని నమ్మి వెళ్లిపోతున్నాను."

ఆలోచిస్తూ కూర్చుంది. సురేఖ లేనప్పుడు ఎన్ని సంఘటనలు యిట్టే జరిగిపోతున్నాయి! తన దస్తూరీ కాదనడానికి తిరిగి చీటీ వ్రాసి యిచ్చి చిక్కుకున్నాడు కాని, లేకపోతే యితడు దొరకివుండే వాడు కాదు. ఎవరితోనైనా చెప్పుకోవడానికి వీలు లేదు. చెప్పుకుంటే, నీకూ వాడికీ ఏ సంబంధమూ లేకపోతే, వాడు సాహసించి పుస్తకం ఎల్లా అడిగాడు? నువ్వు ఎల్లా యిచ్చావు? అసలు నీ యింటి గడప వాడు ఎల్లా త్రొక్కగలిగాడు?" వంటి ప్రశ్నలు వచ్చేవి. అరిటాకు వెళ్లి ముల్లుమీద పడినా, ముల్లు వచ్చి అరిటాకుమీద పడినా నష్టపడేది అరిటాకే. ఆడదాని బ్రదుకు అరిటాకువంటిది. కడుపులో మాట చెప్పుకునే దిక్కు లేదు. చెప్పుకుంటే దూది కంటె తేలిక కావడమే.

ఇలాంటి సందర్భాలలో బావతో చెప్పుకుంటే? బావ ఊరుకునే మనిషి కాదు. పలుకుబడి వున్న వాడు. స్కూలంతా రభస చేస్తాడు. వీలయితే ఆ టీచరును స్కూలు గేటు దాటిన తర్వాత కొడతాడు దాని పరిణామాలు ఎల్లా వుంటవో తెలియదు. పంతులమ్మలు బావమీద అభాండం వేశారు. అతడు వస్తే వాళ్లతో వేగడం కష్టం. అసలు ఆడదానికి 'మగదిక్కు' అంటూవుంటే, మిగతావాళ్లు 'అంద్రెబ్బ'గా పెచ్చు పెరగరు. మగదిక్కు కావాలంటే పెళ్లి చేసుకోవలసిందే. పెళ్లి అనేది ఎన్ని రోగాలకో విరుగుడు ఔషధం. వంట చేయకు మగవాడు కంచెవంటివాడు. ఆ రక్షణ గొప్పది. కథ సుఖాంతమయి మనశ్శాంతి కలిగింది అని అనుకుంది.

ఇంతలో మనిషికి తొట్రుబాటు కలిగింది దిగాలుపడి వాకిట్లో నిలబడింది. దైవికంగా సూర్యం యోగక్షేమాలు తెలుసుకోవడానికి వచ్చాడు

'బావా!" అన్నది సిగ్గుతో

"ఏమిటి!" అన్నాడు.

"ఇదివరలో నాన్న వండి పెట్టేవాడు. తర్వాత మీ అమ్మ. తర్వాత సురేఖ. ఎప్పుడయినా ప్రక్క వాటావాళ్లు, వాళ్లకి పురుడు వచ్చింది. హోటలుకు పోవడం అలవాటు లేదు. ఇంట్లో కలపడం అలవాటు లేదు. ఇందుదు స్త్రీలకు కూడా వంచిన బ్రహ్మ హత్యాపాతకం అని అంటారు కదా! విధిలేక స్కూలులో కలుపుతున్నది చాలక ఇంట్లోకూడా ఎందుకు కలపాలి?"

"సరోజినీ! కాస్త అన్నం ఉడకేసి పెట్టడంలో పెద్ద కష్టమేముంది?" అని గబగబా లోపలకు వెళ్లి, స్నానం చేసి, బైట గదిలోనుండి ఏ వస్తువు ఎక్కడ ఉందో సరోజిని చెబుతూఉంటే, వంట చేశాడు సూర్యం. సూర్యం ఇంటికి రాగానే సరోజినికి కొండంత బలం వచ్చినట్లయింది. అన్నం తిన్న తర్వాత ప్రాణం కుదుటపడింది. సూర్యం కూడా భోజనం చేసి సైకిలుమీద గుణదలకు ప్రయాణమయాడు.

"పోనీ! ఇంట్లోనే పడుకోరాదా బావా! ప్రొద్దుపోయి ఏమి వెడతావు?"

"నిమిషంలో వెళ్లిపోతాను సరోజినీ! తూనీగల్లే వెడతాను. ఇంటికి వెళ్లడమంటే ఇంకా ఎక్కువ హుషారుగా సైకిలు త్రొక్కాలని అనిపిస్తుంది. నాకు మా ఇంట్లో తప్ప పరాయిచోట నిద్ర పట్టదు. మా యింట్లో కూడా, రోజూ ఏ స్థానంలో పడుకుంటానో, అదే స్థానంలో పడుకుంటేనే నిద్ర పడుతుంది. ఒకానొక మనిషికి ఒకానొక ప్రదేశంతో కూడా ఒక అనుబంధం ఉంటుంది కాబోలు!" అని వెళ్లిపోయాడు.

"బావ చాలా విచిత్రమైన మనిషి" అనుకుంది సరోజిని.

"తెల్లవారి నిద్ర లేచేటప్పటికి సురేఖ ప్రత్యక్షమయింది.

"ఎప్పుడొచ్చావు అక్కా!" అని అడిగింది సరోజిని

తెల్లవారకట్ట వచ్చాను. నీకు నిద్ర మెలకువ రాలేదు. మా ప్రక్క వాటావాళ్లు గేటు తీశారు."

"రాత్రి నాకు ఒక విధంగా గాఢ నిద్రే పట్టిందన్నమాట!" అనుకుంది

"నిన్న రాత్రి బావ వంటచేసి పెట్టాడు; పాపం! వచ్చావుగా! మిగిలిన రోజులు నీకు తప్పదు పాపం!" అన్నది సరోజిని.

"మామూలే కదా!" అని నవ్వింది సురేఖ.

సరోజిని, రూములో సంభాషణలుకాని, వృద్ధ కన్య ఉపన్యాసం కాని, బ్రహ్మచారి వికటచేష్టలు కాని, సురేఖకు వెంటనే చెప్పి మధుర స్మృతులతో వచ్చిన ఆమె మనస్సు వికలం చేయదలచలేదు.

[ఇంకా వుంది]

మే 15 నుంచి యస్.వి.యస్. చిత్రం

యస్. వి. యస్. అధినేత శ్రీ మిద్దె జగన్నాధరావు, అదే బ్యానరుపై ఇప్పటికి ఆరు చిత్రాలు నిర్మించారు. మంచి చిత్రాల నిర్మాతగా పేరు గడించారు. వారి పిదపకూడా తండ్రి అడుగు జాడల్లోనే నడవాలనుకున్నారు వారి తనయులు. ఆలస్యంగానైనా, ఆకర్షించే చిత్రం తీయాలను కున్నారు. అందుకే కొంతకాలం ఆగారు. ఇప్పుడు దాసరి నారాయణరావుగార్ని తమ ఏడవ చిత్రానికి దర్శకుడిగా ఎంపిక చేశారు.

ఫిబ్రవరిలో జరిగిన్న రెండు పాటల రికార్డింగ్‌తో ఈ చిత్రం శ్రీకారం చుట్టుకుంది. మే 15 నుంచి షూటింగ్ ప్రారంభమవుతుంది. జూన్ 15 కంతా చిత్రం పూర్తవుతుంది.

సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, మోహన్‌బాబు ప్రభృతులు ముఖ్య పాత్రలను పోషిస్తున్న ఈ చిత్రానికి రమేష్‌నాయుడు (సంగీతం), భాస్కరరాజు (కళ), బాలు (కూర్పు) సాంకేతిక సారధ్యం వహిస్తున్నారు. దాసరి నారాయణరావు స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం సమకూరుస్తున్న ఈ చిత్రానికి యం. చంద్రకుమార్, యం. విజయకుమార్, యం. జీవన్ కుమార్, యం. రమణకుమార్ నిర్మాతలు.

❃ సినిమా విశేషాలు ❃

కొత్త సంవత్సరంలో పాతకోరిక — దాసరి నారాయణరావు

"ఏవండీ మీరెక్కువగా మీ సినిమాల్లో కొత్త వాళ్లని పెడ్తారు, పాతవాళ్లంటే పడదా ?"

"పాతవాళ్ళ మీద పోటీగా' కొత్తవాళ్ళని పెడతారా ?

ఇలాంటి ప్రశ్నలు నన్ను చాలామంది వేయడం ప్రారంభించారు అసలు ఎవరుకొత్త ? ఎవరుపాత ?



'జన్మ జన్మల బంధం'లో వాణిశ్రీ

నేటి పాతవారు ఒకనాటి కొత్తవారేగా ? అసలు పాతకొత్త ఎక్కడుంది — ఒక సినిమాలో కనిపించి గుర్తుపడితే పాతేగా !

ఇక్కడ నాదొక 'చిన్నప్రశ్న ?

అసలు పరిశ్రమకు కొత్తవాళ్ళ అవసరం వుందా ? లేదా ?

ఈ పరిశ్రమకేకాదు ఏ పరిశ్రమకయినా అవసరం ఉంది.

ఆ సంగతి నేను చెప్పడం కాదు అనుభవజ్ఞులు అయిన ఎందరో పెద్దలు చెప్పారు, ఎందరో కొత్త వాళ్ళను పరిశ్రమకు తెచ్చారు. పరిశ్రమకు కొత్తవారు, కొత్తదనం కావాలని, పరిశ్రమలోని చిన్నవారు దగ్గర్నుంచి పెద్దవారి వరకూ అంటున్నదే ! అంటే పరిశ్రమకు కొత్త అవసరం చాలా ఉంది అన్నది పాతవారు కొత్తవారు ఒప్పుకుంటున్న ఏకైక నిజం.

నాతో ప్రారంభమా ? కానేకాదు !

సినిమాలో నేను ఎక్కువగా కొత్తవాళ్లనే పెట్టి తీయడం పాతవాళ్లతో పడదనేది కాదు — పోటీ కోసమూ కాదు, అయినా కొత్తవాళ్లతో



'బంగారు బొమ్మలు'లో నాగేశ్వరరావు, మంజుల

సినిమా

సినిమాలు తీయడం నాతోనే ప్రారంభం కాలేదు, పూర్వం నుంచి ప్రతి చిత్రంలోనూ చిత్రానికొకరి చొప్పున కొత్తవారు వస్తూనే ఉన్నారు.


'మనదేశం' చిత్రం ద్వారా శ్రీ యన్. టి. రామారావుగారు, 'సీతారామ జననం' చిత్రం ద్వారా శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారు, 'వరవిక్రయం' చిత్రం ద్వారా శ్రీమతి భానుమతిగారు, శ్రీ యస్. వి. రంగారావుగారు, ప్రియురాలు చిత్రం ద్వారా శ్రీ జగ్గయ్యగారు, 'ప్రతిజ్ఞ' చిత్రం ద్వారా శ్రీ కాంతారావు, శ్రీ రాజనాలగార్లు, మా యింటి మహాలక్ష్మి' చిత్రం ద్వారా శ్రీ హరనాథ్ గారు, 'ఎత్తుకు పై ఎత్తు' చిత్రం ద్వారా శ్రీ బాలయ్యగారు, 'భక్తశబరి' చిత్రం ద్వారా శ్రీ శోభన్‌బాబు, 'తేనెమనసులు' చిత్రం ద్వారా శ్రీ కృష్ణ, 'చిలకాగోరింక' చిత్రం ద్వారా శ్రీ కృష్ణంరాజు, 'నిత్యకళ్యాణం — పచ్చతోరణం' చిత్రం ద్వారా శ్రీ చలం, శ్రీ రామకృష్ణగార్లు, 'సంసారం' చిత్రం ద్వారా శ్రీమతి సావిత్రిగారు, 'పుట్టిల్లు' చిత్రం ద్వారా శ్రీమతి జమునగారు, 'రంగుల రాట్నం' చిత్రం ద్వారా శ్రీ చంద్ర మోహన్‌గారు

శ్రీ ఆదుర్తి సుబ్బారావుగారు నిర్మించిన, 'తేనెమనసులు' చిత్రం తెలుగు చలనచిత్ర చరిత్రలో ఒక నూతనధ్యాయాన్ని సృష్టించింది. అందరూ కొత్తవారితో నిర్మించిన మొదటి తెలుగు చిత్రంగా ఒక సంచలనాన్ని లేవదీసింది. నిజమే అది ఒక చరిత్రాత్మకమైన మలుపు. అప్పుడు పెద్ద తారలు, పెద్ద సినిమాలు మాత్రమే విరివిగా వస్తున్న రోజులు. ఆ నాడు ఆ చిత్రం నిర్మించబడి, కథా బలం సాంకేతిక విలువలు ఉంటే చిత్రం ఎవరితో తీసినా విజయవంతం అవుతుంది అని ఋజువు చేసింది. ఇలాంటి సాహసం మనం ఎందుకు చేయ కూడదని చాలామంది మనసుల్లో ఒక కొత్త కోరిక పుట్టింది. ఉత్సాహవంతులయిన కొత్తవారికి ఆ చిత్రం కొత్త ఆశలు చూపించింది. దాన్ని ఆసరాగా తీసుకొని కొన్ని కుక్కగొడుగు సంస్థలు పుట్టి కొత్తవాళ్ళు కావాలని ప్రకటించి ఉత్సాహ వంతులయిన కొత్తవాళ్లని మోసంచేసి వాళ్లదగ్గర నుండి డబ్బు లాగడానికి ప్రయత్నించారు — చాలా మంది ఆడపిల్లలను కూడా మోసం చేశారు. తద్వారా కొత్తవాళ్లలో ఉప్పెనలా లేచిన ఉత్సాహం రానురాను నీళ్ళు కారిపోయింది.

ఋజువైన నిజం

నవశక్తి ప్రొడక్షన్స్ గంగాధరరావు తలపెట్టిన 'నీడలేని ఆడది' చిత్రం కొత్తవారికి కొత్త ఊపిరి నిచ్చింది. మళ్లీ కథాబలం, సాంకేతిక విలువలు చిత్ర విజయానికి ముఖ్య కారణమని ఆ చిత్రం ఋజువు చేసింది. తర్వాత చిత్రాలలో రాను రాను చిన్న చిన్న మార్పులు రావడం ప్రారంభించాయి. హై బడ్జెట్టు, పెద్ద తారలు, చిన్న తారలు అన్నది ఏర్పడింది.

దాసరి . . . .



కొన్ని కొన్ని సమయాల్లో పెద్ద బడ్జెట్టు, పెద్ద తారాగణంతో తీసిన చిత్రాలను మించి చిన్న తారల చిత్రాలు విజయవంత మయ్యాయి. పంపిణీ దారుల నుంచి కూడా కొత్తవారికి ప్రోత్సాహం లభించింది. ఆ ప్రోత్సాహంతోనే శ్రీ రామతారకం, భాస్కరరావు, మావుళ్లయ్య, దిడ్డి శ్రీహరిరావు గార్లతో నేను 'స్వర్గం—నరకం' చిత్రం నిర్మించాను. ఈ చిత్రం కూడా మరో కొత్త చరిత్ర సృష్టించింది. దాంతో కొత్త పాతా కాదు ముఖ్యం కథ ముఖ్యమనేది ఒప్పుకొనే స్థితికి నేటి పరిశ్రమ వచ్చింద —

అంతులేని పరిశ్రమ !

అందరూ పెద్ద చిత్రాలు తియ్యలేరు, పెద్ద తారలతో కొందరు, చిన్న తారలతో కొందరు చిత్రాలు నిర్మిస్తున్నారు. పరిశ్రమ పది కాలాలపాటు వుండాలంటే, పెద్ద తారలతో చిత్రాలు కావాలి. చిన్న తారల చిత్రాలు కావాలి. అప్పుడప్పుడు మార్పిడి కోసం కొత్త తారల చిత్రాలు కావాలి. కొత్తవాళ్ళు వస్తున్నారంటే పాతవారికి ఈర్ష్య వుండదు. వున్నా అలా వుండకూడదు. కారణం ఇదొక అంతు లేని పరిశ్రమ, నిజంగా ఇప్పుడు ఉన్నవాళ్లతోనే చిత్రాలు తియ్యాలి అని అనుకొంటే, చిత్రాల నిర్మాణం తగ్గాలి, ఇప్పుడు నిర్మించేటన్ని చిత్రాలు నిర్మించాలంటే యిప్పుడు ఉన్నవాళ్ళు చాలరు. కొత్తవాళ్ళు కావాలి. మనం గట్టిగా లెక్కపెడితే ఒక్కొక్క పాత్రకు పనికొచ్చేవారు ఒక్కొక్కరే వున్నారు. తప్పితే గట్టిగా వెతికితే 'అల్‌టర్‌నేటివ్' పరిశ్రమలో లేరు—అంటే నటీనటుల కొరత మనకు చాలా ఎక్కువగా వుంది.

ప్రేక్షకులకు వెరైటీ కావాలన్నా, పరిశ్రమలో ఒత్తిడి తగ్గాలన్నా, నటీనటుల నుంచి చక్కని నటన ప్రేక్షకులు చూడగలగాలన్నా, అనుకొన్న పాత్రకి అనుకొన్నట్టుగా చిత్రీకరణ జరగాలన్నా, పరిశ్రమకు కొత్తవారు కావాలి, కొత్తవారంటే నా దృష్టిలో మద్రాసులో, ఉన్నవాళ్ళు కాకుండా ఎక్కడనుంచో రావాలని కాదు ఇక్కడే వుంటూ, అవకాశాలు దొరక్క అటు పాతకీ ఇటు కొత్తకీ మధ్య నలుగుతున్నవాళ్లుకూడా నా దృష్టిలో కొత్తవాళ్లే -

ఈ మధ్య అక్కడక్కడ కొంత మంది పెద్ద నటులు ''కొత్త తారలారా రండి'' మా ఒత్తిడి తగ్గించండి అంటున్నట్టు వినవస్తున్నాయి — వారి ఒత్తిడి తగ్గించడానికయితేనేమి పరిశ్రమకు కొరత తీర్చడానికయితే వెరైటీ కోసమయితేనేమి కావాలి, రావాలి — కొత్త సంవత్సరంలో ఇది నా పాత కోరిక: ★

తక్కువ చిత్రాల్లో
కన్పిస్తున్నా రెందుకని ?

ఈ ప్రశ్నను సూర్యకాంతంగార్ని అడిగాను. కారణంవుంది బాబూ అంటూ యిలా చెప్పిందిఆవిడ:

"ఈమధ్య చాలా చిత్రాలు అవుట్‌డోర్‌లో తయారవుతున్నాయి: అంతేకాకుండా ఏ నెలరోజులో అక్కడే గడపాల్సివస్తుంది. అలా అవుట్‌డోర్‌లో ఒక్కసారిగా అన్ని రోజులు వర్క్ చేయడం నా శక్తికి మించిన పని. మనవల్ల కానపుడు తప్పుకోవడం మంచిదికదా! తీరా ఒప్పుకుని, షూటింగ్ మొదలెట్టే సమయానికి సాకులు చెప్పి ఎగనామం పెట్టేకన్నా, ఆ చెప్పేదేదో ముందే చెప్పి మనవల్ల కష్టం, నష్టం రాకుండా జాగ్రత్త పడడం నా అలవాటు: అందుకే చాలా చిత్రాలను వదులుకుంటున్నాను. అంతకుమించి కారణాలు ఏమీ లేవు: ప్రస్తుతం ఏడు చిత్రాల్లో నటిస్తున్నాను. అంతకు



'గీత—సంగీత'లో ప్రభ, కృష్ణంరాజు

ముందు టాప్ గేర్‌లో వెళ్తున్నాంగదా అనుకుని, ఇప్పుడూ అలా వెళ్లాలనుకుంటే ఎలా! చిత్రాలు వదలుకోవడానికి మరో కారణం కూడా వుంది. ఈ పరిశ్రమను నమ్ముకుని వాలాంటి ఆర్టిస్టు లెందరో బ్రతుకుతున్నారు. అలాంటివారి పొట్టలు గొట్టి, వారి వేషాలు కూడా నేనే వేయాలనుకోవడం అధర్మమే అవుతుంది. మీరు గెస్ట్‌గా కన్పించినా చాలమ్మా. ఈ వేషం మీరు తప్పక చెయ్యాలమ్మా అని కొందరడుగుతున్నా, తప్పుకోలేక తప్పు కుంటున్నాను."

సూర్యకాంతంగారన్న మాటల్లో అర్థం వుంది. అలాగే ఆ కొందరన్నట్టు ఆవిడ తెరపై కన్పిస్తే యిప్పటికీ హాల్లో హాస్యం ప్రతిధ్వనిస్తుం దనేదాంట్లో సత్యం వుంది. ఏది ఏమైనప్పటికీ చిత్రంలో సూర్యకాంతంగారుండడం అస్సెట్టు అస్సెట్టే.



'నవ్వుతూ బ్రతకాలి'లో జయప్రద, సత్యప్రియ

సినిమా

ప్రస్తుతం జయలక్ష్మి ప్రపూర్ణవారి "భలే అల్లుడు" చిత్రంలో, బాలయ్యగారి "ఈనాటి బంధం ఏనాటిదో" చిత్రంలో "ఏడడుగుల అనుబంధం" చిత్రంలో నటిస్తూంది.

సుధామోహన్ నటిస్తున్నవి

1975–76 సంవత్సరంలో మురళీమోహన్, జయచిత్ర ఎక్కువ చిత్రాలలో జంటగా నటించారు. 1977–'78 సంవత్సరంలో మురళీమోహన్‌తో జయసుధ ఎక్కువ చిత్రాలలో నటిస్తున్నది.

సుధామోహన్‌లు కలిసి నటిస్తున్న చిత్రాలు. ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌వారి "అర్ధాంగి". క్రాంతి చిత్రవారి మొదటి చిత్రం. శ్రీ అన్నపూర్ణా సినీ ఎంటర్‌ప్రైజస్‌వారి కొత్త చిత్రం. అన్నపూర్ణా పిక్చర్స్‌వారి ప్రేమలేఖలు. దాసరిగారి "ఓ మనిషి తిరిగి చూడు".

కందుకూరులో గడుసు అమ్మాయి

నెల్లూరులో విజయ విహారం సొనరించిన "గడుసు అమ్మాయి" మార్చిలో మొదటి యిరవై రోజులు కందుకూరును తన యిష్టారాజ్యం చేసుకుంది.

ద్వారకా ఆర్ట్ పిక్చర్స్ అధినేతలు రాఘవేంద్ర రావు, వెంకటేశ్వరరావుగార్లు తమ మొదటి చిత్రాన్ని అనుకున్న టైములో పూర్తిచేసి ప్లానింగ్ వున్న వ్యక్తులనిపించుకున్నారు.

ప్రత్యగాత్మగారి దర్శకత్వంలో అందరినీ ఆకర్షించే చిత్రంగా రూపం దిద్దుకున్న "గడుసు అమ్మాయి" చిత్రం జయసుధకు జయాన్ని, మురళీమోహన్‌కు ఆనందాన్ని, అల్లు రామలింగయ్యకు అఖండ ఖ్యాతిని అర్జించిపెడుతుంది.

సంగీత దర్శకుడు చలపతిరావుగారు సమకూర్చిన జానపద గ్రామీణ బాణీలకు శ్రోతల ఆదరణ లభిస్తుంది.

"గడుసు అమ్మాయి" చిత్రం రాబోయే "నలుపు – తెలుపు" చిత్రాలలో ఘనంగా సత్కరించ బడుతుంది.

రామిరెడ్డి చిత్రం విడుదల ఎప్పుడు?

సృజన కంబైన్స్ బ్యానరుపై యం. గోపాల కృష్ణారెడ్డి, కె. యస్. రామిరెడ్డి దర్శకత్వంలో నిర్మిస్తున్న "తొలిరేయి గడిచింది" చిత్రం విడుదల ఎప్పుడు అంటూ పాఠకులు కొందరు పుత్తరాలు వ్రాస్తున్నారు. ఈ ప్రశ్ననే యిటీవల రామిరెడ్డిని కలిసినపుడు అడిగాను. అందుకు వారిచ్చిన సమాధానం యిలా వుంది. "ఒకే ఒక్క సాంగ్ పిక్చరైజేషన్ తప్ప, తతిమ్మా వర్క్ అంతా ఎప్పుడో పూర్తయింది. ఆ సాంగ్‌ను హైదరాబాద్‌లో షూట్ చేయాలనుకున్నాం. మార్చి కంతా కంప్లీట్ పిక్చర్ పూర్తవుతుంది. ఏప్రిల్ మాసంలో పూర్ణా ద్వారా విడుదల చేయాలని నిశ్చయించాము."

రమాప్రభ టీచర్‌గా జయచిత్ర

"తొలిరేయి గడిచింది" చిత్రంలో జయచిత్ర రెండు సమయాల్లో రెండు రకాల పాత్రలను పోషించింది. తన కుటుంబం చెల్లాచెదరై చితికి పోయినపుడు, చదువుకొని, వుద్యోగం కోసం వేటాడుతూ, చివరకు రేస్‌కోర్స్ క్లర్క్‌గా చేరుతుంది. ఈ సమయంలో ఒక ధనవంతులబ్బాయితో స్నేహం కుదరడం, అది ప్రేమగా మారి పెళ్లిదాకా వెళ్లడం జరుగుతుంది. కానీ ఇంతలో ఇదిగో వస్తానని చెప్పి వెళ్లిన ఆ కుర్రాడు, కొంత కాలం వరకూ రాకపోయేసరికి విసుగెత్తి ఏం చేయాలో తోచక కాలం గడుపుతుంటుంది చిత్ర. ఈలోపు ఒక పల్లెటూరిలో ఒక ధనికులింట్లో ఒకమ్మాయికి ఇంగ్లీషు ట్యూటర్ కావాలనే ప్రకటన జయచిత్ర కంటబడడం, ఫలితంగా రేసుకోర్స్ క్లర్క్, టీచర్‌గా మారడం జరుగుతుంది. జయచిత్ర శిష్యురాలు ఎవరనుకున్నారు. అమాయకత్వం ఆభరణంగా ధరించిన రమాప్రభే.

మురళీమోహన్, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, రజనీకాంత్, మాడా, మోహన్‌బాబు, సారథి, విజయలలిత, జయమాలిని ముఖ్య పాత్రలను పోషిస్తున్న ఈ చిత్రానికి గణేష్‌పాత్రో మాటల రచయితగా, సత్యం స్వర రచయితగా, రామచంద్ర బాబు ఛాయాగ్రాహకుడిగా, భాస్కరరాజు కళా దర్శకుడిగా, యం. యస్. మణి కూర్పరిగా వ్యవహరిస్తున్నారు. సి. వాసుదేవరెడ్డి, కె. సత్యం సహకార దర్శకత్వం సమకూరుస్తున్నారు.

'తొలిరేయి గడిచింది'లో జయచిత్ర

ప్రసన్నలక్ష్మిలో జయలక్ష్మి

"కొత్త కాపురం" చిత్రాన్ని నిర్మించిన ప్రసన్నలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ అధినేత వెంకటరత్నం త్వరలో మరో చిత్రాన్ని ప్రారంభించే ప్రయత్నాల్లో వున్నట్టు తెలుస్తూంది. ఈ చిత్రంలో ఫటాఫట్ జయలక్ష్మి ఒక ముఖ్య పాత్రను పోషించే అవకాశాలు కన్పిస్తున్నాయి. "తెలుగులోకన్నా, తమిళంలో ఎక్కువ ఆఫర్లు (వేషాలు) వస్తున్నా మాతృభాషా చిత్రాల్లో ఎక్కువగా కన్పించలేకపోతున్నానే అనే అసంతృప్తి వుంటూనేవుంది. ఛైన్స్ రాకపోతుందా అనే విశ్వాసం నాకుంది" అంటూంది ప్రతిభతో ప్రగతిపథం చేరుకోవాలనుకుంటున్న జయలక్ష్మి.



'జీవన తీరాలు'లో వాణిశ్రీ, జగ్గయ్య



నవ సమాజంలో వాటిల్లే ఎన్నో సమస్యలకు ప్రతి రూపమే శ్రీచరణ చిత్రవారి చిత్ర మనిపించింది.

శ్రీ చరణ చిత్ర నిర్మిస్తున్న చిత్రానికి చక్రవర్తి సంగీతాన్ని, భాస్కరరావు ఛాయాగ్రహణాన్ని, పద్మావతి, గంగాధర్ రచనను నిర్వహిస్తున్నారు.

ఎస్.పి. బాలసుబ్రమణ్యంగారి సలహా ప్రోత్సాహాలతో నిర్మితమవుతున్న శ్రీ చరణ చిత్రకు "వసూళ్ళ" బాపయ్య దర్శకుడు కావడం శుభావహం.

బాపయ్యకు హిందీ డిమాండ్

"దిల్‌దార్" హిందీ చిత్రాన్ని (రషస్) చూచిన వాళ్ళు, బాపయ్యగారి దర్శక నైపుణ్యాన్ని పొగడడంతో సరిపెట్టుకోక, హిందీ చిత్రాల ఆఫర్లతో వొత్తిడి చేస్తున్నారు.

హిందీ "సోగ్గాడు" చిత్రం తెలుగువలె విజయం సాధించిందో, జితేంద్రకు "సూపర్ స్టార్" స్థానం తథ్యము, "అదృష్ట జాతకుడు" రామానాయుడుగారికి విజయమేగా మరి.

గడుసు పిల్లోడు

"హీ–మాన్" తండ్రిగా, తనయుడుగా ద్విపాత్రాభినయం చేస్తున్న రామకృష్ణ ఆర్ట్సువారి "గడుసు పిల్లోడు" వర్ణచిత్రం ఫిబ్రవరి 28న ప్రారంభమైంది. ప్రముఖులు కె. ఎస్. ప్రకాశ రావుగారు, ఎస్. ఎస్. రెడ్డిగారు ఆనాటి కార్యక్రమానికి ముఖ్య అతిధులు.

"గడుసు పిల్లోడు" చిత్రంలో బాక్సాఫీస్ ఎలిమెంట్స్ ఎన్ని కావాలో అన్నీ వున్నాయి. మాటలను మోదుకూరి జాన్సన్, పాటలను ఆచార్య ఆత్రేయ, సంగీతాన్ని మహదేవన్, ఛాయాగ్రహణాన్ని విన్సెంట్, ప్రొడక్షన్ను రఘు నిర్వహిస్తున్న యీ భారీ చిత్రానికి "వసూళ్ళ" బాపయ్య దర్శకుడు.

ఈ చిత్రంలో జమున, మంజుల, ప్రభాకర రెడ్డి, రాజబాబు, శాంతకుమారి మరియు సత్యనారాయణ ప్రధాన పాత్రధారులు.

"గడుసు పిల్లోడు" వర్ణచిత్రం తాలూకు పాటలను వైజాగ్‌లో చిత్రీకరించదలచినట్టు, ఏప్రిల్ 15 నుంచి 30 వరకు షెడ్యూల్ జరుగనున్నట్టు, నిర్మాత రామకృష్ణారెడ్డి చెప్పారు.

గోపీ చెప్పిన నిజం

విఖ్యాత దర్శకుడు బాలచందర్‌గారిని పర్యవేక్షకుడిగా, ఆయన శిష్యుడు ఈమని శర్మగారిని దర్శకుడుగా ఎంపికచేసి, "చిలకమ్మ చెప్పింది" చిత్రాన్ని ప్రారంభించి, రెండో షెడ్యూలుకు వెడుతున్న తరుణాన, యీ విలేఖరి కలిసి, మొదటి షెడ్యూలు వివరాలను అడిగారు.

నిర్మాతల్లో ఒకరయిన చెలసాని గోపీ ఒక ఫొటోను చూపించి, యిది నిజం అని సమాధానం యిచ్చారు. వందలాది ప్రేక్షకులు బాలచందర్‌గారిని అభినందిస్తున్న ఘట్టాన్ని ఆ ఫొటోలో చూశాను.

హిందీలో తెలుగు మాటలు

మీ హీరోయిన్ శ్రీప్రియను గూర్చి రెండు మాటలు చెప్పగలవా అని ప్రశ్నించాను. ఆ అమ్మాయికేం, చాలా తెలివిగలపిల్ల. తెలుగు డైలాగులను హిందీలో వ్రాసుకుని. స్వచ్ఛంగా సంభాషణలు చెప్పగలుగుతుంది, అన్నారు గోపీ.

హరిబాబుగారి సహకారం

గోదావరి లంకల్లో జరిగే "చిలకమ్మ చెప్పింది" షెడ్యూల్సుకు తన స్నేహితుడు, సహ నిర్మాత అయిన చేగొండి హరిబాబుగారిచ్చే సహకారానికి, గోపీ పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

నటీనటులందరూ శ్రీప్రియ, సంగీత, నారాయణరావు, లక్ష్మీకాంత్, రజనీకాంత్ పాత్రలపట్ల ఎంతో శ్రద్ధాసక్తులను ప్రదర్శిస్తున్న నిజాన్ని, చెలసాని గోపీ అంగీకరించారు.

తమ చిత్ర దర్శకుడు శర్మ, ఛాయాగ్రహణ దర్శకుడు లోక్‌నాథ్ చాలా సిన్సియర్ మనుషులని, వారి శ్రద్ధ ... శ్రమ వృధాపోవని, నిర్మాత గోపీ అభినందించారు.

శోభన్ చిత్రానికి ఎవరెవరు ?

శ్రీయుతులు చెలసాని గోపీ, చేగొండి హరిబాబుగార్లు శోభన్‌బాబుగారితో రంగుల్లో నిర్మించనున్న చిత్రానికి టెక్నికల్ స్టాఫ్ ఎవరని అడిగాను.

"రాఘవేంద్రరావు... విశ్వనాధన్ లోక్‌నాథ్‌గార్లు" అని గోపీ చెప్పారు.

కలిశాను కలిసిన స్నేహితులను

చెలసాని గోపీ దగ్గర్నుంచి, శ్రీ చరణ చిత్రా ఆఫీసుకు వెళ్ళాను. ఆ సంస్థ అధినేతలు రాజశేఖర రెడ్డి, గంగాధర్ ఫొటో ఆల్బమ్‌ను నాకు అందించారు. చిత్తూరు జిల్లా నుంచి రాజశేఖరరెడ్డి, నెల్లూరు మండలం నుంచి గంగాధర్ స్నేహితులుగా కలిసి, సినిమా వ్యాపారానికి ఉపక్రమించారు.

"ఆల్బం" తిరగేశాను. ఒకటి నుంచి ఏబది వరకు స్టిల్సు చూశాను. అన్ని రసాలు వున్న కథ అనిపించింది. నే చూచిన స్టిల్సులో అగుపించిన వారు రావుగోపాలరావు, ప్రభ, దీప, చంద్రమోహన్. దీప, చంద్రమోహన్‌ల రొమాన్సు, రావు ప్రభల కరుణ, భీభత్సాలు ఆ స్టిల్సు బహిర్గతం చేశాయి.

అనిపించిన నిజం

"ఆల్బం" బట్టి నాకు అనిపించింది ఒక్కటే.

'ప్రేమ లేఖలు'లో సుధ, మురళీమోహన్





'స్నేహం'లో హలం

అనార్కలి ఎందుకని ?

"సూపర్‌స్టార్" రామారావుగారిని, వారి యింట కలిసినప్పుడు, ఆయన ఎంతో బిజీగా వుండి కూడా అయిదు నిమిషాలు నాకు "స్పేర్" చేశారు.

అనార్కలి". ఎందుకు ప్లాన్ చేస్తున్నది, ఆయన వివరించారు.

"కర్ణ" చిత్రంలో బాలకృష్ణ ముగ్ధమోహన రూపాన్ని చూచిన లక్షలాది ప్రేక్షకులు, రోజూ వందలాది వుత్తరాలు వ్రాస్తున్నారు. రామారావు గారికి.

చిరంజీవి బాలకృష్ణచేత "ఫుల్ లెంగ్త్" పాత్ర వేయించమని అడుగుతున్న అభిమాన ప్రేక్షకుల కోరికను తీర్చాలంటే. సలీంపాత్ర వేయించాలి

అందుకని, తను అక్బర్‌గా, బాలకృష్ణ సలీంగా మొఘల్ సామ్రాట్ కథను 'ఎన్నుకున్నట్టు, "నటరత్న" చెప్పారు.

"ఎ బ్రైవ్‌ట్ డెసిషన్ యిన్‌డీడ్"

మాష్టారి తనయుడికి మ్యూజిక్ డైరెక్షన్

అమరగాయకుడు ఘంటసాల మాష్టారిగారి పుత్రుడు చిరంజీవి విజయకుమార్‌కు మ్యూజిక్ డైరక్షన్ ఆఫర్ వచ్చింది. సంజయ్ ఆర్ట్ ఫిలిమ్స్ నూతన నటీనటులతో హైద్రాబాద్‌లో నిర్మించే నూతన చిత్రానికి ఘంటసాల విజయకుమార్ సంగీతం సమకూరుస్తున్నారు. ఉగాది పర్వదినాన పాటల రికార్డింగ్ జరిపి, ఏప్రిల్ మాసంలో షూటింగ్ ప్రారంభించదలచినట్టు నిర్మాత సి. పుల్లయ్య, దర్శకుడు టి. గోపాలకృష్ణ (టి. జి. కె. ఫిలిమ్స్) చెప్పారు.

కార్యశూరుడు కోటారెడ్డి

ఈమధ్య విడుదలైన బ్లాక్ అండ్ వైట్ చిత్రాల్లో "సంసారంలో సరిగమలు" వసూళ్ల విషయంలో రికార్డ్ సృష్టించిందనే చెప్పాలి ఆ చిత్ర దర్శకుడు కోటారెడ్డి. చూడడానికి ఏమిటోలే అన్నట్టుంటాడు. కానీ ఏదో స్పార్క్ అంతర్గతంగా అతనిలో దాగుంది. అందుకు మరో

సినిమా

నిదర్శనంగా తయారవుతున్న చిత్రమే "గీత — సంగీత". ఈ చిత్రంలో ఇద్దరక్కచెల్లెండ్ర మనసులు — మనస్తత్వాలు, మనుగడలను నేరేట్ చేయడంలో కోటారెడ్డి సెంట్ పర్సెంట్ కృతకృత్యుడయ్యాడనే చెప్పాలి. ప్రేమకన్నా త్యాగం గొప్పదని కథానాయకుడు (కృష్ణంరాజు), కథానాయిక (ప్రభ) చాటిచెప్పే పై చిత్ర కథను సెల్యులాయిడ్‌పై చక్కగా చిత్రించాడు కోటారెడ్డి.

శ్రీ లక్ష్మీనరసింహా కంబైన్స్ (గీత—సంగీత) నిర్మించే తదుపరి చిత్రం, ప్రేమ్స్ కంబైన్స్ నిర్మించే తర్వాతి చిత్రం, బాపూజీ ఫిలింస్ తొలి చిత్రం, మరో రెండు క్రొత్త చిత్రాలు కోటారెడ్డి దర్శకత్వంలోనే ప్రారంభమవుతున్నాయంటే, దాన్ని బట్టే కోటారెడ్డిని కార్యశూరుడని చెప్పొచ్చు.

'సీత గీత దాటితే'లో జ్యోతిలక్ష్మి



చిత్రానందం !

"సొగ్గాడు" చిత్రం, "యవ్వనం కాటేసింది" చిత్రం జయచిత్రకు తెలుగు చిత్ర రంగంలో ఒక ప్రముఖ స్థానాన్ని తెచ్చిపెట్టింది.

ఆ రెండు చిత్రాల తరువాత జయచిత్రకు మరొక "పూవు"ను "సావాసగాళ్లు" చిత్రం ఆర్జించిపెట్టింది.

ఈమధ్య చిత్రను, ఆమె యింట కలిశాను తనకు వస్తున్న వుత్తరాల "కట్ట"ను చూపెట్టింది.

అందరిదీ ఒకటే మాట. ["సావాసగాళ్లు" చిత్రంలో జయచిత్ర అద్భుతంగా చేసింది.]

మీకొక మంచి వార్త అంది, జయచిత్ర ఏమిటది అని అడిగాను.

శ్రీ దాసరి నారాయణరావుగారి దగ్గర మరొక మంచి చిత్రంలో పని చెయ్యబోతున్నాను. "చిల్లరకొట్టు చిట్టెమ్మ" పాత్ర రావడం అదృష్టంగా భావిస్తున్నాను.

లక్ష్మి జ్యోతి ఫిలింస్ !

"చిల్లరకొట్టు చిట్టెమ్మ" చిత్రాన్ని రంగుల్లో తలపెట్టిన లక్ష్మి జ్యోతి ఫిలింస్ అధినేత శ్రీ రాజును, దాసరిగారి యింట కలిశాను. అదే సమయాన నాటక రచయిత దాసం గోపాలకృష్ణ అక్కడ వున్నారు. తన నాటకం ఒక ప్రముఖ దర్శకుడి చేత పడడం, ఎంతో ఆనందంగా పరిగణిస్తూ, ఆ నాటకాన్ని చలన చిత్రంగా రూపొందించగల ప్రజ్ఞ దాసరిగారికి ఎక్కువగా వుందని చెప్పి, కారణాన్ని వివరించారు.

"శ్రీ దాసరి "చిట్టెమ్మ" నాటకాన్ని ఎన్నో చోట్ల ప్రదర్శించి, దేశవ్యాప్తం చేసి, ఎన్నో బహుమతులను పొందివున్నారు అందుచేత సినిమాకు కావలసిన మార్పు... చేర్పులను ఆయన తప్ప మరెవ్వరు చెయ్యగల సమర్థులు" అని దాసం తన నిశ్చితాభిప్రాయాన్ని వెల్లడించారు.

గోదావరి తీరాన షూటింగు

"చిల్లరకొట్టు చిట్టెమ్మ" చిత్రాన్ని లఘు బడ్జెట్‌లో తీసేందుకు, దర్శకుడు దాసరిగారు యిచ్చిన హామీకి నిర్మాత ఆర్. ఎస్. రాజుగారు తన కృతజ్ఞతలు తెలిపారు.

ఏప్రిల్ పది నుంచి వరుసగా నెల రోజులు బిజీ దాసరిగారు తన చిత్రం కోసం కేటాయించడం పట్ల, నిర్మాత ఆనందాన్ని వ్యక్తం చేశారు.

గోదావరీ తీరాన తన చిత్రం ప్రారంభమై, అక్కడే పూర్తవుతుందని, నిర్మాత చెప్పారు.

ఈ చిత్రంలో చిట్టెమ్మగా జయచిత్ర, ఆమె ప్రియుడుగా మురళీమోహన్ నటించ, మిగతా పాత్రలను గూడా ప్రజలెరిగిన ప్రతిభావంతులే పోషించగలరని, "గడుసరి" చెప్పారు.

"చిల్లరకొట్టు చిట్టెమ్మ" వర్ణచిత్రానికి రమేష్‌నాయుడు, మణి, దాసం గోపాలకృష్ణ, దుర్గా నాగేశ్వరరావు, బోసుబాబు ముఖ్య సాంకేతిక సారథులు.

బహుళ ప్రచారం పొందిన "చిట్టెమ్మ" చిత్రంగా అఖండ విజయాన్ని ఆర్జించుగాక !

— శ్రీనివాస్

సాగర చిత్ర

స్నేహం

ఆర్వోకలర్

దర్శకుడు బాపు

నిర్మాత C.H సీతారామరాజు

మాటలు ఎమ్వీయల్

కెమెరా ఇషాన్ ఆర్యా

సంగీతం K.V. మహాదేవన్

కూర్పు మందపాటి రామచంద్రయ్య

సృష్టిలో తీయనిది స్నేహమేనోయీ!



Nandi

విజయా రిలీజ్

అందేళ్ళాలు



కప్పగంతుల మల్లికార్జునరావు

రాజకుమారి నేను మంచి స్నేహితులం కాని చాలా విషయాల్లో దానిది దక్షిణ ధృవం నాది ఉత్తర ధృవం.

మనస్తత్వ పరిభాషలో చెప్పాలంటే అది 'ఇంట్రోవర్ట్'. అంతర్ముఖి. చుట్టూతా వున్న ప్రపంచమే పట్టనట్లు ఎప్పుడూ ముభావంగా వుంటుంది. ముక్తసరిగా మాట్లాడుతుంది. ఎంత బాధనీ, సంతోషాన్ని వొకరితో చెప్పుకోదు. దాని మనసులో ఆలోచన తెల్సుకోటం బ్రహ్మతరంకూడా కాదు. 'నిండు కుండ' అని నిక్‌నేమ్ పెట్టి ఏడిపించేదాన్ని.

నా తత్వం పూర్తిగా విభిన్నం. ప్రపంచంలో కష్టాలు, సుఖాలు, సమస్యలు అన్నీ నావే అయినట్లు నెత్తినేసుకొని వూరికే హైరానపడిపోతాను నా నోట్లో నువ్వు గింజ నానదు. వొక్క క్షణం నా నోరు మూతపడదు. క్షణంలో స్నేహం చేసికో గలను. అంత సులభంగా మర్చిపోగలను సర్దాగా పదిమందితో కల్సి తిరగటం నాకు యిష్టం ఇవన్నీ 'ఎక్స్ట్రావర్ట్' లక్షణాలు.

సర్దాగా నాకేదన్నా నిక్‌నేమ్ పెట్టవే అని ఎన్నోసార్లడిగేను రాజకుమారిని. నవ్వి వూరుకొంది

మాది ఆడపిల్లల కాలేజీ. పది గంటలకు లోపలికి ప్రవేశిస్తే అంతఃపురంలో రాణీవాసమే సవా లక్ష కట్టుబాట్లు. వొకరో యిద్దరు ముసలి మేస్టర్లు, గుమాస్తాలు, నౌకర్లు తప్ప — ఎటు చూచినా చీరెలు, జడలు, పూలు... పరమబోర్!

కాలేజీ అయ్యాక రోడ్డుమీద పడితే జైలు నుంచి బయటపడ్డంత రిలీఫ్ రకరకాల పేంట్లు, షర్టులు, క్రాపులు... మాకోసం ఎదుర చూస్తుండేవి

రాజకుమారి నేను కల్సి కాస్త దూరం వెళ్లి ఆ తర్వాత వేర్వేరు మార్గాలకు చీలిపోయేవాళ్లం. దానిపక్క నున్నంతసేపు మగపిల్లల్ని చూడనివ్వదు. తను చూడదు. పెద్ద పతివ్రతపోజులో తలవంచుకు పోవటం నాకు పెద్ద విరాగ్గా వుండేది

రాజకుమారి పచ్చగా వుంటుంది అయితే నల్లగా వున్నా నేనే దానికన్నా అందంగా ఆకర్షణీయంగా వుంటాను. మేమిద్దరం కల్సిపోతున్నప్పుడు దాన్ని వొక్కరూ చూడరు. అందరి కళ్లూ నామీదే.

మేమిద్దరం చీలిపోయేచోట నాకోసం రోమియోలు నిరీక్షిస్తుండేవారు వాళ్ల కళ్ళల్లో

ఆరాధన చూస్తుంటే నాకేదో థ్రిల్! వాళ్లు నా వెంటపడి యింటిదాకా బాడీగార్డ్సులా వస్తూ ఏవో పర్సా కబుర్లు చెప్పుకొంటూంటే నేను రాజకుమార్తె నైనంతగర్వంగా వుండేది నాకు.

ఆ కబుర్లు, నాకొచ్చే ప్రేమలేఖల సారాంశం. ఇవన్నీ రాజకుమారితో చెప్పుకోవాలని సర్దావడేదాన్ని.

'నే నిలాంటివి హర్షించను జానకీ. నా కిష్టం వుండదు.'

'నా కిష్టంగా. అందుకనైనా వినుమరి!'

'జీవితమంటే యిదికాదు.'

'పుస్తకాలా?'

... .

'పెళ్లి!'

'ప్రేమ — పెళ్లి! వ్యర్థపదాలు వీటికోసం అన్వేషణ వ్యర్థం. అంతకన్నా మించిన జీవిత విలువ లున్నాయి. నీది చిన్నపిల్లల తత్వం —'

తను పెద్దమునలిదైనట్లు! వెర్రి వేదాంతం!

వాళ్ల అమ్మకన్న ఆరుగురు ఆడపిల్లల్లో రాజకుమారి నాలుగోది వాళ్ల నాన్న పెద్ద పౌరాణిక నాటకాల నటుడు.

కొడుకులు పుడితే గొప్ప గొప్ప నటుల పేర్లు పెడ్దామనుకొన్నాట్ట. ఆడపిల్లలు పుట్టినా సంకల్పం మార్చుకోలేదు. నటుల పేర్లను స్త్రీలింగాల్లోకి మార్చేసి కూతుర్లకు పెట్టేడు. రాజకుమారి అసలు పేరు 'నటరాజకుమారి'. వాళ్ల నాన్న దాన్ని 'నటరాజా' అనే పిలుస్తుంటుంటాడు.

పేరు నటరాజ కాని దానికి కళాదృష్టి అసలు లేదు. సినిమాలు. నాటకాలు ఎప్పుడోకాని చూడదు. దానికి పుస్తకాల పిచ్చి జాస్తి. కన్పించిన చెత్తనల్లా విచక్షణ లేకుండా చదివేస్తుంది.

'బుర్ర పాడవుదు టే —'

'పదునెక్కుతుంది'

'ఎందుకు? నన్ను చంపుతున్నావ్ చాలదూ? మొగుడిని కూడా రాచి రంపాన పెట్టటానికా?'

'ఛీ! నీకు మొగుడిపిచ్చ తప్ప మరోటి లేదు. నా కసహ్యం.'

స్త్రీ పురుషుల మధ్య ఆకర్షణలో వున్న మాధుర్యాన్ని ఆ వేదాంతికి చెప్పే శక్తి లేదు నాకు!

మా అభిరుచుల్లో యింత విభేదాలున్నా స్నేహబంధం పెరిగింది. రాజకుమారి వొక్క రోజు కన్పించకపోతే వెతుక్కొంటూ వెళ్లేదాన్ని.

అప్పుడు మాత్రం రాజకుమారి ఆప్యాయంగా నన్ను కౌగిలించుకొనేది. సర్దాగా మాట్లాడేది.

'పోనీ నన్ను పెళ్లి చేసుకోరాదుటే మీ నాన్నకు కట్నం గొడవ తప్పుతుంది.'

'పొట్టి మొగుడు — పొడుగు పెళ్లాం. బక్క మొగుడు — బరువు పెళ్లాం' నేనూ ఎగతాళి చేసేదాన్ని.

'ఆఁ ఆఁ తెల్ల మొగుడు — నల్ల పెళ్లాం. నీ కిష్టమేగా?'

బి. ఏ. యిలాగే అయిపోయింది. పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు మా వూళ్లోనే పెట్టటంతో యమ్మే ఎకనామిక్స్‌లోకి అప్లికేషన్ పెట్టేను నేను.

రాజకుమారి కుటుంబ పరిస్థితులేం బాగా లేవు. చాతకానితనాన్ని తండ్రి వేదాంతం అనే ముసుగుతో కప్పుకొన్నాడు. గంపెడంత సంసారాన్ని కనిపెట్టాల్సిన బాధ్యత దాని బాబాయిమీద పడింది.

ఆయన పేరు రాధాకృష్ణయ్య. ఆజన్మ బ్రహ్మచారి. అకళంక దేశభక్తుడు. స్వచ్ఛంద ప్రజాసేవకుడు. రాజకీయవేత్తల్లో 'అజాతశత్రువు'. పదవులెన్నో వెంటబడ్డా కాదన్న త్యాగి. దీనజన సేవ ఆయన పని.

యమ్మెల్లేగా ఎన్నో ఏళ్లుగా వున్నా ఆయన సంపాదించింది నిస్వార్థపరుడు, నిరాడంబరుడు, నిక్కచ్చి మనిషి అన్న పేరూ, బిరుదులే!

రాజకుమారి చదువు ఆపటం నాకు యిష్టం లేకపోయింది. అది తెలివిగలది. నిప్పులాంటిది.

చొరవచేసి రాధాకృష్ణయ్యగారితో ప్రస్తావించాను.

ఫలితంగా రాజకుమారి తెలుగు యమ్మేలో, నేను ఎకనామిక్స్ యమ్మేలో చేరేము.

* *

మా యింటినుంచి కాలేజీకి వెళ్లే దోవలో మెయిన్‌రోడ్డుమీద పాత పుస్తకాలషాపు వొకటుంది. అక్కడ అన్నిరకాల పత్రికలు, పుస్తకాలు అద్దె కిస్తారు.

గౌనులు తొడుక్కొన్న రోజుల్నుంచి నేను ఆ షాపును, ఆ షాపు యజమానిని చూస్తూనే వున్నాను. అతని పేరు రాంప్రసాద్. కాలేజీ కుర్రాడి కన్నా పెద్ద స్టైల్‌గా వుంటాడు. అప్ టు డేట్ ఫేషన్స్ అన్నీ అతని దగ్గరే పుట్టుంటాయి. పచ్చటి శరీరచ్ఛాయ, నల్లటి రింగుల జుట్టు, విశాలమైన కళ్లు, అంత పొడుగు పొట్టీ కాని విగ్రహం, పెదవుల మధ్య ఎప్పుడూ రెడీమేడ్‌గా కన్పించే చిరుదరహాసం — అతని వయసుని గురించి ఆలోచించనివ్వవు. అతనొక్కొక్కప్పుడు గడ్డం పెంచుతుంటాడు. అప్పుడూ సీతారామరాజులా అందంగా వుంటాడు.

అతనికి తెలియని విషయం, మాట్లాడని విషయం లేదు. ఏది మాట్లాడినా వినేవాళ్లకి మత్తు వొస్తుంది. మోహముద్రలో పడ్తారు.

నా చిన్నతనం నుంచి మావాళ్లు అతడిని గురించి కథలు చెప్పుకోటం విన్నాను. అన్నిటి సారాంశం వొక్కటే. చాలామంది ఆడపిల్లల్ని ఆకర్షించి మోసం చేశాడు. పద్ధతులేవైనా చివర ఫలితం వొక్కటే — అన్ని కేసుల్లో!

విని విని అతనంటే నాకు ఏహ్యభావం కలిగింది

కానీ అతని షాపుకు వెళ్లటం చాలామంది ఆడపిల్లలకు ఫేషన్. అతని కబుర్లు వినటం, కబుర్లు చెప్పటంలో ఎక్స్‌పీరియన్స్!

అంచేత బి.ఏ.లో వుండగా మా యింటిదగ్గర స్నేహితురాళ్లతో కల్సి నేనూ అప్పుడప్పుడూ అతని షాపుకు వెళ్తుండేదాన్ని. నా అభిరుచిని గమనించి కబుర్లు చెప్పి నన్ను ఆకర్షించాలని ప్రయత్నించాడు. నిన్న మొన్నటిదాకా అతని కొట్టుముందు గౌను లేసుకొని తిరిగినదాన్ని. అంత పెద్ద యీడువాడు నాతో ప్రేమకబుర్లు చెప్పబోతే మండేది. అతనంటే 'ఎలర్జీ' ఏర్పడింది.

'మిస్ జానకీ. మీరు సినిమా ఏక్ట్రెస్‌లా వుంటారు. మనవాడో పిక్చర్ తీస్తున్నారు ఛాన్సు వస్తే అంగీకరిస్తారా?'

అదేమిటో అతని మాటల్లో నాకెప్పుడూ శ్లేష విన్పిస్తుంటుంటోంది.

'మీకు బ్రహ్మాండంగా వచ్చే పుస్తకం నా దగ్గర వొకటి వుంది మిస్. కొత్తది. గొప్పగా వుంటుంది. మీకు బాగా నచ్చుతుంది. మీకోసం తీసి రెడీగా వుంచుతాను. రేపొపారి షాపులో రద్దీ లేనప్పుడు వస్తారా? ప్లీజ్.'

అతని మొహం పగలగొట్టాలని, బుర్ర గొరిగించెయ్యాలని, పొడుగైన ఆ ముక్కు కత్తిరించెయ్యాలని, అనిపించింది.

'అలాగే పెదనాన్నా. రేపు నేను మా అన్నయ్య వస్తాం. పుస్తకం తీసివుంచండి.'

రాంప్రసాద్ మొహంమీద తెర్లుతున్న మజ్జిగ పులుసు పోసినట్లయింది. కానీ అలవాటుపడ్డ ఘటం! 'హార్టీ వెల్‌కమ్ చైల్డ్' అన్నాడు నవ్వుతూ.

జీవితంలో నటించే నటుడు! కట్‌త్రోట్ రేస్కెల్!

ఆ తర్వాత అతని షాపు చాయలకి వెళ్లటం మానుకొన్నాను.

* * *

బి.ఏ.లో వుండగా చిలిపి వేషాలు వేస్తుండేదాన్ని. కాలేజీలో మేడవన్ని ఏడిపిస్తుండేదాన్ని. నిక్‌నేమ్స్ పెట్టుండేదాన్ని

అదేం చిత్రమో! యమ్మేలో చేరిన కొద్ది రోజుల్లో చిలిపితనమంతా మటుమాయమయింది.



హైద్రాబాద్‌లో ప్రధానమంత్రి శ్రీమతి యిందిరాగాంధీకి స్వాగతం చెపుతున్న శ్రీమతి డా. లక్ష్మి రఘురామ్

అదో రకమైన గంభీరత అలవాటు పడింది. కారణం — యమ్మేలో చేరేనన్న భావన కావచ్చు. ప్రొఫెసర్లు, లీడర్లు, మగపిల్లలు, కొత్త మొహాలు, కొత్త పద్ధతులు, కొత్త వాతావరణం కావచ్చు.

'నువ్విలా వుండటంకన్నా అలా వుంటేనే బాగున్నావే' రాజకుమారి అందో రోజు. కానీ మళ్లీ ఆ రోజులు రావేమో!

రాజకుమారిలా రిజర్వుడుగా వున్నా ప్రీవియస్ చివర్లో నేనో సమస్యను ఎదుర్కోవాల్సివచ్చింది.

మా క్లాసులో శాస్త్రి అని వొకతనున్నాడు. నల్లగా వున్నా నాజూగ్గా మంచి కళగల మొహం. నేను కాలేజీలో చేరిన దగ్గర్నుంచీ నావైపు అతను ఆరాధనగా చూడటం గమనించాను. అయినా అతన్తో ఎన్నడూ మాట్లాడలేదు.

చివరికి ధైర్యంచేసి ప్రేమలేఖ యిచ్చాడో రోజు. సారాంశం మామూలే. కానీ ప్రతి అక్షరంలో అతనికి నాపట్ల వున్న ఆరాధన నన్ను ముగ్ధురాలిని చేసింది. రాజకుమారి సలహా అడిగేను.

'అయితే మతాంతర వివాహం చేసుకోంటా వన్న మాట!'

'మతాంతరమా!' అంటూ తెల్లమొహం వేశాను.

'ఇలా వుంటాయే మీ ప్రేమలు! అతను క్రిస్టియన్. పేరు డేవిడ్‌శాస్త్రి.'

ఆశ్చర్యంతోపాటు సిగ్గుపడ్డాను. కానీ యీ విషయం రాజకుమారి కెలా తెలిసినట్లు?

డేవిడ్ శాస్త్రిని వొంటరిగా పిల్చి గట్టిగా గడ్డి పెట్టేను.

'పొరపాటే మిస్ జానకీదేవీ! నా రెలిజియన్ తెలిస్తే నేనంటే యిష్టపడరని చెప్పలేదు. తర్వాత చెప్దామనుకొన్నాను. కానీ శాస్త్రి అన్న పేరు నా యస్సెల్సి రిజిస్టర్‌లోకూడా వుంది. మిమ్మల్ని మోసంచేయాలని తగిలించుకోలేదు.'

జాలేసింది. దయగలిగింది. చల్లబడ్డాను.

'మతమే మన ప్రేమకు అడ్డయితే మీ మతం స్వీకరిస్తాను జానకీదేవీ! మీరు చెప్పినట్లల్లా వింటాను. కాని మీరు కాదంటే నాకు పిచ్చెక్కుతుంది. నా ప్రేమకు ఉరిశిక్ష విధించకు జానకీదేవీ! నన్ను కనికరించు.'

నాకు కాబోయే భర్త నన్నిలా ఆరాధించటం నాకిష్టం. అతడిని పెళ్లి చేసుకోటానికి నాకు అభ్యంతరంలేదు వ్యక్తిగతంగా. కాని మా కుటుంబం, ఆచారాలు, సంప్రదాయాలు, కట్టుబాట్లు?

వాటిని అమాంతంగా తెంచేటంత ధైర్యం లేకపోయింది.

'అరిచే కుక్క కరవదే. కబుర్లు చెప్పేవాళ్లు కార్యశూరులుకాలేరు—' రాజకుమారి ఎగతాళిచేసింది.

డేవిడ్‌శాస్త్రిని గురించి ఆలోచనల్లో వుండగానే ఫైనల్ యియర్‌లో రెండు టరమ్‌లు గడచి పోయాయి.

రాజకుమారి అప్పుడు పేల్చింది ఆటంబాంబు లాంటి వార్త!

రాజకుమారి రాంప్రసాద్‌ని ప్రేమించి పెళ్లి చేసుకోబోతోంది!

అడవి పూలు

ఆ వార్త అది యెంతో ఆనందంగా చెప్పినా నాకు వెగటుగా విన్పించింది. అసహ్యంగా తోచింది. నాకూ రాంప్రసాద్‌కు మధ్య అప్పుడు జరిగింది చెప్పలేదు. ఎగతాళి చేస్తుందని భయపడ్డానప్పుడు. పొరపాటయిందేమో!

'ఏమిటే ఆలోచన? మీ శాస్త్రి కన్నా అందంగా వుండడా?'

రాంప్రసాద్ నిషా దాని తలకెక్కింది మనసు మత్తులో మునిగివుంది. దాని మనసుకు చేదుగా వున్నా మందు యివ్వక తప్పదు.

'నాగుపాములు, చిరుతపులులు, సింహాలు కూడా దూరంగా చూడటానికి అందంగా వుంటాయే. అలాగని కౌగిలించుకొంటామా?' అంటూ అతడిని గురించి నేను విన్నది, నా అనుభవాన్ని, యితరుల అనుభవాల్ని అన్నీ గబగబా ఏకరువు పెట్టేను.

రాయిలా మొహంపెట్టుకొని వింది అన్నీ. చివరికి తొణకకుండా శాంతంగా అంది 'థాంక్స్! సలహాకు సలహా. బదులు తీర్చుకొన్నావు. సంతోషం. రాంప్రసాద్‌ను నేను బాగా స్టడీచేసే ప్రేమించా. అయినా నువ్వు చెప్పిన కథల్ని కాదనను. అయితే మన బుద్ధినిబట్టి, ప్రవర్తననుబట్టి అతని ప్రవర్తన వుంటుందేమో నా విషయం వేరు.'

ఎంత నిష్ఠూరం? ఎలాంటి నీచమైన అభియోగం నాపైన?

అయినా కోపంతెచ్చుకోకుండా చివరి ప్రయత్నం చేశాను.

'పోనీ అతనికి పెళ్లయింది. భార్య వుంది. అదన్నా వొప్పుకొంటావా?'

'నాకావిడ యిప్పుడు మంచి స్నేహితురాలు. ఆవిడ మా ప్రేమకు ప్రతిబంధకం కాదు. మా పెళ్లిని ఆవిడే ప్రోత్సహించింది.'

అంతే. ఆ తర్వాత నాతో మాట్లాడటం తగ్గించింది.

గోరుచుట్టుపై రోకటిపోటన్నట్లు డేవిడ్ శాస్త్రి పెళ్లికి శుభలేఖ యిచ్చాడు.

'క్షమించు జానకీదేవీ. మావాళ్లు హిందూ స్త్రీని చేసుకోటానికి వొప్పుకోలేదు పైగా యీ పెళ్లిద్వారా నాకు అమెరికా ఛాన్సు వచ్చింది.'

పైకి ఎన్నో కబుర్లు చెప్పే నేనెంత అమాయకురాలినో, వెర్రిదాన్నో తెల్సింది. ఆ క్షణంలో నా వివాహ సమస్య మా వాళ్లకు వదిలేసేను.

'పెళ్లికి తప్పక రావాలి. మిసెస్ డేవిడ్ చాలా అందంగా వుంటుంది.'

అంతటితో వదిలివెళ్లినా బాగుండేది.

'మీ స్నేహితురాలితో మీరైనా చెప్పక పోయారా? ఆ రాంప్రసాద్‌గాడొక స్కాండల్. మీ రాజకుమారి అందరి నోళ్లల్లో నానుతోంది. త్వరలో గోడలమీది కెక్కుతుందేమోకూడా. చెప్పండి పాపం.'

* * *

మరో పదిహేను రోజుల్లో పరీక్షలు. బాగా చదవాలని ఎంత ప్రయత్నించినా మనసు చదువు పైన లగ్నం కావటంలేదు.

రాజకుమారి గోడల కెక్కింది. నాచేత చెప్పించుకొనే స్థితిలో లేదు. నేను తాపత్రయ పడటమేకాని అది నాతో మాట్లాడటానికి వుత్సాహం చూపటంలేదు.

'జానకీ నువ్వు నాకో సహాయం చేస్తావని వచ్చాను' అంది వోరోజు తనుగా తను మా యింటికొచ్చి.

'రాంప్రసాద్ నేను పెళ్లి చేసుకోబోతున్నాం! వచ్చే ఆదివారం బెజవాడ కనకదుర్గ గుళ్లో. మా యింట్లోవాళ్లకి తెలియదు. రహస్యం. నావైపు పెళ్లి పెద్దవి నువ్వే.'

ఎన్నో అనుమానాలు — ప్రశ్నలు? అన్నీ తెల్సినట్లే అంది:

'అన్నీ ఆలోచించానే. నా సంగతి తెల్సుగా. పరిణామాలను భరించటానికి సిద్ధపడుతున్నాను. కథల్లోలాగా ఎవరికోసమో నేను త్యాగాలు చెయ్యలేను.'

'కాని ఎందుకింత సాహసం?'

'ప్రేమకోసం. అందులో థ్రిల్ నీకు అర్థం కాదులే. అయిదేళ్ళు ప్రేమకబుర్లు చెప్పేవు ఎన్నో సాహసాలు చేశాననుకొన్నావు. కానీ నీ కసలు ప్రేమ స్వరూపం తెలీదు. సాహసంలో వున్న థ్రిల్ అనుభవం లేదు. పూర్ ఫెలో...'

పెళ్లికి వెళ్లాలనే అనుకొన్నాను. కాని సమయానికి ధైర్యం చేయలేకపోయాను.

మర్నాడు రాజకుమారి ఆచూకీ కోసం వాళ్ల వాళ్లు వచ్చారు. కానీ నేను దానికి ప్రామిస్ చేశాను— చెప్పనని. అంచేత చెప్పలేదు. మా నాన్న, అన్నయ్య ఆ తర్వాత నాచేత నిజాన్ని కక్కించేరు.

బెజవాడంతా వెతికినా రాజకుమారి ఆచూకీ తెలియలేదుట!

పరీక్ష రోజు ప్రశ్నాపత్రం తీసుకొంటుండగా రాజకుమారి కన్పించింది. ఎన్నో ప్రశ్నలు?

చీకటి - వెలుగులు

ఎటు చూసినా కటిక చీకట్లు
కానవస్తున్నాయని
కన్నీరుమున్నీరుగ ఏడుస్తూ
కంగారుపడకు
అదిగో అటు చూడు
నిశ్శబ్దమైన చీకట్లలో
సుతారంగా మెరిసే దీపం పురుగు
ఇంకా ముందుకు నడు
నీలాకాశంలో నక్షత్రాల కాంతులు

దట్టంగా కారుమేఘాలు
అల్లుకుంటున్నాయని
ఆకాశం ఆరుస్తోందని
అదిరిపోయి అడుగులు వెనక్కివేయకు
ఆ అరుపులనుండే వర్షం
అపుడే దేశం సస్యశ్యామలం
అప్పుడే నెమళ్ళ నాట్యం
అప్పుడే వెలుగులు విరాజిల్లుతాయి!
ఈ చీకటి వెలుగులే జీవితం

— *జంధ్యాల నాగేశ్వరరావు*

సందేహాలు ? వాటికి సమాధానాలు ఆలోచించు కొంటూ పరీక్ష చెడగొట్టేసేను.

'పెళ్ళికి రాలేకపోయాను. క్షమించు రాజా ! బాగా జరిగిందా ?'

'ఏం ? నువ్వు రాకపోతే జరగదనుకొన్నావా ?'

దాని నిష్ఠూరాన్ని నేను పట్టించుకోలేదు.

'యిన్నాళ్లూ ఎక్కడున్నావ్ ? నీకోసం...'

'పులుల వేటను తప్పించుకోటానికి అజ్ఞాత వాసం చేసేను —'

'పరీక్ష బాగా రాసేవా ?'

'ఫస్టుక్లాసు తప్పదు.'

అన్నట్టుగానే అది ఫస్టుక్లాసులో పాసయింది. నేనుమాత్రం సెకండ్ క్లాసులో పాసయ్యాను !

* * *

నా పెళ్లికి స్వయంగా శుభలేఖ యిచ్చి ఆహ్వానించవద్దామని రాంప్రసాద్ యింటికి వెళ్ళా. రాజకుమారి ఆరు నెలలుగా అతనో కాపురం చేస్తోంది. మొదట్లో స్కూటర్‌మీద వెళ్తూ యిద్దరూ కన్పించేవారు తరచూ. ఈ మధ్య కన్పించటంలేదు.

నన్ను చూడగానే అది ఆశ్చర్యపోలేదు. మొహం యింతచేసుకొని ఆప్యాయంగా ఆహ్వానించ లేదు. 'రావే, కూర్చోవే' అంది నిర్లిప్తంగా.

'ఎలావుందే కొత్త జీవితం ?'

'నువ్వేలా వుందనుకొంటున్నావు ?''

దానివైపు పరీక్షగా చూచాను. ఆరునెలల క్రితం కళ లేదు దాని మొహంలో. తెచ్చిపెట్టుకొన్న గంభీరత్వం కన్పిస్తోంది. వాళ్ళ దాంపత్య జీవితంలో అపస్వరాలు విన్పిస్తున్నాయేమోనన్న అనుమానం కలిగింది.

'నీకేమే ! ప్రేమించి పెళ్లి చేసుకొన్నావ్ ? జీవితాన్ని నీకు నచ్చినవిధంగా మల్చుకోటం చాతనవును. నేను చూడు. మావాళ్ళు చూచి పెట్టిన వాడిచేత మూడుముళ్ళు వేయించుకో బోతున్నా. పెళ్లయ్యాక ప్రేమించటం నేర్చుకోవాలి.'

రాజకుమారి నవ్వింది. ఆ నవ్వుకు తాత్పర్యం గ్రహించే శక్తి నాకు లేదు.

'పెళ్లి యిక్కడే. తప్పక వస్తావుకదూ ?'

తలూపిందికాని రాలేదు. నా మనస్సు చివుక్కుమంది.

మరో ఆరు నెలల తర్వాత నేను పురిటికి పుట్టింటి కొచ్చేసరికి రాజకుమారి కథ చాలా దూరం పోయింది. రాంప్రసాద్‌తో తెగతెంపులు చేసుకొని పుట్టింటి కొచ్చేసిందిట. ఉద్యోగ ప్రయత్నంలో వుందిట ! కారణాలు మామూలే !

ఇంటి కెళ్తే రాజకుమారి లేదు. దాని తండ్రి పట్టుకొన్నాడు.

'అమ్మాయ్ ! దాని కథంతా తెల్సుగా ? నీకంతా తెల్సి వూరుకోటం బాగాలేదమ్మాయ్. చెప్పినట్లయితే అది చేతులు కాల్చుకోకముందే జాగ్రత్తపడేవాళ్ళం.' ఈ మాట వాళ్ళనుంచి వస్తుందని తెల్సు. పడటానికి సిద్ధపడే వచ్చేను.

'క్షమించండి బాబాయ్ !'

'పోనీలేమ్మా ! కాని యిప్పుడన్నా ఓ సహాయం చెయ్యి. వాడిమీద కేసు పెట్టానంటే వొప్పుకోవటంలేదు అది. నువ్వన్నా చెప్పి వొప్పించు.'

ఆ అవసరం నాకు లేకపోయింది. ఆరోజే రాజకుమారికి ఎక్కడో ఏజన్సీ ప్రాంతంలో జూనియర్ లెక్చరర్ ఉద్యోగం వచ్చింది. నన్ను చూడకుండానే వెళ్లిపోయింది.

తర్వాత నా జీవితం యాంత్రికం అయింది. పిల్లలు — రోగాలు — చదువులు — చాలీచాలని జీతాలు ... ఆశ ... ఆనందం...తృప్తి...పోరాటం !

నన్నంతా అదృష్టవంతురాలినన్నారు. అవును మరి ! మాఆయనకు బ్యాంకులో ఉద్యోగం. ఈమధ్యే ప్రమోషన్‌కూడా వచ్చింది. ముగ్గురు పిల్లలు. ఇద్దరు మగ, ఒక ఆడ. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకొన్నాను.

అయినా జీవితంలో ఏదో లోటు ? చెప్ప వీలులేని లోటు ? చెప్పుకోలేని కొరత !

రాజకుమారి ప్రఖ్యాత రచయిత్రి అయింది. విప్లవ ముద్ర వేసేరు దాని రచనలకు. ప్రతి రచనలోనూ మగాళ్ళపట్ల అసహ్యం, ద్వేషం స్పష్టంగా కన్పిస్తాయి. అక్షరం పొల్లుపోకుండా దాని రచన చదివి దానిపైన సానుభూతితో నిట్టూర్చేదాన్ని. ఎడారి అయిన దాని బతుక్కు ద్వేషమే సేదదీర్చే సరస్సు !

కాని దాని వ్యక్తిగత జీవితం యెలావుందో తెలియదు. అప్పటికీ వూరెళ్ళినప్పుడు అందర్నీ అడిగేదాన్ని. కాని యెవరూ దాని విషయాలపట్ల శ్రద్ధ చూపలేదు. రచయిత్రిగానే మాట్లాడేవాళ్ళు.

రాంప్రసాద్‌నే అడిగేను ఓ రోజు తెగించి కొట్టుదగ్గర. అతను పూర్వంలాగే వున్నాడు. కొట్టూ అలాగే వుంది. ఆడపిల్లలూ అలాగే వస్తున్నట్లుంది.

'ఎవరా రాజకుమారి ? గుర్తులేదే ? అయినా నా కొట్టుదగ్గర కొచ్చే ఆడపిల్లలంతా నాకు రాజకుమార్తెల్లాగే కన్పిస్తారు. ఎందర్నని గుర్తుంచుకోను ? అందని పండ్లే తియ్యగా వూరిస్తూ యెప్పటికీ గుర్తుంటాయి. తినేసిన పండుకు విలువేముంది ? ఏమంటారు ?' అన్నాడు గొప్పగా నవ్వుతూ.

ఆ తర్వాత రాజకుమారి సంగతులు తెలుసుకొనే ప్రయత్నంకూడా మానేసేను. క్రమంగా సంసారపు తాపత్రయంలో మర్చిపోయే స్థితిక్కూడా వచ్చేసే

అప్పుడు మరో అణుబాంబు పేల్చింది రాజకుమారి ! పెళ్లికి రమ్మంటూ ఆహ్వానం, ఓ పెద్ద ఉత్తరం వచ్చాయి !

పెళ్లి ! రాజకుమారి పెళ్లి !!


పెళ్ళి అద్దంలో నా మొహం చూసుకొన్నా. బల్లమీద పెళ్లినాటి ఫొటో చూచా. నవ్వొచ్చింది! యీ యీడులోనా రాజకుమారి మళ్ళీ పెళ్లి చేసుకొంటోంది ?

ఆయనకి తీరిక లేకపోవటంవల్ల పెద్దబ్బాయిని తీసుకొని బయల్దేరా. రైలు, బస్సు, పడవ, అన్ని ప్రయాణ అనుభవాల రుచులు చూచి సరిగ్గా ముహూర్తం సమయానికి అక్కడికి చేరుకొన్నాం.

ఏజన్సీ ప్రాంతాలు నేనెప్పుడూ చూడలేదు. అందరు చెప్పుకొనేది వింటేనే భయంవేసేది. కాని అక్కడి వాతావరణం, నిశ్శబ్దత ప్రయాణపు బడలికను నిముషంలో పోగొట్టింది.

పెళ్లి యిల్లు కనుక్కొని హడావుడిగా వెళ్ళాం. నిశ్శబ్దంగా వుంది. బయట పందిరి లేదు. మేళ తాళాలు విన్పించలేదు షామియానాలు, కుర్చీలు... సెంట్లు, బూట్లు, పట్టుచీరెలు, నైలాన్ చీరెల హడావుడి కన్పించలేదు.

ఇంటి ముందు చిన్న పంచలో యీతాకు చాపమీద కొందరు మనుష్యులు కూర్చొని వున్నారు. అడవుల్లో ఏదో అనాగరిక తెగకు సంబంధించిన



మనుష్యుల్లా వున్నారు. వాళ్ళు కట్టుకొన్న కొత్త చీరలు, ధోవతులు — కోతులకు కొత్తబట్టలు తొడిగినట్లున్నారు!

నన్ను చూడగానే లేచి నిలబడ్డారు. భాష అర్థంకాలేదు కాని నన్ను గురించే ఏదో మాట్లాడుకొన్నారని అర్థమయింది.

'వచ్చావా? రావేమోననుకొన్నాను! ఆహ్వానించిన యిద్దరు అతిథులు వచ్చారు. చాలా ఆనందంగా వుంది' అంది నన్ను చూడగానే దగ్గరికొచ్చి ఆప్యాయంగా కౌగిలించుకొని రాజకుమారి. దాని మొహం వింతకాంతితో వెలిగిపోతోంది.

చిత్రం! వయసు నాలో తెచ్చిన మార్పును అది ప్రతిఘటించినట్లుంది! యిప్పుడు చదివేటప్పటికన్నా అందంగా వుంది.

'ముహూర్తంవేళ మిస్ అవుతానేమోనను కొన్నాను. ఇంకా ఏం హడావుడి కన్పించటం లేదేమిటి?'

రాజకుమారి అడవిలో గాలికి చెట్ల ఆకుల సవ్వడిలా గలగల మృదువుగా నవ్వింది. నన్ను వాకిట్లోకి తీసికెళ్లి వొకాయనను పరిచయంచేసింది.

'ఈయనే నా భర్త. ఇప్పుడే పెళ్లి, వాళ్ళ సంప్రదాయంప్రకారం అయిపోయింది. బాబాయే పౌరోహిత్యం వహించాడు.'

రాజకుమారి ఆ అడవిమనిషినా పెళ్లి చేసుకొంది? మొహం, శరీరం అంతా మొరటుగా వుంది. కానీ కళ్ళల్లో ఏదో కాంతి — పట్టుదల, నిశ్చితత్వంతో కళ్లి మెరుస్తోంది.

'మీరు కనీసం ఓ వారం రోజులైనా యీ అడవి మనుష్యుల ఆతిథ్యం స్వీకరించాలండి' అతని మాట స్వచ్ఛమైన సరస్సులో నీటిలా చల్లగా వుంది. తెలుగు మామూలుగానే మాట్లాడినా ఏదో యాస స్పష్టంగా విన్పించింది.

'థేంక్స్'

అతను అడవిలో పక్షిలా చిత్రంగా నవ్వేడు. థేంక్స్ అనేసి వెళ్లిపోతే వూరుకోము. మేము వూరుకొన్నా వాళ్లు వూరుకోరు.' అల్లంత దూరంలో వున్న నలుగురు ఆడవాళ్ల వైపు చూపేడు. వాళ్లకు ఏమర్థమయిందో ఏమో నావైపు ఆరాధనగా చూస్తున్నవారల్లా స్నేహపూర్వకంగా నవ్వేరు.

వారం రోజులు కళ్ళు మూసి తెర్చినంత వ్యవధిలో దొర్లిపోయాయి. ఆ అడవి మనుష్యుల ప్రేమ వాత్సల్యాలని అభిమానాన్ని తనివితీరా తాగేను. అద్భుతమైన వారి ఆతిథ్యం నా మనసుమీద ఏదో టానిక్కులా పనిచేసింది.

యీ వారం రోజుల్లో రాజకుమారితో ఎన్నో సార్లు మాట్లాడేను. ఎన్నో కబుర్లు చెప్పుకొన్నాం. కాని నా మనస్సును పట్టి పీడిస్తున్న సందేహాల్ని అడిగే ధైర్యం లేకపోయింది. చివరి రోజు ఏదో మాటల సందర్భంలో అదే అంది.

'ప్రేమకూ వ్యామోహానికి భేదం తెల్సిందే యిప్పుడు. యవ్వనంలో వ్యామోహం తొందరగా పుట్టి అంత తొందరగానూ చస్తుంది. ప్రేమ అంకురించి పూర్ణ రూపం చెందటానికి చాలాకాలం పడ్తుంది. చాలామందిలో నడివయసులో ఆ ప్రేమ పూర్ణరూపం చెందుతుంది. ముసలితనంలో భార్యా

అడవి పూలు

భర్తలకు చేదోడువాదోడుగా వుంటుంది.'

దాని భావం నాకు అర్థమయింది. అప్పటి మా ధోరణి వ్యామోహంవల్ల జనించింది. యిప్పటి తన పెళ్లి ప్రేమలోనుంచి వచ్చింది.

రాజకుమారి, దాని భర్త అన్యోన్యంగా వుండటం యీ వారం రోజులూ కళ్లారా చూచాను. వారిది భార్యాభర్తల సంబంధంగా కన్పించలేదు. మంచి స్నేహితుల్లా మెలిగేరు. పరస్పర గౌరవం — ఆరాధన!

'కానీ రాంప్రసాద్‌ని అంత తేలిగ్గా ఎలా మర్చిపోయావే?'

'ఎవరా రాంప్రసాద్?' చాలా తేలిగ్గా అంది.

'కనకదుర్గ గుళ్లో కట్టించుకొన్న మంగళ సూత్రాన్ని అంత తేలిగ్గా మర్చిపోయావా?'

'ఓ! ఆ విషయమా? ప్రేమకు అర్థాన్ని అన్వేషిస్తున్న రోజుల్లో ప్రేమ సూత్రమని కట్టించుకొన్నానే. ఉరితాడని తెలీగానే తెంపిపారేశా. ప్రేమకి ముడులు వుండవే. అతుకులు వుండకూడదు. రెండు గుండెలు కల్సిపోవాలి.'

నిజమే! కానీ యీ అనాగరికపు అడవిజాతి వానిపట్ల దానికి అంత ప్రేమ ఎందుక్కలిగినట్లు? అతనిలో ఏం చూచింది? రూపమా? ధనమా? అధికారమా? విద్యా? అడిగేదెలా??

మొదటి మూడు లేనట్లే కన్పిస్తుంది. అతను పగలస్తమానం అరక పట్టుకొని వ్యవసాయం చేస్తూనేవున్నాడు.

రాధాకృష్ణయ్యగారితోపాటు నేనూ బయలు దేరేను. దోవలో మనసులోనుంచి ఎగిసిపడుతున్న సందేహాలను ఆయన ముందు కక్కేను.

రచయితలకు విజ్ఞప్తి

★ ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురణకు పరిశీలనార్థం మా కార్యాలయానికి చాలా ఎక్కువ సంఖ్యలో రచనలు, బొమ్మలు వస్తూంటాయి. నిబంధనలు పాటించి రచయితలు మాతో సహకరిస్తే తప్ప — ఆయా రచనల వైనం వారికి తెలియజేయడం సాధ్యం కాదని మేము పదే పదే విజ్ఞప్తి చేయటానికి కారణంకూడా అదే.

★ రచనలతోగాక, విడిగా స్టాంపులు పంపడం, స్వయంగా వచ్చి రచనలు, కార్టూన్‌లు యివ్వమని కోరడం చాలామంది చేస్తుంటారు. ఇది చాలా యిబ్బంది కలిగించుతుంటుంది కనుక — తమ రచనతో లేదా బొమ్మలతో స్వంత చిరునామా, హామీ పత్రం ముస్సగునవి, జత చేసి యివ్వడం లేక పంపడం చాలా అవసరం.

★ కార్టూన్‌లు పంపేవారు వారికి తిరస్కరింపబడిన కార్టూన్‌లు తిరిగి కావాలనుకుంటే స్వంత చిరునామాగల స్టాంపు అతికించిన కవరు జత చేసి తీరాలి.

★ గేయాలు పంపేవారు వాటితోపాటు స్వంత చిరునామాగల తపాలా కార్డు జత చేయాలి. గేయాలు త్రిప్పి పంపబడవు. —సం.

ఆయన నవ్వేరు.

'రాజా మొదటినుంచి అందరిలాంటిది కాదమ్మా. ప్రత్యేకత దాని సొమ్ము. ప్రయోగాలు చేయాలని, అందరూ నడవని బాటలో నడవాలని చిన్ననాటినుంచి తాపత్రయం వుండేది. దాని మొదటి ప్రయోగం విఫలమయింది. రెండో ప్రయోగం దానికీ, దేశానిక్కూడా ఆరోగ్యవంతమయినది. దీన్ని నేను ప్రోత్సహించాను.'

'కానీ యీ యీడులో పెళ్లి చేసుకొని ఏం చేద్దామని బాబాయ్‌గారూ?'

ఆయన జాలిగా నావైపు చూచాడు — 'పెళ్లంటే పిల్లల్ని కనటమేకాదు జానకీ. జీవితంలో వొక ధ్యేయంవైపు పయనించటానికి తోడుకూడా. వారిద్దరి ధ్యేయమూ వొకటే. అందుకే వారిద్దరి ప్రేమ ఫలిస్తుంది.'

పుట్టిందగ్గర్నించి నాగరిక ప్రపంచంలో పెరిగి, విద్యావతి అయిన రాజకుమారి ధ్యేయమూ, అడవుల్లో అనాగరికంగా విద్యావిహీనుడిగా పెరిగిన అతని ధ్యేయమూ వొకటెలా అవుతుంది? యిది లెక్చరర్? అతను కర్షకుడు?

'వారంరోజులు వాళ్ళమధ్య వుండికూడా నువ్వు గ్రహించింది యింతేనా?' అన్నట్లు ఆయన నవ్వేరు.

'వృత్తి వేరు. జీవిత ధ్యేయం వేరు. మొదటిది తన శరీర పోషణకోసం. రెండోది మానసిక ఆరోగ్యంకోసం. ఇద్దరి జీవిత ధ్యేయం దీనజన సేవ. అదే వారిద్దర్నీ కలిపిన బంధం.'

నా ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. కానీ మనస్సుకు ఏదో సత్యం లీలగా దృగ్గోచరమవుతోంది.

'కాగితం పూలని చూచి మురిసిపోవటానికి అలవాటుపడ్డ మమ్మాయ్ మనం. అందమైన అడవిపూలలోని సౌరభ్యాన్ని అంత త్వరగా స్వీకరించ లేము.'

రాధాకృష్ణయ్యగారి మాటల్ని మననం చేసుకొనేకొద్దీ నాకు రాజకుమారి ఆకాశమంత ఎత్తుకు ఎదిగి కన్పించసాగింది. నా సందేహాలు తీరిపోయాయి. రాజకుమారి చేసిన సాహసాన్ని హృదయపూర్వకంగా అభినందించాను. దాని అదృష్టానికి అసూయకూడా వేసింది.

రైలు దిగి ఎవరిదోవన వాళ్ళం వెళ్ళేముందు రాధాకృష్ణయ్యగారు నిదానంగా అన్నారు: 'రాజకుమారి లెక్చరర్ ఉద్యోగానికి రాజీనామా యిచ్చిందమ్మాయ్ — దాని భర్తతోపాటు!'

సంభ్రమంగా చూచానాయనవైపు!

'అతను పోస్టుగ్రాడ్యుయేట్. యూనివర్సిటీ గోల్డుమెడలిస్టు. అయినా ఉద్యోగం వదిలేసి యిద్దరూ అడవుల్లో మనుష్యుల జీవితాల్లోకి వెలుగు తీసుకురావటానికి కంకణం కట్టుకొన్నారు.' నాకు నోట మాట రాలేదు.

'అందుకు కారకులెవరో తెల్సా?'

నా మనసు ఆనందంతో ఉత్సాహంతో వెర్రిగా ఉరకలేస్తోంది.

'అతనుకాదు. మన రాజకుమారి! దానిదంతా నా పోలిక. నాకు వారసురాలు.'

గర్వంగా, తృప్తిగా అనేసి చకచకా నడచి వెళ్ళిపోతున్న రాధాకృష్ణయ్యగారి వైపు చూస్తూ ప్రేమ పరమార్థాన్ని గ్రహించాను!

వున్నవి. వాడు తొడుగుకొని వున్న చింకి చొక్కా, నడుము చుట్టూ ఎప్పుడో గొప్పతువ్వాలు నెత్తురుతో పూర్తిగా తడిసిపోయాయి.

క్షణకాలం రామచంద్రుని కన్నులు చీకటు క్రమ్మాయి. ఆ చీకటిలో, అతడు పొత్తికడుపు మీద రోకలిపోటు తగిలిన నిండు చూలాల వలె ఒక ఆర్తనాదం చేశాడు.

దిబ్బ మీద నిలచుని వుండిన కోళ్ళు ఆ కేక విని కకావికలై కొక్కరిస్తూ నలు దిక్కులకూ పారిపోయాయి.

పతనంలో వున్న నాగ దిగ్గున లేచి ట్రాక్టరు వైపు దూసుకు వచ్చింది.

వణకుతున్న చేతులతో రామచంద్రుడు కిష్టుని నడుము మీదున్న తుండు గుడ్డను తొలగించాడు. ఒకొక్క తొడమీద జానెడు పొడవు గాట్లు రెండేసి వున్నాయి. ఒక్కొక్క గాటులోనూ చక్రం పళ్ళు నాలుగు అవలీలగా ఇమిడిపోగలవు. గాయాలు లోయలవలె నోళ్ళు తెరచుకుని ఉన్నవి.


నాగ స్పృహ గోల్పోయి వెనకకు ఒరిగి పడిపోయింది. రామచంద్రుడు నెత్తి నోరు బాదుకుంటూ శవం మీద పడి రోదించసాగాడు.

హరిజనులందరూ శవాన్ని, రామచంద్రుని చుట్టి వృత్తాకారంగా నిలచున్నారు. వాళ్ళలో ఒకడు, "ఇప్పుడు అరిచి కూతలు పెట్టి ఏమి లాభం. ముందు గానే బుద్ధుండాల. నా కొడుకు బిడ్డ నుగని ఇడిసి పెట్టేస్తివి. వాడు చెంగాయి పెట్టేకి ఎరగబడే వస్సు. దానికింగ ఎవ్వరేమి జేసేది" అన్నాడు. మరొకడు దీర్ఘంగా నిట్టూర్చి, "అంతా ఒక్కటే పాపం. జరిగేదంతా నొస్టిన వ్రాసిన ప్రకారం జరుగుతుంది. యాడనో గంగ పట్నంలో పుట్టి, ఈ మునసబుగారి టెంకాయ తోటలో సావాలని నొస్టిన రాసి ఉండింది. అట్నే అయింది." అన్నాడు.

ఆ తండ్రి కౌగిలి చుట్టూ వున్న గుంపు క్రమక్రమంగా పెరగసాగింది. ఒకరి భుజాల మీదొకరు ఎక్కి చూడసాగారు.

చెట్ల నీడలు పొడవవుతున్నాయి. ఎండ వేడిమి తగ్గుతోంది. తారురోడ్డు మీద ఎండమావులు అంతరిస్తున్నాయి.

గుంపులో నిలుచుని ఉన్న ఒక హరిజనుడు వంగి రామచంద్రుని భుజం మీద చెయివేసి; "ఏడిసింది సాలేలే. ఇంకా ఏడిస్తే నీకు సోష తప్పి పోతుంది.' అంటూ అతనిని లేవ నెత్తాడు.



" నేను షూటింగ్ నుండి మేకప్‌లో ఇంటికి ఇలా వచ్చే సరికి ఒక్కసారి నన్ను చూసి మా అమ్మ...!

ఇన్‌క్రెడిబుల్ గాడెస్

(18వ పేజీ తరువాయి)

ఇంతలో ట్రాక్టరు మీద నుండి మునసబుగారు "హోయ్ రామచంద్రా!" అని పిలిచాడు. రామచంద్రుడు వెనుదిరిగి చూశాడు మునసబు "ఇట్లారా" అన్నట్లు చేయి విసిరాడు. హరిజనులు ప్రక్కలకూ, వెనకలకూ తొలిగి దారి ఇచ్చారు. రామచంద్రుడు శవం వద్దనుండి మునసబుగారి సమీపానికి నడిచాడు. అతని నడక ఆకాశంలో ఎగురుతుండిన పక్షి తుపాకీ దెబ్బ తిని, ప్రాణాలు గోల్పోయి నిర్మలంగా, సూటిగా, చైతన్య రహితంగా భూమివైపు సాగుతున్నట్లుగా ఉంది.

మునసబుగారు రామచంద్రుని ముఖంలోకి చూస్తూ "ఏమి మునిగిపోయిందనిరా అట్లా ఏడ్చి గొట్టుకుంటూ ఉంటావు. కష్టాలు మనుషులకు గాక మాకులకొస్తాయా?" అన్నాడు.

ఇంజన్ నుండి వేడి వాయువులు వీస్తున్నవి. రామచంద్రుడు రాతి విగ్రహం వలె నిలుచున్నాడు.

మునసబుగారు డ్రైవింగు సీటునుండి క్రిందకు దిగి, "నువ్వు ధైర్యంగా ఉండి ఆడదానికి ధైర్యం చెప్పాల్సింది పోయి, నువ్వే ఇట్లా ఆగడం చేసి ఏడూ ఆడదానికీ ఏమి తేడా?" అన్నాడు.

శవం చుట్టూ ఉండిన జనం ఇంజన్ వైపు కదిలారు, వాళ్ళందరు మునసబుగారి మాటలను పోడరెల్ల చెవులు చేసుకుని వింటూ తలలూచసాగారు.

మునసబు కళ్ళజోడును తీసి, ఒకచేతిలో కళ్ళజోడును పట్టుకుని మరొక చేతిని నడుం మీద వేసుకుని నేల మీదున్న శవాన్ని కొంత సేపు రెప్పలార్పకుండా చూసి. "ఎవరి బతుకులు మాత్రం శాశ్వతంలే. నువ్వు శాశ్వతంగా ఉండబోతావా? నేనుండాబోతానా? ఎప్పుడో ఒకనాటికి అందరం రాలిపోయేదే. కాదంటే ఒకడు ముందు ఇంకొకడు వెనక." అన్నాడు.

అతడు కళ్ళజోడు పెట్టుకుని, రామచంద్రుని ముఖంలోకి చూస్తూ, 'పరేనీ తల రాతకాడికి ఇట్లాయింది. ఇంగ అయ్యేపని చూడు ఏదో కడుపు శోకం పట్టలేక ఏడ్చినావు. అయ్యింది. అదేకూడదయితే ఎట్ల? జరగాల్సిన పని చూడు పీనుగును దానం చేసేదానికి ఎంత డబ్బు గావాలన్నా వచ్చినన్నడిగి తీసుకో. కాష్టం పెట్టే కాల్చేట్టుగా ఉంటే మా చింత తోపులో కావల్సినన్ని కట్టెలు కొట్టుకో. మనుష్యులు గావాలంటే నా పాలోళ్ళను ఎంతమందిని గావాలన్నా పెట్టుకో." అన్నాడు.

అతడు అక్కడున్న జనాన్నంతా ఒకసారి కలయజూసి, వెనకకు తిరిగి, డ్రైవింగుసీటులో కూర్చుని, మళ్ళీ ఒకసారి రామచంద్రుని వైపు చూసి, "మళ్ళీ యాడనో కూర్చోకుండా అయ్యేపని సరసరా అయ్యేట్లుగా చూడు." అని హెచ్చరించి ఇంజన్‌ను స్టార్ట్ చేశాడు. ట్రాక్టరు రొదచేస్తూ బయలుదేరి, పొగలు చిమ్ముకుంటూ, దుమ్ము లేపుకుంటూ మట్టి రోడ్డు మీద పరుగెత్త సాగింది.

క్షణ క్షణానికీ దూరమైపోతున్న ట్రాక్టరును చూస్తూ రామచంద్రుడు అలాగే నిలుచున్నాడు.

అతని వెనుకనున్న హరిజనుల గుంపులో ఒక నడివయస్కుడు గుంటలు పడిన దవడలను కదలించుకుంటూ, "పుణ్యాత్ముడు గదా మునసబు. అగపాల్లో శ్రీనివాసుడు యంకటేస్పర సామి మాదిరిగ ఆదుకుంటాడు. ఇట్లాటోళ్ళుండబట్టే భూమ్మీద ఇంగా వానలు, వర్షాలు పడతా ఉండాయి. జనం గెంజో, గసో తాగతా ఉండారు" అన్నాడు

రామచంద్రుడు వెనుదిరిగి చూశాడు. ఆ నడివయస్కుడు వంగిన ముఖాకృతితో, వంగిన నడుముతో, క్రిందకు వాలిపోతున్న భుజాలతో నిలచుని ఉన్నాడు అరచేతివెడల్పు గల గోచిను ధరించి ఉన్నాడు. వాని ముఖం మీద లెక్కకు మిక్కిలియైన ముడతలు ఉన్నాయి. ఒక్కొక్క ముడతలోనూ ఏండ్లతరబడి అనుభవిస్తున్న ఆకలి, అవమానం దాస్యం కనిపిస్తున్నవి. (ఇంకా ఉంది

కేళి

కె. రామలక్ష్మి

ఒక పాఠకుడు, నిజామాబాద్

వంటింటి నుండి స్త్రీలకు విముక్తి కలిగే దెప్పుడు ?

స్త్రీలు వంటింటి నుంచి విముక్తి కాదు కోరుతున్నారంట. వంటింట్లో వున్నంత మాత్రాన మనుషులం కామా ? అని ప్రశ్నిస్తున్నారు. [బై ది బై. యిలా ఓ పాఠకుడు అర పాఠకుడు అంటూ రాయకూడదు పూర్తి పేరు, చిరునామా యివ్వడం- మర్యాద. లేకపోతే ఆకాశరామన్న వుత్తరం లాగా వుంటుంది !]

కె. ఎస్. ఎమ్. వరంగల్

నీవు రాసిన కథలకు ఆడవారి పేరు పెట్టినట్టయితే నీ కథలు తప్పకుండా ప్రచురిస్తారని నా మిత్రుడు సలహా యిస్తున్నాడు.....

అయితే మీ మిత్రుడు ఏ ప్రముఖ రచయిత్రో అయివుంటాడు. మీరూ కాస్త అడాన తారం ఎత్తి రచయిత్రిగా పేరూ డబ్బూ సంపాదించండి. పెళ్ళాం, లేకపోతే అక్కో చెల్లెలో, వదినెగారో ఎవరూ లేకుంటే ఏ కే. వే. లక్ష్మిగారో అమ్మమ్మగారో— సమయానికి ఆదుకోక పోతారా?..... ఎటూ బతికున్నవాళ్ళ పేర్లిస్తే— ఓ సుఖం ఉంది. ఏ బహుమతో వస్తే పంపించి అందించుకోవచ్చు.

జి. ఎస్ ఎస్. పెనుమంట

మనసు బాధగా ఉన్నప్పుడు ఏం చెయ్యాలి?

మనసు గుర్రపు కళ్ళేలు ఎప్పుడూ మన చేతులో ఉండాలి. రవుతుకొద్దీ గుర్రం— మనం ఎలా చెప్తే అలా నడిచేలా ఉండని మనస్సు. దానికి దారి ఒక్కటే— మనసు బాధని శరీరపు బాధగా మారే అవకాశం యివ్వకుండా ఉండడమే.

ఎమ్. ఆర్. బండ్లవారిపాలెం

సృష్టిలో విలువైనది ఏది?

డబ్బు. డబ్బు లేనివాడు డబ్బుకి కొరగాడని కదా సామెత!

కె. పి. గిద్దలూరు

నిదానం ప్రధానం— ఆలస్యం అమృతం విషం ఈ రెండింటిలో ఏది అనుసరించాలి

అది సమయాన్ని బట్టి నిర్ణయించుకోవాలి. చీర కొంటానే అంటే తక్షణం బజారుకు పది ... కొనిపెడదామా అంటే నిదానించాలి

ఎల్. జె కె. శ్రీనివాసనగరు

కన్యకాతురికి పెళ్ళి చేసేవరకే కన్నవారి బాధ్యత అంటారు అమ్మానాన్నా. మీరేమంటారు?

పెళ్ళి చేసేసినంత మాత్రాన కన్యకాతురు పరాయిదయిపోదంటాను. కష్టసుఖాలు మొగుడుతో పంచుకున్నా— గుండెల్లో బాధ తల్లికే గద చెప్పుకోగలదు. కట్న వాదనలు పట్టించుకోక పోవడంవల్లే నూతన వధువులు బలిపశువుల్లా అయిపోతున్న గాథలు వింటున్నాం. పెళ్ళి చేయగానే సరిపోదు. తరువాతా సంసారం ఎలా ఉందో చూడ్డమే— మన బిడ్డమీద అభిమానం చూపడం

టి. ఎస్ ఆర్. ఢిల్లీ

మీ ఆడవారికి రెండు నాలుకలంటాను?

రెండే ఏం కర్మ. శతకోటి నాలుకలు— కావాలి మాకు— బతుకు తెరువు సాఫీగా లాగించాలంటే

టి. వి. ఎస్ బి. కె; ఆర్. హెచ్. పెద్దపల్లి

ఓర్పు లేని నీలో మార్పురాదు.

చిత్తం ఓర్పిన పశువుకు లేటు నీరున్నది అనాటి మాట. ఇప్పుడల్లా కాదు— పండినమ్మకి బొక్కిసదే కూలి!.... అన్నదీనాటి మాట.

యు. వి. ఆర్. నర్సారావుపేట

భర్త పిల్లలందు చిత్తముంచక
గృహమునందు మనసు నిల్పనీక
సంఘసేవ యటంచు తిరిగేటు స్త్రీని
ఏమి యనగవలయు రామలక్ష్మి.

అయ్యా— చిత్తగించండి

భర్త పిల్లలందు చిత్తముంచియు
గృహమును స్వర్గసీమ చేసియు
సాటి బడుగు బతుకు బాగు కోరేటి
స్త్రీయె నిజమైన భార్యయనగ—మూర్ఖ!

(గురు లఘువులు కిట్టించడం తెలియదు క్షమించండి మరి!)

వి. ఆర్. ఎస్. చేబ్రోలు


మీరు చెప్పినట్టు మీ అమ్మాయిలు మాట వింటారా ఎదురు చెప్పి సంఘటనలు జరుగుతుంటాయా?

అనవసరమైనందుకు చెప్పవలసి రావాలి? వాళ్ళకు తెలియదా!.... వాదించడం వేరు. ఎదురు చెప్పడం వేరు.....


వై. ఎస్. ఆర్. బిక్కవోలు

ఎన్నిక వేయడంలో ప్రశ్నలలో విజ్ఞానదాయకం అయినవి ఉంటే బాగుంటుంది.

అసలు విజ్ఞానానికి నిర్వచనం ఏమిటి ? నైలునది పొడవు మాస్కో జనాభా అమెరికన్ ప్రెసిడెంట్ పేరే చెప్తే విజ్ఞానదాయకమా? మీ పక్కమనిషిని బాధించే బాధ—చెప్పవంటూ? పై విజ్ఞానంలో ముంచెత్తుతారు— ఆయా దేశాల పబ్లిసిటీ ఆఫీసువాళ్ళు — అంచేత, అవి తక్షణం పాటించ గలిగిన బాధలు కాదు. ఇక— మనిషి గురించీ సమాజం గురించీ, కొందరి సంకుచితత్వాల గురించీ మాట్లాడటం— అవిజ్ఞానమే అయితే— నాకిదే—సులభం



మాకు అందరూ సమానమే



సుందరమ్ ఇండస్ట్రీస్‌లో మేము 'O' రింగ్ లోనూ కోరిన విధంగా పెద్ద సస్పెన్షన్ తయారు చేయటంలోనూ ఎంతో జాగ్రత్త తీసుకుంటాం, బరువు, ఆకారము, పరిమాణము ఏదైనా ఏ రబ్బర్ కాంపొనెంట్ నయినా మీకోసం మౌల్డ్ చేస్తాం — సహజమయిన మరియు కృత్రిమమయిన రబ్బర్ నుంచి.

అనేక పరిశ్రమలలో మేము.

మౌల్డెడ్ రబ్బర్ కాంపొనెంట్స్ ఆటోమేటిక్ పరిశ్రమ నుంచి మైనింగ్ పరిశ్రమవరకూ. ఎలక్ట్రానిక్స్ మరియు టెక్స్‌టైల్ పరిశ్రమలకి, TELCO, MICO, PAL, HM, అశోక్ లేలాండ్ తదితర ప్రఖ్యాతిచెందిన ఉత్పత్తిసంస్థలకి అవసరమయిన ఉపకరణములు. విస్తృతంగా SIRUBBER కాంపొనెంట్లని మేటిగా వాడిస్తున్నదానికి నిదర్శనం.

తగిన విధంగా తయారుచేస్తాం

మీ అవసరాలకు అనుగుణంగా రబ్బర్-కాంపొనెంట్స్‌ని తయారుచేయడంలో మేము ప్రత్యేకత గడించాం. నమూనాలోనూ మరియు పరిమాణములోనూ

వేటి వివరాలు రెండు. తిరుచ్చిలోని BHELకి ట్రనియన్ షాఫ్ట్ బుషింగ్ సస్పెన్షన్స్. బెంగుళూర్‌లోని BELకి షాక్ ఎబ్‌సార్బర్స్.

మీకు ప్రత్యేకమయిన మౌల్డింగ్ కావాలంటే మావద్దకు రండి. మేము చేస్తాం — ఒకే ఒక ఆకారంలో చేయవలసి వచ్చినా

ఆశ్చర్యకరంగా అమ్ముడయే వాటిగురించి మా గ్రంథం అది 'SIRUBBER — మీ అవసరాలకు అనుగుణంగా' అన్న పుస్తకం. రబ్బర్‌తో మేము ఏమి చేస్తాం. అది ఎలా చేస్తాం అన్న విషయాలు తెలిపే పుస్తకం

మాకు ఒక్క వాక్యం వ్రాయండి, పుస్తకం కావాలని. ఒక ప్రతిని పంపుతాం.

SIRUBBER

సుందరమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
ఉసిలం పట్టీ రోడ్, కోచడై, మదురై 625 018

SAA/SI/2526 TEL

సిగ్గు లేదు



పాలడుగు వెంకటేశ్వరరావు

మళ్ళీ - కిష్టిగాడూ, సూరిబాబూ ఆటల్లో దెబ్బలాడుకున్నారు. సూరిబాబు కిష్టిగాడి నెత్తిమీద ఇంత దుమ్ము పోసి, రక్కి పైగా పెద్ద గొంతులో ఏడ్చాడు. అది రుక్మిణి చూసింది. చూసి కోపం ఆపుకోలేకపోయింది. కిష్టిగాణ్ణి దగ్గరకి పిల్చి కసిదీరా తొడపాశం పెట్టింది. వంగదీసి జుట్టు పట్టుకుని వీపు మీద వాణ్ణి గుద్దింది 'వెధవా! ఈ సారి వాడి జోలికి పోతావా?'' అంటూ వాడికి తగినశాస్తి చేసింది. కిష్టిగాడు అన్నీ మౌనంగా భరించేడు. కాని అదంతా యశోదమ్మా చూసింది. యశోదమ్మ ఏమీ అనలేదుగాని రుక్మిణే ఉడుక్కుంది. ఎన్నిసార్లు చెప్పినా అంతే. మళ్ళీ మొదటికే వస్తారు. 'ఒద్దురా' అంటె వినరు దెబ్బలాడుకుంటారు. మరల అంతలోనే కలిసిపోయి ఆటల్లో పడతారు సిగ్గులేదు.

సూరిబాబు రుక్మిణి కొడుకు. రుక్మిణి యశోదమ్మ పెద్ద కూతురు. రుక్మిణి భర్త రామమూర్తికి బందర్లో గుమాస్తా ఉద్యోగం. రుక్మిణి చెల్లెలు రాధ. రాధని స్కూలు మేష్టరుకి ఇచ్చారు. అతను ఈ మధ్యనె గుండెజబ్బు వచ్చి చనిపోయాడు. అందువలన నేనే దిక్కులేని రాధ తలిదండ్రుల పంచన చేరింది. కిష్టిగాడి అసలుపేరు కృష్ణబాబు. వాడి బాబు బతికున్న రోజుల్లో కృష్ణబాబూ దర్జాగానె పెరిగాడు. కాని తండ్రి పోయాక, మతి చెడిన తల్లి పరుల పంచన చేరాక కృష్ణబాబు కిష్టిగాడయ్యాడు.

యశోదమ్మ భర్త బ్రహ్మయ్య గుమస్తాగా ఉద్యోగంచేసి రిటయిరయ్యాడు. ఉన్నంతలో బాగానే పెట్టి కూతుళ్ళిద్దరి పెళ్ళిళ్ళూ చేసేడు. ముద్దు ముచ్చట్లు తీర్చేడు. తలరాత సరిగ్గాలేక ఒక కూతురు తన పంచన చేరింది. కృష్ణారామా అనుకోవాల్సిన రోజుల్లో సంసార భారం భుజాలమీద పడింది. అందువలన బ్రహ్మయ్య తప్పక ఈ వయస్సులో ఏదో కొట్లో పద్దులు రాసి నాల్గురాళ్ళు తేవాల్సిన అవసరం ఏర్పడింది.

పండక్కి రమ్మని రుక్మిణికి ఆమె భర్తకీ ఉత్తరం రాసేడు బ్రహ్మయ్య. రామ్మూర్తి రాలేదు. గాని రుక్మిణి వచ్చింది. రుక్మిణికి రావాలనె వుంటుంది. అదని ఇదని పుట్టింటి నుంచి ఏదో పట్టుకుపోవాలని వుంటుంది. కాని ఈ మధ్యన పుట్టింటికి రావటానికి రుక్మిణికి చిరాగ్గా వుంటుంది. అందుకు కారణం రాధ. రాధకి పిచ్చివాలకం వచ్చింది. ఏదీ పట్టించుకోదు రాధని తన చెల్లెలు అని చెప్పుకోవటానికి రుక్మిణికి అసహ్యం.

కిష్టిగాడికి బ్రహ్మయ్య దగ్గర చేరిక. రోజూ ఆయన వాడికి రాత్రిపూట కాసేపు చదువు చెప్తాడు తొడమీద కూర్చోపెట్టుకుని కబుర్లాడతాడు అది చూడలేదు రుక్మిణి తన బిడ్డ దొరబాబు లాగ వుంటాడు వాణ్ణి వదిలిపెట్టి ముసలాయన ఆ దిక్కులేని వాణ్ణి చేరదియ్యటం రుక్మిణి సహించలేక పోతుంది

'పండక్కి రుక్మిణికి, సూరిబాబుకి బట్టలు తెచ్చాడు బ్రహ్మయ్య నాకూ కావాలని గొడవచేశాడు కిష్టిగాడు ఎంత చెప్పినా వినలేదు ఆ పూట అన్నం తినక ముంకుపట్టు పట్టాడు. అంతకంటె అన్నం దొరకనందువలన వాడికి బట్టలు తేలేక పోయేడు బ్రహ్మయ్య. చివరికి కిష్టిగాడి వీపు పేలింది.

'వెధవకి మంచి శాస్తి జరిగింది' అని సంతోషించింది రుక్మిణి 'లేకపోతే నా బిడ్డతో వాడికి పంతా?' అనుకుంది. ప్రతి దానికీ పోటీ. సిగ్గులేదు. తన బిడ్డ తండ్రి ఉద్యోగి. పరువు ప్రతిష్ఠలు కలవాడు. అంతస్తు వున్నవాడు. అటువంటి తన బిడ్డతో వీడికి పోటీ ఏమిటి? మరి అని చప్పుకుంది.

ఈ ముసలాళ్ళా అంతె. యశోదమ్మకి రాధంటేనె ఎక్కువ ఇష్టం. పక్షపాతం. రాధని తల్లుకుని చాటు మాటున కన్నీరు పెట్టుకుంటుంది. అందుకె రాధ గతి అలాగ అయిందని కసిగా అనుకుంటుంది రుక్మిణి. ముసలాయనకి కిష్టిగాడంటె ఎంతో ఇది. ఆ ఇదిని చూస్తే చిరాకుపడుతుంది రుక్మిణి.

కోపగిస్తుంది: అకారణ మనిపించిన ఆ కోపాన్ని చూసి తెల్లపోతారు వాళ్ళు. అంతే గాని వాళ్ళు మారరు. అందుకే రుక్మిణి పుట్టింటికి రావటానికి గునుస్తుంది. చివరికి తప్పదనుకుని రాక మానదు. వచ్చి ఏదో గొడవ పెట్టుకోక మానదు. ఎంతయినా పుట్టిల్లు. పైగా రావటం మానేస్తే అంద వలసిన కానుకలు అందకుండా పోతాయి.

ప్రొద్దుట కిష్టిగాడు అన్నం దగ్గర పేచీ పెట్టాడు. రుక్మిణే సూరిబాబుకీ, కిష్టిగాడికీ వడ్డించింది యశోదమ్మ పప్పు రుబ్బుతూ వుండింది గిన్నెలో కొద్దిగానె నెయ్యి వుండింది. దాన్ని సూరిబాబు కోస మని రుక్మిణే దాచింది. అందులోదె సూరిబాబుకి వడ్డించింది. తనకూ వడ్డిస్తుందను కున్నాడు కిష్టిగాడు. కాని వెంటనె నేతిగిన్నె తీసికెళ్ళి దాచింది రుక్మిణి.

'నాకూ నెయ్యి కావాలి' అన్నాడు కిష్టిగాడు.

'ఎక్కడుంది? అయిపోయింది' అంది రుక్మిణి.

'ఇప్పుడేగామ్మా సూరికివేసావు?' అంటూ పేచీ పెట్టాడు కిష్టిగాడు.

'అయిపోయిందంటె వినవేరా వెధవా ?!' అంటూ కసిరింది రుక్మిణి. నిజానికి ఆ గిన్నెలో ఇంకా నెయ్యి వుంది. అది సూరి బాబుకోసమనే రుక్మిణి దాచింది. తనకీ కావా లంటాడు వెధవ!

'పోన్లే, వాడికూడా వెయ్యమ్మా' అన్నాడు సూరిబాబు. అంతా యశోదమ్మ కూడ వింటూనే వుంది. 'మంచు వెధవ. అడుగున ఏమయినా వుందేమొ చూసి ఆడి క్కూడ కాస్త విదల్చవే' అంది యశోదమ్మ. యశోదమ్మకి అంతా తెల్సు. తెల్సి కూడ ఇలాగ అంటువుంటుంది—'తన'కి వాడంటే పక్షపాతం. అందుకే రుక్మిణికి కోపం. ప్రేలెడు వెధవ లేడు ప్రతిదానికి పోటీ. వాడంటె రుక్మిణికి అసహ్యం. చివరెంత చెప్పినా లేదు లేదనేసింది కాని వాడికి నెయ్యి వెయ్యనేలేదు. వాడు మధ్యలో అన్నం వదిలి లేచిపోయేడు. బ్రహ్మయ్య వచ్చాక పండగ పూట అన్నం మానేసినందుకు గుద్దులు తిన్నాడు. అయినా వెధవకి సిగ్గులేదు. 'తాత తాత' అంటు ముసలాయన వెనక తిరి గాడు. మరల వాడ్ని చంకనెక్కించుకోటాన్కి ఈ ముసలాయనకీ సిగ్గులేదు!

కనుకనె రుక్మిణికి కోపం.

రుక్మిణికి — ఈ మనుషులూ వాళ్ళ తీరులూ చిత్రంగా అన్పిస్తాయి. సహించరాని విగా కన్పిస్తాయి. కినిసి ఎవరెంత చెప్పినా వినకుండా పండగెళ్ళిన మర్నాడె ప్రయాణం కట్టింది రుక్మిణి. యశోదమ్మా, బ్రహ్మయ్యా మరి నాల్గు రోజులుండిపొమ్మని బ్రతిమాలారు. అయినా రుక్మిణి వినలేదు.

రిక్షా పిలిపించి ఎక్కికూర్చుంది మొండిగా.

ఈ సూరిబాబుకి కూడ సిగ్గులేదు. ఆ కిష్టిగాడిచ్చిన పాతబొమ్మ పుచ్చుకుని వచ్చాడు. వదల్లేక వదల్లేక వాడ్ని విడిచి పెట్టాడు. ఏముందనో!? బ్రహ్మయ్య,



నీ "కథ" "కంచి"కివెళ్ళిందంటే అలా ఏడుస్తావేంటయ్యా !!

మా ప్రింటింగ్ ప్రెస్ కంచిలో వుంది అందుకని పంపాం......

యశోదమ్మ సాగనంపటాన్కి వీధిలో నిల బడ్డారు. వాళ్ళ మధ్యన కిష్టిగాడు గుమ్మా న్నానుకుని పిచ్చి రాధ. పాపం పిచ్చిది. ఏదీ లేదు.

అంతలో — రాక్షసిలాగ ఆ వీధిలోకి దూసుకుంటు వచ్చింది, ఓ లారీ. చూస్తూ వుండగానె దానికి ఎదురుగ పరుగెత్తిన ఓ తాగుబోతు దానికింద పడి చచ్చిపోయాడు. 'అరె! అరె!' అంటు జనం మూగారు. రక్తం వరదలయింది.

రుక్మిణి గుండెలు జలదరించాయి. సూరి బాబుని గట్టిగా గుండెలకి అదుముకుంది. అప్రయత్నంగానె కన్నీరు పొంగి వచ్చింది. ఇంటిగుట్టు లంకకి చేటన్నారు. తన గుండె ల్లోనె దాగివుంది ఆ దావానలం. అది పొంగి గుండెల్ని కాల్చింది.

తన భర్త రామ్మూర్తి తాగుతాడు. తాగి రోడ్డుమీద పడిపోతాడు. ఇంటికి వచ్చి అల్లరి చేసి రుక్మిణిని చావబాదుతాడు. అంతా గుండె ల్లోనె కుక్కుకుంటుంది రుక్మిణి. ఆ దృశ్యం చూసి రుక్మిణికి రామ్మూర్తి జ్ఞాపకం వచ్చాడు. దు:ఖం పొంగివచ్చింది. ఏడ్చి కళ్ళు వత్తుకుంది. అదిచూసి అప్రయత్నం గానె యశోదమ్మ ఏడ్చింది. బ్రహ్మయ్య ముక్కు చీదుకున్నాడు. వాళ్ళని చూసి కిష్టి గాడూ ఏడ్చాడు. అందర్నీ చూసి సూరిబాబు తెల్లమొహంవేసాడు ఏమీలవంది ఒక్క రాధకే.

చూస్తు వుండగానె కళ్ళెదుటే ఇంత ఘోరం జరిగింది! ఒకవేళ తనరాతా తగల బడి రామ్మూర్తికీ ఇలాగ అయితే తన గతే మిటి!? అమ్మో! అనుకుని రుక్మిణి ఏడ్చింది. రుక్మిణి ఎందుకేడుస్తున్నదో తెలీకపోయినా, మరెందుకో అనుకుని మిగతా వాళ్ళు కూడ ఏడ్చేరు. ఏడ్చి కాసేపటికి కళ్ళు తుడ్చు కున్నారు.

'మనిషికి సిగ్గులేదు, బాధ్యత లేదు' అనుకుని మొహం తుడుచుకుంది రుక్మిణి. అలాగ ఏడ్చినందుకు తనమీద తనకే కోపం వచ్చింది. ఆ ఏడ్చిన మిగిలిన వాళ్ళమీదా కోప్పడింది లోలోపలె. కిష్టిగాడు కూడా ఏడ్చాడు. వెధవ!

'ఛీ! ఛీ! సిగ్గులేదు' అనుకుంది.

ఆ క్షణాన ఆ మాటని తనకి అన్వయించు కోవటాన్కి అంగీకరించింది. పోలీసులు వచ్చారు. జనం చెల్లాచెదరయ్యారు. రిక్షా వాడు వచ్చాడు తిరిగి అక్కడి నుంచి. శవాన్ని తరలిస్తున్నారు. రిక్షా సాగిపోయింది మెల్లగా.

యశోదమ్మ, బ్రహ్మయ్య, కిష్టిగాడు చేతులు వూపారు. అవన్నీ సూరిబాబె అందు కున్నాడు. రుక్మిణి మనసు రామ్మూర్తి దగ్గరకి వెళ్లటాన వాళ్ళెవర్నీ ఆమె గమనించ లేదు.

'ఈ మనిషికి ఇక సిగ్గూ శరమూ ఎప్పుడు వచ్చేట్టు?' అంటు దిగులుగా గొణుక్కుంటూ వుంది రుక్మిణి. డాబులో, దర్పంతో, అహంతో పుట్టింట గడిపిన ఈ కాస్త కాలాన్ని మరచి అయోమయంగా దీనంగా గడపవలసిన స్వంత కాపురాన్కి తిరిగి సిద్ధమవుతోంది రుక్మిణి. ఉన్నట్టుండి రుక్మిణికి అన్పించింది తనని తాను పున ర్విమర్శ చేసుకున్నపుడల్లా స్పష్టంగా తనకే తెలుస్తుంది. వాళ్లని వీళ్లని అనుకోటం ఎందుకు? అసలు తనకే సిగ్గులేదు!

సామాన్యుని సణుగుడు

ఆ కాష వాణి వార్తలు !

అన్నిటికన్నా మన తెలుగు భాష కర్ణ కఠోర మైంది [?] అని మనకి అనిపించే క్షణాలు రోజూ, పొద్దున్న మధ్యాహ్నం, సాయంకాలం ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంవారు కల్పిస్తున్నారు.

మన ప్రాంతాలలో వార్తా పత్రికలు చూస్తూంటాం ప్రాంతీయ వార్తలు వింటూనే వుంటాం. కాని, మిగతా రాష్ట్రాలలో తెలుగు వాణిని వినిపించేది ఢిల్లీ ఆకాశవాణి వారేగా అంచేతనే వారు వార్తలు అర్థమయ్యేలా చదివించాలి అని అభ్యర్థన.

"ఆ కాషవాణి వార్తలు" అంటూ చదవటం ఎందుకో మనకి అర్థంకాదు. "ఆకాశవాణి తెలుగులో వార్తలు" అని చదివితే స్టయిలుకి భంగమా ?

ఇక వార్తలు ప్రారంభం అవటానికి ముందుగానే మనం భద్రంగా రేడియో ట్యూన్ చేసి పెట్టుకుంటాముగా! తీరా వార్తలు మొదలయ్యేసరికి – బర బరలు గిర గిరలు – డిస్టర్బెన్సులు ఎక్కువై మొదటి రెండు మూడు వాక్యాలు ఎగిరి పోతూనే వుంటాయి. లేదా మరేదో భాషలో కుంయ్ కుంయ్‌లు కలిసి కొన్ని మాటలు వినపడతాయి. దీనికి స్థానిక రిలే కేంద్రాలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని శ్రోతల మనవి వుండనే వుంది—దాన్ని అలా వుంచండి

వార్తలు చదివేవారు ఒక్కొక్కరొక్కొక్క ధోరణిలో చదువుతారు. ఎవరి స్టయిలు వారిది మనకేం అభ్యంతరం లేదు, కాని మనకి అర్థం కావాలి గదా ... చదివేవారి గాంభీర్యం, వాక్చాతుర్యం లాంటిది మనకి అక్కరలేదు. మనకి "సంగతి" అర్థం అవ్వాలి–అదిచాలు

విశేషాలు మొదట చదివినప్పుడు - గుద్దుకున్న రైలుబండి పెట్టెలు ఒకదానితో ఒకటి ఢీకొని దూసుకు పోయినట్లు – దూసుకు పోతాయి; ఆ నాలుగైదు వాక్యాలూ ... ఎందుకో ?..

దేశానికి కాంగ్రెసు వినా మరో మార్గం లేదని ఒక బహిరంగ సభలో ప్రధాని అన్నారు భద్రతా మండలి చర్చలో ప్రతిష్టంభన ఏర్పడింది ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని ఎన్నికల కమిషనర్ చెప్పారు. అలాంటి వాక్యాల మధ్య కామాలు ఫుల్‌స్టాపులు లాంటి వేమీ వుండవు. [ఇవి వార్తలలోని నిజమైన వాక్యాలు కావు... కేవలం ధోరణి చెప్పటానికి రాసిన వాక్యాలు.]

ఒకరేమో శకారాన్ని 'ష' కారంగా 'స' కారాన్ని 'హ' కారంగా చదివితే ఇంకొకాయన, తెలుగు మాష్టారికి భయపడ్డ పిల్లవాడు ఎక్కాలు అప్పజెప్పినట్లు – సుమతీ శతకం అప్పజెప్పినట్లు పావుగంట చదవవలసిన "టెక్స్టు"ని పదినిమిషాల్లోనే లాగించేయమని యిస్తే చదువుతున్నట్లు "యమ స్పీడు"గా చదివేస్తూంటారు. అసలే తెలుగు భాషకి "వడి" యెక్కువ దానికి తోడు ఆయనగారు "కీ" ఎక్కువ యిచ్చేస్తారు... ఒక్కముక్క స్పష్టంగా వుండదు.

వార్తలు చదువుతూ మరొకరు సన్నాయి నొక్కులు నొక్కుతూంటారు మధ్యలో – యింతకీ వారు "అన్నారు" అన్న మాట మొదట పూర్తిచేసిన వాక్యానికా ? లేదా తరువాత ప్రారంభించిన వాక్యానికా అన్నది అనుమానం వస్తుంది ... "అన్నారు" క్రియాపదమేగాని పదాలను కలిపే 'అంటే' కాదుగా...


"బరంపురం వెళ్ళి తెలుగు మరిచి పోయావా ?" అన్న తెలుగు సామెతలాగ ఢిల్లీ వెళ్ళాక మన న్యూస్ రీడర్‌లు తెలుగు భాషాసౌకుమార్యాన్ని, ఉచ్చారణా మాధుర్యాన్ని మరిచిపోతున్నారా? అన్న అనుమానం కలుగుతున్నది.

ప్రాంతీయ వార్తలు చదివేవారు తాపీగా చదువుతారు – బహుశా కేంద్ర వార్తలు ముఖ్యమైనవని గనుక 'డమటిక్‌గా' ఎమోషనల్‌గా చదవాలి అన్నారేమో అధికార్లు. ఎన్నోసార్లు తెలుగులో వార్తలువిని అర్థంగాక యింగ్లీషు వార్తలు వచ్చేదాకా "కాసి" అవి పెట్టుకు వినేవాళ్ళు కూడా వున్నారు! ..

ఢిల్లీ కేంద్రం నుంచి వినిపించే తెలుగు వార్తలు 'లాజా'గా— తేట తెనుగులో శ్రావ్యంగా— అర్థం అయ్యేలాగా తాపీగా వుండాలేగాని- స్టైలు చూపి— తెలుగు వార్తల స్టైలే గనుక- యివి తెలుగు వార్తలే, మళయాళం వార్తలు గావు" అనుకోవాలి అన్న తీరున వుండకూడదు...

మన మిమిక్రీ కళాకారులు కేవలం వార్తలు చదివేవారిని రేడియోలో కొంతమంది అనవున్సర్‌లనీ ఎందుకు తమ వినోద ప్రదర్శనాలకు ఎన్నుకుంటున్నారు?.. అన్నది బాగా ఆలోచించి చూస్తే— వీరి ఉచ్చారణలో చిత్ర విచిత్ర గతులు వుండి— మన భాష మనకే అర్థంకాక ఖూనీ అయిపోయిందని?... తమ మిమిక్రీ ద్వారా వారు చెబుతున్నారను కోవలసి వుంటుంది.

ప్రాంతీయ భాషలలో వార్తలు చదవటానికి ఆ యా భాషల ఉచ్చారణ అర్థమయ్యే అధికారులను పెట్టి మరీ, కంట్రోలు చేయాలి... న్యూస్ రీడర్‌లు అందరికీ అర్థం అవడానికే తమ 'పఠనం' అన్న సంగతి సదా గుర్తుంచుకోవాలి... –వీరాజీ



సంఘపురాణం

7. సమితిరక్షణ

కవనశర్మ



సుబ్బారావుకి, ముఖ్యమంత్రి చేత శంఖుస్థాపన చేయించాక ఏం చెయ్యాలో పాలుపోలేదు. అతను రాయిమీద తన పేరు వేయించుకొన్నాడన్న కారణంగా రెడ్డితోసహా సభ్యులందరు వ్యతిరేకం అయ్యారు. "భవన నిర్మాణానికిగాను మీ సహాయం కావాలి. ఇట్లు అధ్యక్షుడు సుబ్బారావు" అంటూ ఉత్తరాలు వ్రాసాడు ఆంధ్ర ప్రభుత్వానికి. దేవస్థానాలకి, ఆంధ్రరాష్ట్రంలోఉన్న డబ్బున్న ప్రముఖులకి కాని జవాబులు రాలేదు.

కనిపించిన వాళ్ళంతా "ఈ మధ్య సమితి కార్యక్రమాలే లేవా? యీ యేడాది ఏ నటుడిని పిలుస్తున్నారు? ఎవర్ని పిలిచినా మాకో అయిదు పాస్‌లు కావాలి" అంటూ అడగటం మొదలుపెట్టారు సుబ్బారావుకి మరో నటుడిని పిలిచి సన్మానం చెయ్యటానికి మించిన గత్యంతరం లేకపోయింది. ఆ సందర్భంగా నాటికల పోటీ నిర్వహిస్తున్నామని ప్రకటించినా నటులెవరు నాటిక వేయబోయి ఫూల్ అవడం ఇష్టంలేక ముందుకు రాలేదు. చాలా మంది ప్రేక్షకులకి సినిమా నటుడు వస్తే చాలు నాటికల గొడవ పట్టదు. కాని సినిమా నటుడిని పిలవటానికిన్నాళ్ళు నాటికల పోటీ ఒక సాకు. "వీళ్ళు నాటకాలెయ్యకపోతే నాకేం. ఈసారి కాస్త గ్లామరున్న నటిని పిలుస్తాను. ఆవిడొచ్చి స్టేజిమీద అందంగా కూర్చుంటే అంతకుమించి చూడ్డానికి ఎవరు మాత్రం కోరుకుంటారు?" అని సుబ్బారావు ఆలోచించి అల్లాగే ఏర్పాటు చేసాడు.

జనం విరగబడ్డారు. అందులో చందాలు కట్టిన సభ్యులు తక్కువ. వి. ఐ. పి. లు ఎక్కువ. ముఖ్యులకు ప్రవేశం ఉచితం. ఇతరులు, సభ్యులు కొంత రుసుము చెల్లించాలి. ఆ విధంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అయిన ఖర్చు వచ్చిన రాబడికంటే హెచ్చయింది. అయితే భవననిర్మాణ కార్యక్రమానికిగాను విడిగా పెట్టిన డబ్బులోంచి భవన శంఖుస్థాపనకి కమిటీ, జనరల్ బాడీల అనుమతులతో విత్ డ్రా చేసిన సొమ్ములో కొంత మిగలటంవల్ల అది ఇక్కడ సర్దేసాడు సుబ్బారావు. కాని దాంతో సుబ్బారావు దగ్గర ఉన్న సమితి డబ్బు పూర్తిగా ఖర్చు అయింది. యీసారి సర్వసభ్య సమావేశం అంటూ జరిగితే తనకి నష్టమేగాని లాభంలేదు. తెలుగు సమితి పట్టిపోయింది. ఫిక్సెడ్ డిపాజిట్‌లోంచి డబ్బు తియ్యటానికి సభ్యులు ఒప్పుకోరు!

రామనాథం తిరిగి వచ్చాడు. సుబ్బారావు తన సభ్యత్వంతోసహా రాజీనామా ఇచ్చి సమితికి తన పట్ల కృతజ్ఞతలేదని తను సమితికి ఎంతో చేసి నలుగురిలో చాలా పరపతి పెంచానని అన్నాడు. కార్యక్రమాలకి ఉచిత ప్రవేశం పొందిన పెద్దలు "మరే" అన్నారు.

రామనాథం వచ్చాక పరిస్థితులను అర్థం చేసుకొన్నాడు సభ్యులకి చందా కట్టడం వల్ల వచ్చిన లాభం ఏం లేదు, ఎందుకంటే సమితి ఏడాదికోసారి చేసే సినీనటుని సన్మాన కార్యక్రమానికి ఎల్లాగో టికెట్టు కొనుక్కొనే వెళ్ళాలి అందుకని అయిదుగురు కమిటీ సభ్యులు మరోపదిమంది అమాయకులు మాత్రమే సభ్యత్వం కడుతున్నారు. పాతికమంది జీవిత సభ్యుల జీవితచందాని సుబ్బారావుఖర్చు పెట్టేసాడు మామూలుగా ఈ సొమ్మని ఫిక్సెడ్ డిపాజిట్‌లోవేసి. సమితి వచ్చిన వడ్డీ తినాలి కాని ఈజీవితసభ్యులు ఇకమీదట కమిటీలకు 'వృద్ధభారాలు' దానికి జీవితసభ్యులు బాధ్యులు కారు. పైగా భవన నిర్మాణం చేపట్టాలి దానికి అయిదేవేలున్నాయి.

ఈసందర్భంగా అత్యవసర సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశాడు. అందులో రంగారావు ఉద్రేకంగా మాట్లాడాడు. "ఈనాడు మనసమితి ఇల్లా ఉండంటే కారణం మనమే మనకు కావలసిన వాటికి మనం మనశక్తిని నమ్ముకోలేదు ఈఊళ్ళో యాభైవేలమంది తెలుగు వాళ్ళున్నారు. అందులో అయిదువేలమంది అయిదేసిరూపాయలు చొప్పున మరో అయిదు వేలమంది ఒకరూపాయిచొప్పునా ఇచ్చినా ముప్పై వేలవును. పది వేల మందిని చందాలు అడగటం కష్టం అనీ అందుకని ఏ సినిమా నటుడో, ఆంధ్ర

ప్రభుత్వమో, ఏదో దేవస్థానమో మనకి అంత మొత్తం ఇవ్వాలని ఆశించి. అదృష్టా, నికి అడ్డదారులు వెతికాం. నాలుగు సంవత్స రాలు వ్యర్థపుచ్చాం. డబ్బున్న వాళ్ళ దగ్గ ర్నుంచి డబ్బు వసూలు చెయ్యటం చాలా కష్టం. వాళ్ళు అడిగిన వాళ్ళకలా చెయ్యి విదల్చకపోవడం వల్లే వాళ్ళు డబ్బున్న వాళ్ళుగా మిగిలేరు. అందుకని వాళ్ళని తప్పు పట్టను. వాళ్ళేదో పొడిచేస్తారని నమ్మిన వాళ్లది తప్పు. వాళ్ళు పది పైసలిచ్చారంటే దానివల్ల ఒక రూపాయి లాభం ఉంటేనే ఇస్తారు. సినిమా వాళు కూడా మనుష్యులే. ప్రపం చంలో ప్రజాశక్తి, ధనశక్తి అని రెండు

న్నాయి. మొదటిశక్తి రెండోదాన్ని సంపాదించ గలదు కాని రెండోది మొదటిదాన్ని సంపాదించలేదు.

బందరులో జాతీయ కళాశాల కోసం మహామహులంతా వీధుల్లో జోలెకట్టి ముష్టెత్తి విరాళాలు సంపాదించేవారని మా నాన్నగారు చెప్తూ ఉంటారు. మనం అలాగే సంపాదిద్దాం. మనకి పెద్దలిచ్చే భూరి విరాళాలు వద్దు ప్రపంచాగ్నికి సమిధ నొక్కటి ఆహుతిచ్చే అల్పులు చాలు చలిచీమల సహాయం చాలు. బలవంతమైన సర్పము పడగ నీడ వద్దు. వింటారా ?''

''ఇన్నాళ్ళు వేరే మార్గాలు ప్రయత్నించాం ఈ మార్గం తొక్కి చూడవచ్చు'' అన్నారు రెడ్డి వెంగన్నారావు రామనాథం ఒప్పుకున్నాడు

''ఇంటింటికి నేను తిరగలేను. మా అమ్మాయికి ఎమ్మే ఫైనలు పరీక్షలు కూడాను'' అంది పద్మావతిదేవి.

రంగారావు, రెడ్డి, వెంగన్నారావు, రామనాథం బొచ్చెలు పుచ్చుకొని జోలె కట్టుకొని వీధి వీధి తిరిగారు. అందరు ఒకట్లు రెండ్లు పడేసారు. మరికొందరు అయిదులు పదులు ఇచ్చారు. అరవలు, కన్నడిగులు కూడా రంగారావడుగుతున్నాడనో, వెంగన్నారావన్నాడనో వాళ్ళకి తోచింది వేసారు.

''నేను తెలుగు సమితికి కష్టపడి సంపాదించిన పరపతి ఈ నాటితో గోవిందా. ఈ ఊళ్ళో పెద్దలంతా ముక్కుమీద వేలేసుకొని నాకు పోన్లు చేస్తున్నారు. నేను తలెత్తుకొని తిరగలేకపోతున్నాను'' అనడం మొదలు పెట్టాడు సుబ్బారావు.

ఇన్నాళ్ళు వి.ఐ.పి లుగా ప్రతికార్యక్రమానికి అధిక సంఖ్యలతో తరలివచ్చిన వారిళ్ళముందు తెలుగు సమితి సభ్యులూ రేగుతుంటుంటే వాళ్ళకి ప్రాణ సంకటమై, అయిదో పదో రాల్చి అల్లా ఇవ్వాల్సి వచ్చినందుకు గిలగిలలాడి పోయారు. తెలుగు సమితి మరీ ముష్టిసమితై పోయిందేమిటని సుబ్బారావుకి ఫోను చేసారు వాళ్ళకి సినిమా నటులని, దేవస్థానాలని దేబిరించడం ముష్టిగా అనిపించలేదు. ఎందుకంటే వాళ్ళ జేబుల్లో డబ్బులకి రెక్కలు రావాల్సిన ప్రమాదం ఉండదు, ఆ యాచన వల్ల.

వివరేమనుకొన్నా జగన్నాథ రథ చక్రాలు సాగిపోయాయి. తెలుగు ప్రజల ఉత్సాహం పొంగి పొర్లింది. అందులో పడి స్వార్థపరులు

సొంత విద్యుచ్ఛక్తితో పనిచేసే లిఫ్టు

అమెరికాలో ఒక కొత్తరకం ఎలివేటర్ (లిఫ్టు) తయారు చేశారు. ఇది మనుషులు పైకీ, క్రిందికి పోతూ, వస్తూ పనిచేసే ఎలివేటర్ ప్లాట్‌ఫారమ్. దీన్ని అవసరం లేనప్పుడు మడత పెట్టి ఉంచుకోవచ్చు. అవసరమైనప్పుడు విడదీయవచ్చు. దీని ప్లాట్‌ఫారమ్ పొడవు 20 అడుగులు, వెడల్పు 10 అడుగులు. దీని పేరు వైట్ ఇ-లిఫ్. వాకేగన్ (ఇలినాయ్ రాష్ట్రంలోని స్మిత్ టూల్ కంపెనీ దీన్ని తయారు చేసింది.

దీనికి ఒక డీజిల్ జనరేటర్‌ని అమర్చారు. ఈ జనరేటర్ నుంచి ఉత్పత్తి అయ్యే కరెంటుతో ఇది అన్ని పనులు చేయగలదు.

దూరంగా కొట్టుకు పోయారు. సంవత్సరం తిరిగేసరికి తెలుగు సమితికి తనది అంటూ భవనం ఏర్పడింది, దాని ప్రారంభోత్సవానికి సుబ్బారావు తనంతట తనేవచ్చి అందరి దృష్టి శంఖుస్థాపన ఫలకం వైపు తిప్పుదామని చూసాడు. ఎవరూ సుబ్బారావుని పట్టించుకోలేదు. తెలుగు వాడిగా పుట్టిన పుణ్యంవల్ల అతన్ని ఎవరు ''ఎందుకు వచ్చావు పో!'' అన్లేదు. వెంగన్నారావు ఫలకాని కడ్డంగా సున్నం డబ్బా దొర్లించాడు.

ఆంధ్ర ప్రభుత్వం తెలుగు ప్రపంచ మహాసభ సందర్భంగా గ్రంథాలయం పెట్టుకోమని ఓ వెయ్యి పుస్తకాలిచ్చింది. ''నేను పూర్వం రాసిన ఉత్తరాలిన్నాళ్ళకి ప్రభుత్వం కంట పడ్డాయన్నమాట'' అని సుబ్బారావు కనిపించిన వాళ్ళందరితో చెప్పారు.

అందరు మొహాలమీదే నవ్వారు !


చీమల పేటలో నిర్మించిన భవనం ఊళ్ళో అందరు తెలుగు వారికి కేంద్రం అయింది. ఆర్భాటం లేకుండా అక్కడ తెలుగు వారికి కావలసిన కార్యక్రమాలు నడుస్తున్నాయి. ఉత్త కబుర్లు చెప్పరెవరూ అక్కడ. తెలుగు వాళ్ళకి గట్టిమేలు తలపెట్టి దృఢ నిశ్చయులై పనిచేస్తున్నారు. ఎవరు? తెలుగువాళ్ళే!

తుదిపలుకు

ఇప్పటికే విస్తరించిన రచనలో చెప్పనవి, చాలా ఉన్నాయి కార్యవర్గ సభ్యులు కొందరు పదవులను పట్టుకొని ఎలా వేళ్ళాడారో చెప్పలేదు. కొందరు సభ్యులు కార్యవర్గ సమావేశాలలో నిర్ణయాలు తమ కనుకూలంగా ఉండే పక్షంలో ఎంత తొందరగా వాటిని రికార్డ్ చేస్తారో లేనిపక్షంలో ''మనకి ప్రస్తుతానికి ఏకాభిప్రాయం కుదరలేదు అందుకని సమావేశాన్ని మరోసారికి వాయిదా వేస్తున్నాను'' అని ఏవిధంగా కప్పదాటు వేస్తారో చెప్పలేదు. సర్వసభ్య సమావేశాల్లో తప్పదీయుల్పనోరు ఎల్లానొక్కాలో నిజమైన అభ్యులకి కరతాలమలకం. ఇవన్నీ చెప్దామనుకొన్నా ఇదో థీసిస్ అంత పెద్ద రచన అయిపోతుందని మానేస్తున్నాను.

దానికి పాఠకులు నన్ను క్షమించాలి.

(అయిపోయింది)





వారఫలం

మహేష్

1-4-1977 శుక్రవారం మొదలు
7-4-1977 గురువారం వరకు

మేషం :- సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

వృషభం :- స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. ఎవరితోను మాట పట్టింపులు తగవు. స్త్రీలకు — పుణ్యకార్యాలు చేస్తారు. విలాస వస్తువులు కొంటారు

మిధునం :— మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు— బంధుమిత్రులను కల్సుకొంటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

కర్కాటకం: మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. రావలసిన డబ్బు అందుతుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు వారం ఆఖరులో మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

సింహం :- వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజన గల సంభాషణలను జరుపగలరు. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

కన్య :- చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. వృత్తిలో శ్రమ కలుగుతుంది వారం మధ్యలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

తుల :- మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వ్యతిరేకమైన వార్తలను వింటారు. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు - ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృశ్చికం :- వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. పుణ్య కార్యాలు చేస్తారు. రావలసిన డబ్బు అందుతుంది. వ్యాపారంలో నూతనావకాశాలు లాభిస్తాయి. వారం ఆఖరులో అనవసరమైన శ్రమ కలుగుతుంది. స్త్రీలకు— దైవకార్యాలు నెరవేరతాయి. అలంకార వస్తువులు కొంటారు.

ధనుస్సు :- అనుకూలమైన వార్తలను వింటారు. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. మీ ప్రయత్నాలు ఫలించగలవు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మకరం :— చికాకులు యేర్పడతాయి. చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. వారంమధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అధికారులవలన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. విలాస వస్తువులు కొంటారు.

కుంభం— మీ ఆలోచనలు ఫలిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. సాటివారిలో గౌరవం లభించగలదు.

మీనం :— మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ఆడంబరం కోసం వ్యయం జరుగుతుంది. రావలసిన డబ్బు అందుతుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. స్త్రీలకు- కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

రాలిన ముత్యాలు

.......శ్రీ సోమసుందర్.......

ఆకాశం కన్న విశాలమైంది మనస్సు
సాగరం కన్న గంభీరమైంది తమస్సు
ఆకాశం, సాగరం, ధ్వాంతం -
ఈ త్రితయాన్ని
కలిపి మనస్సు ప్రభామండలంలో
చేర్చావా తేజస్సే!

అవీ - ఇవీ - అన్నీ

తోలుబొమ్మల కళాకారుడు

ప్రొఫెసర్ సెర్గీ ఒబ్రాజుత్సోవ్ సోవియెట్ సెంట్రల్ పప్పెట్ [తోలు బొమ్మలు] థియేటర్ డైరెక్టరు, నిర్మాత, వ్యవస్థాపకుడు, 75 ఏళ్ళయువకుడు. భారతదేశంలో కూడా ప్రదర్శనలు యిచ్చారు.

ప్రేక్షకులు పిల్లలు అయితే విజ్ఞానదాయకమైనవి,



పెద్దలయితే వినోదాత్మకంగా ఉండే ప్రదర్శనలు నిర్వహిస్తారు.

స్వయంగా అనేక తోలుబొమ్మల్ని రూపొందించారీయన. 1931లో తోలుబొమ్మల థియేటర్ స్థాపించారు. ఈ 45 ఏళ్ళలోనూ 30 వేల తోలుబొమ్మలాటల్ని ప్రదర్శించారు. వాటిని 1,50,00,000 మంది ప్రేక్షకులు తిలకించారు. ఈ థియేటర్‌లో రోజుకు మూడు ప్రదర్శనలు వుంటాయి. ఇంతవరకూ ఏ ప్రదర్శనలోను ఒక్కసీటు కూడా ఖాళీలేదు.

ఈ పప్పెట్ థియేటర్ ప్రపంచంలో కెల్లా అతి పెద్దది.

మ ధు మం జ రి

తెలుగు సాహితీ సమాఖ్య, తాడేపల్లిగూడెం వారు తమ చతుర్థ వార్షికోత్సవ సందర్భంగా వెలువరించిన సాహిత్య సంచిక 'మధుమంజరి' ద్వితీయభాగం మా కార్యాలయం చేరింది. 88 పేజీలు గల ఈ సంచిక వెల తెలియదు. వివరాలకు ప్రధాన కార్యదర్శి, తెలుగు సాహితీ సమాఖ్య, తాడేపల్లిగూడెంకి వ్రాయవచ్చు.

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతకము

రచన : భల్లం తిరుపతిరాజు, 22 పేజీలు, వెల : అమూల్యము, ప్రకాశకులు : శ్రీ తాడి నాగిరెడ్డి, హెడ్‌మాస్టర్, జడ్. ఎస్. పి. ఆర్. హైస్కూలు, పెనుగొండ, ప. గో. జిల్లా.

ఖర్గపూర్‌లో ఘంటసాలకు శ్రద్ధాంజలి

ఫిబ్రవరి 11 వ తారీఖున 'ఘంటసాల స్మారక పాటల పోటీలు' కార్యవర్గమువారు ఖర్గపూర్‌లో సమావేశమై కీర్తిశేషులు పద్మశ్రీ ఘంటసాలకు శ్రద్ధాంజలి ఘటించారు. ఆనాడు ప్రముఖ సినీ సంగీత దర్శకుల నేపథ్య గాయకుల సమక్షంలో తృతీయ పాటల పోటీలు జరుపుటకు తీర్మానించారు. సభకు శ్రీ వి. ఎ. రామారావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. ఎస్. రావుగారి ప్రార్థనా గీతంతో కార్యక్రమం ప్రారంభమైనది. శ్రీ ఎస్. వి. సుబ్బారావుగారితో సహా పలువురు సభ్యులు ఉపన్యసించారు. శ్రీ పి. ఎస్. ఎస్. మూర్తిగారు జాతీయగీతం ఆలాపించారు. (ఎ.వి.) ★

లంకాదహనంలోని అంతరార్థం

“ఉల్లంఘ్య సింధోస్సలిలం సలీలం
యశ్శోకవహ్నిం జనకాత్మజాయాః
ఆదాయ తేనైవ దదాహ లంకాం
నమామి తం ప్రాంజలిరాంజనేయమ్.”

ధర్మపథం

ఆంజనేయుణ్ణి స్తుతించే శ్లోకాలలో ప్రధానమైన శ్లోకం ఇది. దాటరాని మహా సముద్రాన్ని ఏమాత్రమూ ఆయాసం లేకుండా సులభంగా, విలాసంగా, దాటి, సీతాదేవి మనస్సులోని దుఃఖాన్ని దహించిన ఆంజనేయునికి చేతులు జోడించి నమస్కారం చేస్తున్నారు— అని దీని అభిప్రాయం.

హనుమంతునికి శ్రీరామునియందు భక్తి విశ్వాసాలు ఎక్కువ. అతనికి సముద్రం దాటగలిగినంత శక్తి, రాక్షసులతో ఒంటరిగా పోరగల ధైర్యసాహసాలు శ్రీరామ నామస్మరణ వల్లనే లభించాయి. శ్రీరాముడు అతనికి గురువు. ఆ గురువునకు కూడా ఈ శిష్యుని పై వాత్సల్యం ఎక్కువ. హనుమ సీతాదేవిని తప్పకుండా కనుగొనగలడనీ, ఆమెతో సంభాషించి ధైర్యం చెప్పగలడనీ శ్రీరామునికి ప్రగాఢమైన విశ్వాసం ఉన్నది. అందువల్లనే వేరెవ్వరి చేతికి (అంగద, జాంబవంతులకు) ఇవ్వకుండా ముద్రికను అతని చేతికే ఇచ్చాడు. హనుమ అనుకున్నదానికంటే అధికమైన పనినే సాధించాడు. చూచి రమ్మంటే కాల్చి వచ్చాడు. గురు కృప ఎట్టి పనినయినా సాధింప జేస్తుంది అని దీనివల్ల మనం తెలుసుకోవచ్చును.

ఈ లంకాదహన వృత్తాంతంలో ఒక అంతరార్థం ఇమిడి ఉన్నదని అభిజ్ఞుల అభిప్రాయం. శిష్యునికి గురువుగారి అనుగ్రహం ముఖ్యం. ఆ అనుగ్రహం ఉంటే సముద్రాన్ని సులభంగా దాటవచ్చును. మనస్సులోనుంచి శోకాన్ని పెరికివేయవచ్చును. (అగ్ని ఎలా మండిస్తుందో, శోకం ఆ విధంగానే మనస్సును ఎంతో పరితపింప జేస్తుంది.) హనుమ సీతాదేవి శోకాన్ని మనస్సునుండి తీసివేసినట్లు శిష్యుడు దుఃఖాన్ని పోగొట్టుకొనగలడు. శరీరం నవద్వారయుతమైన పురం. ఇది లంకాపురికి సూచకం. శిష్యుడు జ్ఞానాగ్నిచేత శరీర పురాన్ని దగ్ధం చేస్తాడు. భౌతికంగా శరీరం దగ్ధమవుతుందని కాదు, ఈ శరీరం ఉన్నా ఒక్కటే–పోయినా ఒక్కటే! అనే విరక్తి భావం ఏర్పడుతుందన్నమాట.

హనుమంతుడు విజయం పొందినట్లే శిష్యుడున్నూ తన సాధనలో కృతార్థుడౌతాడు. అయితే హనుమంతునికి శ్రీరామునియందు ఎట్టి ప్రగాఢ భక్తి విశ్వాసా లున్నవో, శిష్యునికిన్నీ గురువుపయి అట్టి ప్రగాఢ భక్తి విశ్వాసాలు ఉండాలి.

— బులుసు వేంకట రమణయ్య

ఉత్తరాలు

(5వ పేజీ తరువాయి)

"హేనా" ముఖారవిందంతో వెలువడిన 18-3-77 సంచిక విరిసిన మొగ్గలా ఉంది. "కాళిదాసు కాళీదాసు" కథ చదువుతుంటే కన్నుల వెంట ప్రవహించే జలపాతంలా తారాయి. ముక్కుపచ్చలారని కన్నెపిల్ల కాముకుల హాస్టల్‌లో చిక్కి పర పురుషుంతా వరి తనివితీరా అందించి ఎండిపోయిన గాపంటక బ్రతుకేలా ఉంటుంది. మగవాడు ఎన్ని తప్పులు చేసి చివరికి తనతప్పునెరిగి కనికరించడం మాత్రం అనవసరంలో తెలియజేస్తుంది. మిగతా కథలు కూడా అంతంతగానే ఉన్నాయి. సినిమా విశేషాలను శ్రీనివాస్‌గారు ప్రతివారం వాలచక్కని విషయాలను అందిస్తున్నారు.

కె. ప్రభాకర్, ఎ. సరోజ, ప్రియంవద, [జనగాం]

11.3.77 పత్రికలో 'రానిబాకీలు' 'బయల్పడిన సత్యం' కథలు మాకు బాగా నచ్చాయి. 'అనస్వరం' కథ అసహజంగా వుంది. సీరియల్స్‌లో 'మూగదిక్కు' మొదటి పచ్చే సంచిక కోసం ఎదురుచూసేలా చేస్తున్నదనటంలో సందేహం లేదు. ధర్మపథం ఒక్క విజ్ఞాన దాయకంగా వుంటున్నది. ఇంత మంచి పత్రికను అందిస్తున్నందుకు మీకు మా యొక్క ధన్యవాదాలు.

ఎస్. హరబన్స్‌సింగ్, వై. అశోక్‌కుమార్ (కరీంనగర్)

డాక్టరు కేశవరెడ్డి రాస్తున్న ఇన్‌క్రెడిబుల్ గాడెస్ చదువుతావుంటె మా జిల్లా (చిత్తూరు)లో వున్నట్లే వుంది. వీళ్ళు చాలా చదివి ఊరికిటూరంగా వుంటె కూడా దినమూ జరిగే విషయాలు ఊర్లల్లో కన్నా చాలా గ్యాపకంగా రాశారు. రామచంద్రుడు ఊరువొదిలి వస్తుండే దృశ్యాన్ని కళ్ళకు కట్టినట్టు రాశారు. చివరకేమవుతుందో వేచిచూద్దాం.

పి. వి. ఆర్. రెడ్డి (కె. జి. యఫ్.)

ఉత్తరాలు : పాఠకులకు మనవి

★ ఉత్తరాలు క్లుప్తంగా తెలుగులో వ్రాసి చివర స్పష్టంగా తమ పేరు చిరునామా వ్రాయాలి.

★ సంతకాలు పెడితే పేరు అర్థం కాదు కనుక దాని క్రింద పూర్తి పేరు కూడా వ్రాయాలి.

★ ఉత్తరాలు తిప్పి పంపమంటూ కొందరు స్టాంపులు పంపుతున్నారు. ఉత్తరాలు తిప్పి పంపడం సాధ్యం కాదు.

★ వచ్చిన అన్ని ఉత్తరాలు వేయడం ఎప్పుడూ సాధ్యం కాదు. కొన్నింటిని సంక్షిప్తం చేసి వేయవలసి ఉంటుంది. కూడా. ఏ ఉత్తరమైనా వ్రాసేవారి చిరునామాలో నాడా ఉండటం అవసరం. — సం

పత్త్రరాలు

సీరియల్

ఆంధ్రపత్రిక— ఆంధ్రపత్రికగా ప్రతి ఇంటా గౌరవింపబడుతోందనేటందుకు సందేహంలేదు ముఖ చిత్రం విషయంలో మీారు తీసుకుంటున్న శ్రద్ధ బాగున్నది

'ఇన్‌క్రెడిబుల్ గాడెస్' సీరియల్ స్వచ్ఛమైన మాండలిక భాషా సౌరభాలను వెదజల్లుతూ ఆంధ్ర ప్రాంతంలోని పల్లెల వాస్తవిక జీవితానికి అద్దం పడుతున్నది ప్రతి సంఘటనను తీర్చిదిద్దటంలో రచయిత చూపిన సామర్థ్యంలో వారి లోతయిన అనుభవం పాటకులకు విదితమవుతున్నది వాస్త వికత దృష్ట్యా సీరియల్ పాఠకుల మనసులను ఎక్కువగా ఆకట్టుకుంటోందనే బల్లగుద్ది చెప్ప వచ్చును. సాహిత్యం సమాజానికి దర్పణమన్న మాటను అక్షరాలా అనుసరిస్తున్నట్లు ఉన్నాయి రెండు సీరియల్సు మగదిక్కు, సీరియల్‌లో మధ్య తరగతి సమస్యలపై దృష్టి సారించబడింది

ఇక కథలు— విలువలు యీనాటి నాగరిక ప్రపంచంలో మేకవన్నెతోలు కప్పుకున్న ఘరాన దొంగల వేషాలను విలువలు యెత్తి చూపించింది నిజానికి మనమనుకునే తక్కువ జాతి మనుష్యులలోనే మానవత ఉన్నదనే మాట వాస్తవం వాహకులు కావాలి కథ సుపర్బ్. చేసే మంచి పనులకు కూడా ఇతరుల చేత విమర్శకులకు పాలయే మాస్టారులాంటి వాళ్లు ఎంతమందో సమాజంలో ఉన్నారు ఇక ప్రేమ నన్ను కొనుక్కుంది. కొత్త సీసాలో పాత సారాలా ఉన్నది

సామాన్యుని సణుగుడు, ధర్మపథం ఫాలాక్షుని డైరీలాంటి ఆకర్షణీయమైన శీర్షికలు మరికొన్ని ఉంటే బాగుండేది.

పుట్టపర్తి నాగపద్మిని, [క డ ప]

* * *

సీరియల్స్ 'ఇన్‌క్రెడిబుల్ గాడెస్' రచయిత రెడ్డిగారు ఈ కథను పల్లెటూరి వాతావరణంలో ఇప్పటివరకు బాగానే చిత్రీకరిస్తూ వచ్చారు. కథ మంచి పటుత్వంతో నడుస్తోంది మగదిక్కు సీరియల్ రచయిత శ్రీ శర్మగారు కుటుంబ విషయాలు బాగా వడబోసి కథను రసవంతంగా నడుపుతూ వస్తున్నారు. సంఘపురాణం సీరియల్ చాలా హాస్యంగా రచయిత చిత్రీకరించారు ముఖ్యంగా ఈ వారం పత్రికలో స్కోరెంత శీర్షికలో మహామహా నాయకుల అభిప్రాయాలను బాగానే సంపాదకుడు అందించారు. ఒక్కొక్కరి అభిప్రాయాలు బాగా వడబోసి వ్రాశారు. రామలక్ష్మిగారి జవాబులు బాగానే ఉన్నాయి. గత నాలుగు వారాల నుంచి ఊమెన్—లోకంపోకడ కార్టూన్స్ చాలా బాగా వస్తున్నాయి.

రవీంద్రభారతి [అ న ం త పు ర ం]

ఊ బు సు పో క

\- గరికపాటి కృష్ణమూర్తి

అన్నం పరబ్రహ్మం కాని
పరబ్రహ్మం అన్నారు డు.

కోటేశ్వరరావు, కుచేలరావులు
యదార్థంగ
కుచేలరావు, కోటేశ్వరరావులే !

కాపి యిచ్చి కాఫీ కొట్టేసినపుడు
కాఫీ యిచ్చి కాపి కొటే యనచ్చు

మళయాళం ఇంగ్లీషులో యెటు
చదివినా ఒకటే
కాని మాతగాకాళంలోనే అది
సరికాదు

విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు గారి ముఖ చిత్రంతో వెలువడిన మీా (మా) పత్రిక మా హస్తాలు ముగ్ధుల్ని చేసిందంటే నమ్మండి ఇకపోతే సీరియల్ "మగదిక్కు" ప్రతి వారం వారంకొం గ్రొత్త మలుపులతో భలే ఇంటరెస్టుగా ముందుకు సాగి పోతుంది అనడంలో ఎలాంటి సందేహము లేదు. ఎంతైనా ఆంధ్రపత్రిక ఎడిటర్‌గారు అభివందనీయులు.

ఊటూరి అమర్, ఎస్. ప్రేంసాగర్ (జగిత్యాల)

* * *

4 3 77 సంచిక అక్కినేని ముఖచిత్రం నీట్‌గా వుంది ప్రేమ నన్ను కొనుక్కుంది కథలో ఏం లేక పోయినా చదవడానికి విసుగనిపించలేదు మగదిక్కు సీరియల్ మాత్రం సాఫీగా, ఆసక్తిగా సాగుతుంది కథల కంటే మిగిలిన శీర్షికలే ఎంతో బావుంటున్నాయి ఈ వారం సామాన్యుని సణుగుడు నచ్చింది. జి. యోగీశ్వరరావు, సుజాత, (రాజోలు)

క థ లు

ఈ వారం ముఖచిత్రం ఎన్. టి. ఆర్.గారు చూడ ముచ్చటగా వున్నారు "మోహనాస్త్రం" కథ ముమ్మెంతగానో ఆనందపరచింది పైడిపాటి గారి 'మగదిక్కు' నేటి ఆధునిక యువతులకుఅద్దం పెట్టినట్లుగా వుంది వారికి మా ధన్యవాదాలు.

నాగవరపు సుధాకర్, మీానాక్షి, అరుణా,
శకుంతలా. (బళ్లారి.)


* * *

4 3 74 సంచికలోని "వాహకులు కావాలి కథ తాటిచెట్టు క్రింద నిలబడి పాలుత్రాగినకల్లుగా భావించే ఈ గుడ్డి ప్రపంచానికి చక్కని గుణపాఠం నేర్పింది రచయిత రవికి నా అభినందనలు! "విలువలు" కథ చాలా బాగుంది

బి. ఎ. అబ్దుల్‌సూఫ్ (ఆల్వాన్‌పల్లి)

జంబో బంపర్ డ్రా 10-5-77

కర్ణాటక రాష్ట్ర లాటరీ



1వ బంపర్ బహుమతి (అన్ని సిరీస్‌లకు కలిపి)

రూ. 20,00,000

2వ బంపర్ బహుమతి (అన్ని సిరీస్‌లకు కలిపి)

రూ. 5,00,000

ఒక్క టిక్కెట్
రూ. 2/-

5 మొదటి బహుమతులు
రూ. 1,00,000

5 రెండవ బహుమతులు
రూ. 10,000

5 మూడవ బహుమతులు
రూ. 5,000

50 నాల్గవ బహుమతులు
రూ. 1,000

100 ఐదవ బహుమతులు
రూ. 500

1,000 ఆరవ బహుమతులు
రూ. 100

5,000 ఏడవ బహుమతులు
రూ. 20

50,000 ఎనిమిదవ బహుమతులు
రూ. 10

మైసూర్ సేల్స్
ఇంటర్నేషనల్ లిమిటెడ్.
బెంగుళూర్-560052

(CAS-MSIL-7744 Tel.)

హైదరాబాద్ నోట్ బుక్

(13వ పేజీ తరువాయి)

లకు మోసపోవద్దని ప్రజలను హెచ్చరించారు. జనతాపార్టీలో జనసంఘం ఆర్. ఎస్. ఎస్. ల ప్రాముఖ్యం వుందని, ఇది దేశానికి ప్రమాదకరమని ఆమె మరొక హెచ్చరిక చేశారు. స్వాతంత్ర్యానంతరం దేశ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నది కాంగ్రెసేనని ఆమె అన్నారు. మార్చి 7 వతేదీ శ్రీ జగజీవన్‌రామ్ ఎగ్జిబిషన్ మైదానంలో చేసిన ప్రసంగం కూడ జనతాపార్టీకి మరొక విజయసాధన మనవచ్చు. కాకలుతీరిన రాజకీయ కురువృద్ధుడు జగ్‌జీవన్‌రామ్ చలోక్తులతో విసుర్లతో దాదాపు అయిదులక్షలమందిని అరగంటసేపు ముగ్ధులను చేశారు. విజయవాడ పౌరుల కోరికపై ప్రసంగించడంవల్ల ఆలస్యమయిందని ఆయన క్షమాపణ కోరారు. ప్రజా పార్టీ ఖిచిడీ (పులగం)? అని ప్రధాని అన్నదానికి ఖిచిడీని రుచిచూస్తేగదా, దాని సంగతి తెలుస్తుంది, అని రామ్ ఎదురు ప్రశ్న. త్యాగాలు ఒకరి వంతూ భోగాలు వేరొకరివంతూ కావడం సోషలిజం కాదన్నారు. జనతాపార్టీ సభలకు జనం రాకుండా బస్సులను ఆపమన్నారని జనాన్ని ఆపలేరుగదా అని రామ్ అన్నారు. ఏమైనా జయప్రకాశ్ సభకు వచ్చినట్లు ఈ సభకు కూడా విద్యావంతులు మహిళలు ఎక్కువగా రావడం. విశేషం చప్పట్లు చరచడానికి చేతులు విడదీసుకోలేనంతగా క్రిక్కిరిసి కూచున్నారు.

ఉపశ్రుతి:—

"ఏ పార్టీకి ఓటు మీదీటు ?" అన్నాను ఒక పెద్ద మనిషిని.

"నేను ఏమంటే ఏమి ? మీరు చూడవచ్చారా ?" అన్నాడు ఆయన.

"మీ అంతరాత్మ మనస్సాక్షి ఉంది కదా" అన్నాను.

"అంతటి జగత్సాక్షి వెలుగుతున్నా చీకటి పోలేదే? మనస్సాక్షి ఎంతటిది ?" అన్నాడు ఆయన.

— తిరుమల రామచంద్ర

[ఈ వ్యాసం మార్చి రెండవ వారంలో వ్రాసినది సం.]

ఫాలాక్షుని డైరీ

(6వ పేజీ తరువాయి)

నాగర్ కోయిల్‌లో నల్లధనం


ఆదాయం పన్ను శాఖవారు నాగర్‌కోయిల్ అనే ఊరిలో ఏ నలుగురు డాక్టర్ల మీద విరుచుకుపడి 20 లక్షలకు పైబడ్డ నల్లధనం పట్టేశారట. ఒక డాక్టరు గారింటో ఏడులక్షల 38 వేల రూపాయలు నగదు దొరికిందట. అంతేగాక మూడులక్షలకు పైబడ్డ ఫిక్సడ్ డిపాజిట్ రశీదులూ దొరికాయట. అంతేగాక విదేశాల తయారీ విస్కీలు రోగాలు కనిపెట్టే యంత్రాలవంటివి కూడా చాలాదొరికాయట. ఇంకో డాక్టరుగారు తన కూతురు పేర లక్ష రూపాయలు ఫిక్సెడ్ డిపాజిట్లు చేశారట.

అడవి ఏనుగు అఘాయిత్యం

సత్యమంగళంకు చెందిన తాళవాడి గ్రామవాసి 65 ఏళ్ళ నిజగుణ ఆచారి తన పశువులను అడవికి తీసుకువెళ్ళి మేపుకుంటుండగా నా అడవి ఏనుగు భయంకరంగా అరుచుకుంటూ వచ్చి కాళ్ళతో తొక్కి, తొండంతో చుట్టి ఎత్తి విసిరేసిందట. నిజగుణ ఆచారి శరీరం ఏనుగుతో ఛిన్నాభిన్నంగా ముక్కలై చనిపోయాడట.

అవసరమైన మందుల కొరత

దేశంలోని అనేకమందుల కంపెనీలు సాధారణమైన మందులను, అంత అవసరంలేని మందులను పెద్దపెట్టున తయారుచేస్తూ పెద్ద పెద్ద రోగాలకు, జబ్బులకు కావాల్సినమందుల తయారీమాత్రం కావాల్సినమేరకైనా చేయటంలేదట. కుష్ఠువంటిరోగాలకు అక్కరవచ్చిన మందులలో దేశంలోని మందుల తయారీ కంపెనీలు పన్నెండుశాతం మాత్రమే తయారు చేస్తున్నారట. మామూలు మందులు మాత్రం రెండొందలు, మూడొందలు శాతం తయారు చేస్తున్నాయట.



Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna

ఏసిసి పుష్కల్

పుష్కలమైన పంటలకు "పుష్కల్" ఎరువులు వాడండి



"పుష్కల్" గ్రాన్యులేటెడ్ ఎరువులు ఆంధ్రప్రదేశ్ భూముల ప్రత్యేక అవుసరాల కనుగుణంగా తయారు చెయబడినవి. పంటకు ముఖ్యముగా కావలసిన మూడు పోషక పదార్థాలు, నత్రజని భాస్వరము, పొటాష్‌లు, కావలసిన పాళ్లలో కలపి పుష్కల్ ఎరువులు తయారు చేయబడినవి.

వరి, పొగాకు, చెఱకు, ప్రత్తి, మిరప కూరకాయలు, ఏ యితర పంటలకైన ప్రత్యేకముగా తయారుచేయబడిన పుష్కల్ ఎరువులు లభించును.


పుష్కల్ ఎరువులు వాడితే చేలోని ప్రతి మొక్కకు కావలసిన పోషక పదార్థాలన్ని కావలసిన పాళ్లలో లభించును.

పుష్కల్ ఎరువులు గుళికల రూపములో వుండుట వలన గాలకి ఎగిరిపోవు. నీటిలో కరిగి కొట్టుకు పోవు, అందువలన పొదుపుగా వాడి ఆదా చేయవచ్చును,

"పుష్కల్ ఎరువుల వాడకం పైరుకుబలం రైతుకులాభం"

ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్
వ్రాయుము :
సిమెంట్ మార్కెటింగ్ డివిజన్
(ఫెర్టిలైజర్ డిపార్ట్‌మెంట్)
పోస్ట్ బేగ్ నం. 18, రెహమత్ బిల్డింగ్, 66ఎ, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్-3

maa ACC 13A



THE INSTITUTE OF ENGLISH STUDIES
ఆంగ్ల భాషాబోధక సంస్థ,
17, మొదటి మెయిన్‌రోడ్డు, లేక్ ఏరియా,
నుంగంబాక్కం, మదరాసు-600 034
(వళ్లువరుకోట్టము ప్రక్కన)
KNOWLEDGE ACQUIRED NEVER FALTERS RENDERING HELP REQUIRED.
రామాయణములో ప్రధాన పాత్ర ధారిగా ధీరుడైన హనుమంతుడు సృష్టింపబడెను. అతడు సీతా రాముని, తన హృదయ కమలము నందుంచి పూజించెను. పూజా ఫలము: రాముని అంతరంగిక స్నేహితుడయ్యెను. ఏ పరిస్థితి లోను, అతనిస్థితి దిగజారలేదు. రాజకీయోపాయములనుపదేశించు
ఏండ్ల వయస్సునకు పైబడినవారు
ఒకే సంవత్సరములో
ఆంగ్లములో
సంభాషించుటకును.
పరిచయము చేసికొనుటకును
తపాలా ద్వారా
విశ్రాంతి సమయములో
మహాభారతము ఒకమహోన్నత ఇతిహాసము. ఆ ఇతిహాసనాయకి ద్రౌపది, ఒక కృష్ణభక్తురాలు. కావున, మాయావియైన కృష్ణుడు ఆమె హృదయములో స్థిరస్థానమును వహించెను. కౌరవులతో పాచికలాడునపుడు, శకునియొక్క కుట్రచే, రాజ్యాదులను కోల్పోయి, పాండవులు చివరకు ద్రౌపదినే పందెముగా ఒడ్డి, ఓడి, ఆమెనూ కోల్పోయిరి.
(ఇప్పుడు ద్రౌపది కౌరవుల బానిస- అటులైనచో, ఆమె హృదయమందిరమందు నివసించు పరంధాముడుకూడానా బానిస? ఇది తగునా? ఈ బానిసయను శాసనమును నాశనము చేయుటకు పరంధామునకెంత సేపగును?)
విజయగర్వముతో విర్రవీగు కౌరవప్రభువు దుర్యోధనుడు, దుశ్శాసనుని పురికొల్పి, ద్రౌపదివస్త్రముల నపహరించి, వివస్త్రనుచేసి, సభా మధ్యమున మానభంగ మొనరింప దలచెను. కాని, ఆపద్బాంధవుడు తనభక్తురాలికి వస్త్రములను ఆపక నొసంగి, మానమును కాపాడి బానిసత్వమును రూపుమాపెను. పరంధామునివలెనేనేర్చినవిద్యయు ఏనాటికినీ హృదయమందు స్థిర ముగా నిల్చి తగిన సమయములో సహాయపడును.
ప్రారంభమునుండి కాని - లక్ష్యలక్షణ పరిశోధన పద్ధతిలో కాని
ఇంగ్లీషు
నేర్చుకోవచ్చును.
ప్రారంభించు క్రొత్త తరగతులగూర్చి నేరుగా వచ్చికాని, 20 పైసల తపాలాబిళ్లతో లేఖను వ్రాసికాని పూర్తి వివరములను తెలిసికొనండి, వెంటనే చేరండి.
G. SHANMUGASUNDARAM